ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, ఫిబ్రవరి 25, 2008

12 వ శా. స. XIII స. వాల్యూం -- II సంబరు -- 5

శక సంవత్సరము – 1929, ఫాల్గుణం – 6

## MONDAY, THE 25TH FEBRUARY, 2008

**12 L.A. XIII S. VOL-- II No. - 5**

**6 - Phalgun, 1929 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పదమూడవ సమావేశము : పదకొండవ రోజు)
**సోమవారము, ఫిబ్రవరి 25, 2008**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. ప్రభుత్వ తీర్మానములు
   1. శ్రీ ఇ. దయాకరరావు టి.డి.పి. శాసన సభ్యుని సస్పెన్షన్ గురించి
   2. టి.డి.పి. శాసన సభ్యులు సస్పెన్షన్ గురించి
4. సభాకార్యక్రమము( టి.డి.పి. శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి)
5. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు –వాగ్రూప సమాధానములు(కొనసాగింపు)
6. స్వల్ప వ్యవధి ప్రశ్న
7. ప్రకటన
   గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఎకనాలెడ్జ్ చేస్తూ గౌ.గవర్నర్ గారి నుండి వచ్చిన వార్త గురించి
8. ప్రభుత్వ బిల్లులు
   1. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలలోని వ్యక్తుల, వైద్య సేవా సంస్థల (హింస, ఆస్తి నష్టముల నిరోధము) బిల్లు (ప్రతిపాదించబడినది)
   2. 2008, జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయ (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)
9. జీరో అవర్
10. అర్జీల సమర్పణ
11. సంతాప ప్రతిపాదనలు
   1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సాని కోము కాశి రెడ్డి గారి మృతి పట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీమతి టి. లక్ష్మీ కాంతమ్మ గారి మృతి పట్ల
   3. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కంఠమనేని శ్రీనివాస రావు గారి మృతి పట్ల
12. వివరణ
   పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఉండవల్లి అరుణ్ కుమార్23-2-08న రాజమండ్రి మునిసిపల్ కార్పోరేషన్ సమావేశంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలపై
12. 2008-2009 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ (నాల్గవ రోజు)


-------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: Adjournment motions have been received.

The first adjournment motion from Sri G. Sayanna Garu and others regarding the statement made by Sri Undavalli Arun Kumar, M.P. on 23.02.2008, which is hurting the sentiments of the S.Cs., is disallowed.

The second adjournment motion from Sri Nomula Narsimhaiah Garu and others regarding diversion of Singur water to Hyderabad for drinking purpose and Nizamabad for irrigation purpose causing shortage of water to the people of Medak district, is disallowed.

The third adjournment motion from Sri Chada Venkat Reddy Garu and others regarding the statement made by Sri Undavalli Arun Kumar, M.P., against Dr. B.R.Ambedkar, is disallowed.

The adjournment motion from Sri G.Kishan Reddy Garu regarding the statements made by Sri Undavalli Arun Kumar, M.P., against Dr.B.R.Ambedkar, is disallowed.

The last adjournment motion from Sri Komoreddi Ramlu Garu regarding the need to adopt a resolution for inclusion of new railway line at Korutla, Metpalli and Kammaripalli in the Railway Budget, is disallowed.

(తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీకి చెందిన ఉపనాయకులు శ్రీ టి. దేవేందర్‌గౌడ్ తప్ప ఆ పార్టీకి చెందిన మిగతా పార్టీ సభ్యులందరూ నోళ్లకు నల్ల బ్యాడ్జీలు కట్టుకుని తమ తమ సీట్ల దగ్గరే నిలబడి మౌన ప్రదర్శన చేస్తూ – ఉండవల్లి క్షమాపణ చెప్పు లేదా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి – అంటూ వ్రాసి వున్న పేపర్ బ్యానర్లు సభలో ప్రదర్శించారు. )

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః సార్, రేపు రైల్వే బడ్జెటు వుంది, మన రాష్ట్రానికి సంబంధించి అలాగే మెట్‌పల్లి నియోజకవర్గంలో రైల్వే లైన్ల ఏర్పాటు గురించి మాట్లాడవలసిన అవసరం ఈనాడు వుంది .

MR. SPEAKER: The members are aware of the limitations on the adjournment motions. There are various options for them to avail. దయచేసి ఆ అవకాశాలను ఉపయోగించు కోండి.

DR. Y.S.RAJASEKHARA REDDY: With regard to the adjournment motions given by some of the political parties about the statement made by Sri Undavalli Arun Kumar, Government is prepared to make a statement, at any time given by the Hon'ble Speaker.

MR.SPEAKER: That's fine.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః నేను సింగూరు వాటర్ మరియు వెనుకబడిన ప్రాంతమైన మెదక్ జిల్లా గురించి వాయిదా తీర్మానం ఇచ్చాను. వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి చట్టబద్ధమైన క మిషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగారు సభలో చెప్పారు.

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారూ, మీరు సింగూరు వాటర్‌పై వాయిదా తీర్మానం ఇచ్చారు . ఈరోజు మీరు బడ్జెటుపై జరిగే చర్చలో ఈ విషయాలన్నీ మాట్లాడుతున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య ః వెనుకబాటుతనం ఎందుకు వస్తోంది? ఒక కమిషన్ అంటూ లేకపోవ డమో లేక మనం గుర్తించని చట్టబద్ధత లేని కమిషన్ కాదు సార్. మెదక్ జిల్లా వెనుకబడిన జిల్లా కాదా? అక్కడ వెనుకబాటు తనం ఎంతో వుంది. సింగూరు నుంచి నిజామాబాదు జిల్లాకు సాగునీరు అందుతోంది, హైదరాబాదుకు తాగునీరు వస్తోంది, కానీ మెదక్ జిల్లా రైతాంగానికి మాత్రం ఆ నీళ్లు ఉపయోగపడడం లేదు. ముఖ్యమంత్రిగారిని ప్రాంతాల వెనుకబాటుతనంపై సభలో ఒక స్టేటుమెంటు ఇవ్వమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ ః ఈరోజు బడ్జెటుపై చర్చ వుంది. Entire Budget is at your disposal to discuss, దాంట్లో మీరు వివరంగా మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, వెనుకబాటుతనంపై ప్రభుత్వం తరపున ఒక స్టేటుమెంటు ఇవ్వ మని చెప్పండి, ముఖ్యమంత్రిగారు కాకపోయినా ఎవరితోనైనా ఇప్పించమనండి.

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారూ, మీరు చాలా స్పెసిఫిక్ ఇష్యూ రెయిజ్ చేశారు, that can be taken up. You have options. Ramulu Garu, you have also raised a very specific issue. Unfortunately, there is no provision to discuss Railway Budget here. You can make a representation to the Central Government.

శ్రీ నోముల నర్సింహయ్య ః రాములుగారికి రైలు ఇప్పించండి, మాకు అభ్యంతరం లేదు, వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి బడ్జెటు కేటాయింపుల గురించి చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ ః రాములుగారి ట్రెయిన్ విషయం, మీ నీళ్ల విషయం బడ్జెటులో మాట్లాడండి నర్సింహయ్యగారూ.

శ్రీ నోముల నర్సింహయ్య ః గవర్నమెంటు నుంచి ఒక స్టేటుమెంటు ఇప్పించండి సార్ . లేదంటే ఒక మీటింగ్ ఏర్పాటు చేయమని చెప్పండి. వెనుకబడిన ప్రాంతాలకు ఎంత బడ్జెటు కేటాయింపులు చేయాలో చెబుతాం .

మిస్టర్ స్పీకర్ ః నర్సింహయ్యగారూ, మీరు కొంచెం కన్ఫ్యూజన్‌లో వున్నారు ఒకటేమో backwardness of regions గురించి అడుగుతున్నారు, రెండోది చాలా స్పెసిఫిక్‌గా వాయిదా తీర్మానం ఇచ్చారు . ఆ ఇష్యూ లేవనెత్తడానికి మీకు ఈరోజు అవకాశం వుంది.

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, దురదృష్టవశాత్తు మీరు సెన్సార్ చేసిన దాంట్లో ' వెనుకబడిన ప్రాంతం ' అనే పదం పోయింది.

మిస్టర్ స్పీకర్ ః హౌస్ ముందు ఇన్ని ఆప్షన్స్ వున్న తర్వాత why do you want to waste your time? మీ సమయాన్ని కోల్పోతున్నారు మీరు.

శ్రీ నోముల నర్సింహయ్య ః అవును సార్, సమయం కోల్పోతున్నాం, మేము ప్రస్తావించదలుచుకున్న అంశాలు సభలో చర్చకు రావడం లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్ నగర్)ః సార్, మేము ఇచ్చిన వాయిదా తీర్మానాలు తెలుగులో చదవండి, మీరు ఆంగ్లంలో చదవడం వల్ల అసలు మేము వాయిదా తీర్మానాలు దేని మీద ఇచ్చామో ప్రజలకు అర్థం కావడం లేదు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MR.SPEAKER: Question No.91(9401) is postponed at the request of the Member.

(Interruptions from Sri Nomula Narsimhaiah)

నర్సింహయ్యగారూ, మీరు అడిగిన ఒక ప్రశ్నలో మల్టీపుల్ ప్రశ్నలు వస్తున్నాయి. మీరు సింగూరు వాటర్ గురించేనని స్పెసిఫిక్ చెబితే, మాట్లాడే అవకాశం వుంది. బ్యాక్‌వర్డ్ రీజియన్స్‌పై చర్చ కావాలంటే రేపో ఎల్లుండో బిఏసి పిలుస్తున్నాను, అందులో కూర్చుని మాట్లాడి నిర్ణయం తీసుకొందాం .

శ్రీ నోముల నర్సింహయ్య ః సార్, స్పెసిఫిక్‌గా సింగూరు వాటర్ గురించి, జనరల్‌గా మెదక్ జిల్లా వెనుకబాటుతనం గురించి అడుగుతున్నాం .

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, గౌరవనీయులు నోముల నర్సింహయ్యగారు రెయిజ్ చేసినటువంటి వెనుక బడిన ప్రాంతాలలో వున్నటువంటి డెవలప్‌మెంటు గురించి ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం తరపున తన ప్రసంగంలో చెప్పారు, కొన్ని విధివిధానాలు ఏర్పాటు చేసుకుందామని చెప్పారు. అది మాత్రమే గాకుండా ఈరోజు అన్ని దినపత్రికలలో ప్రముఖంగా ఒక అడ్వర్టయిజ్‌మెంటు టైపులో ప్రభుత్వం తరపున ఇచ్చి, దాని ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని మాట్లాడుకుందామని చెప్పారు. కనుక త్వరలోనే మీ కన్వీనియన్స్, ప్రభుత్వ కన్వీనియన్స్ చూచుకుని , across the table కూర్చొని ...... నర్సింహయ్యగారూ, మీకు ఆమోదయోగ్యంగా వుంటే, ముందు మనం ఒక చోట కూర్చొని మాట్లాడుకుని దాని తర్వాత ఇక్కడ చర్చ కావాలంటే టేకప్ చేద్దాం .

శ్రీ నోముల నర్సింహయ్య ః ఓ.కె. పిలిపించండి సార్.

శ్రీ కె. రోశయ్య ః తప్పకుండా పిలిపిస్తాం .

(T.D.P. Members continued to be on their legs)

MR.SPEAKER: Please sit down. I only wanted to be restrained, not constrained. The Government has come forward to make a statement. Please sit down. Statement is coming up. Government has agreed for a statement. After the statement, you will be given an opportunity.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్)ః ఎన్నిసార్లు ఈ హౌస్‌లో స్టేటుమెంట్లు వచ్చాయండీ? Kindly clarify to us, దేవాదుల ప్రాజెక్టు మీద స్టేటుమెంటు ఏమైంది? Let me also go on record.

MR.SPEAKER: I will fix up the time today itself, on the statement. మీ అందరితో మాట్లాడి టైము ఫిక్స్ చేస్తాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ ః ముఖ్యమంత్రిగారు చెప్పిన దానిపై మేము ఈ హౌస్‌లో రియాక్ట్ కావడానికి అవకాశం లేదా సార్?

మిస్టర్ స్పీకర్ ః ప్రభుత్వం నుంచి స్టేటుమెంటు వస్తుంది, చర్చ వుంటుంది దాంట్లో మీరు వివరంగా మాట్లాడండి దేవేందర్ గౌడుగారూ !

డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి ః ఈ క్వశ్చన్ అవర్ ముగిసిన వెంటనే పెట్టండి, మాకు అభ్యంతరం లేదు అధ్యక్షా .

MR.SPEAKER: We will have it immediately after Question Hour.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు సరఫరా చేసిన మెటీరియల్ అక్రమ విక్రయం

ప్రశ్న నెం . 92(8788)

సర్వశ్రీ పి. శంకరరావు(షాద్‌నగర్), పి. వీరన్న(మహబూబ్‌నగర్) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రూ. 9కోట్ల మొత్తానికి ప్రభుత్వం చేసిన ఇండెంట్ ఆధారంగా రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు బెడ్‌షీట్లు, యూనిఫాం క్లాత్ మొదలగు వాటిని ఆప్కో సరఫరా చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) ఆప్కో సరఫరా చేసిన మెటీరియల్‌ను మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి, మెదక్, వరంగల్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారులు చట్ట విరుద్ధంగా విక్రయించి భారీ మొత్తాలను సంపాదించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**సాంఘిక సంక్షేమ శాఖామంత్రి ( శ్రీ సుభాష్ చంద్రబోసు):**

అ) అవునండీ

ఆ) లేదండీ

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డాక్టర్ పి. శంకరరావు : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ 'ఏ ' ప్రశ్నకు అవునండీ అని, 'బి' ప్రశ్నకు లేదండీ అని, 'సి' ప్రశ్నకు does not arise అని చెప్పారు. ఇది కరెక్టు కాదు సార్. జూలై నెలలో విద్యార్థులకు ఇవ్వవలసిన యూనిఫాం ను డిసెంబరు నెల వరకు కూడా ఇవ్వలేదు. జరిగిన అవకతవకల గురించి ప్రెస్‌లో, ఎలక్ట్రానిక్ మీడియాలో కూడా వచ్చింది. నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారుల మీద ఏమి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని కోరుతున్నాను. సంబంధిత అధికారులు మంత్రిగారికి సరైన సమాచారం, సమాధానం తెలియజేయలేదు. ప్రెస్‌లో కూడా వచ్చింది, ఆ వివరాలను మీకు పంపిస్తున్నాను, చూసి మంత్రిగారికి పంపండి. అది వాస్తవమా కాదా? మంత్రిగారు తగిన విచారణ చేసి బాధ్యులైన వారి మీద తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(సభ్యులు డా. పి. శంకరరావుగారు తన దగ్గర వున్న పేపర్ క్లిప్పింగ్స్‌ను గౌరవ సభాపతికి పంపారు. )

శ్రీ పి. సుభాష్ చంద్రబోసు : అధ్యక్షా, బెడ్‌షీట్స్, యూనిఫార్మ్స్ అన్ని జిల్లాలలో విద్యార్థులందరికీ సప్లై చేయడం జరిగింది. ఎక్కడైనా సప్లై చేయలేదంటే, అమ్ముకుతిన్నారనే స్పెసిఫిక్ ఎలిగేషన్స్ వుంటే ఆ వివరాలను తమరి ద్వారా నాకు పంపించమని కోరుతున్నాను. Definitely I will get it examined and take drastic action against all the concerned.

ఉ.8.40

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ ప్రశ్న స్పెసిఫిక్‌గా ఉంది. బెడ్‌షీట్స్‌కి సంబంధించి మిస్ అప్రాప్రియేషన్ జరిగిందనేటువంటిది తెలుస్తుంది. దుర్వినియోగం, అక్రమాలు జరగలేదని మంత్రి గారు చెబుతున్నారు. మంత్రి గారి దగ్గర పూర్తి సమాచారం లేకపోతే నేను ఇస్తాను. దీని గురించి అన్ని దినపత్రికలలో వార్తలు వస్తున్నాయి. వారు నమ్మగలిగే దినపత్రికలు ఉండొచ్చు, నమ్మలేని దినపత్రికలు కూడా ఉండొచ్చు. ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ పిల్లలు చదివేది పది శాతమే. వారు హాస్టల్స్‌కి వచ్చేది అయిదు శాతం మాత్రమే. ఆ 5 శాతం మీద ఇది జరుగుతుంది. దీని గురించి పరిశీలన చేస్తారా? గతంలో హాస్టల్ విద్యార్థులకు రెండు జతల బట్టలు ఇచ్చేవారు. ముఖ్యమంత్రి గారు దానిని నాలుగు జతలు చేశారు. అందుకు వారికి అభినందనలు. కాని, పది సంవత్సరాలకు పూర్వం నిర్ణయించిన స్టిచింగ్ ఛార్జెస్ ఇస్తున్నారు. మెటీరియల్ రేట్

చాలా పెరిగింది. స్టిచింగ్ ఛార్జెస్ మాత్రం తక్కువ ఇస్తున్నారు. నాసిరకం మెటీరియల్‌తో కుడితే చొక్కాలు వాటికవే చిరిగిపోతాయి. అందుకని మంత్రి గారు ఈ విషయమై ఆలోచిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ పి. సుభాష్‌చంద్రబోస్ : అధ్యక్షా, అలిగేషన్స్ ఉన్నాయని గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా ఇస్తే, తప్పకుండా ఎంక్వయిరీ చేస్తాము. స్టిచింగ్ ఛార్జెస్ కూడా నలభై రూపాయలు చేస్తున్నాము.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : అధ్యక్షా, హాస్టల్స్‌కి సరైన కేటాయింపులు లేవు. ఒక వైపు ధరలు విపరీతంగా పెరిగాయి. అక్కడున్న విద్యార్థులకిచ్చే భోజనం, బెడ్‌షీట్స్‌లో నాణ్యత ఉండడం లేదు. కేటాయించిన నిధులు ఏమవుతున్నాయని ప్రాపర్‌గా సూపర్‌విజన్ చెయ్యాలి కదా ! బెడ్‌షీట్స్ అధ్వానంగా ఉంటున్నాయి. టేబుల్ క్లాత్స్ కంటే హీనంగా బెడ్‌షీట్స్ ఉంటున్నాయి. సప్లై ఆ విధంగా ఉంది. ప్రభుత్వ డబ్బు మాత్రం బాగా ఖర్చు అవుతుంది. ఇది దళారీల లింక్‌గా ఉంది. మొదటి నుండి ఈ విధంగానే ఉంది. నాసిరకమైన వస్తువులు సప్లై చెయ్యడం, ఉన్నవి కూడా సక్రమంగా సప్లై చెయ్యకపోవడం వంటివి జరుగుతున్నాయి. వాటి నాణ్యత పెంచడానికి కేటాయింపులు పెంచాలి. దీనిపైన ప్రాపర్ సూపర్‌విజన్ ఉండాలి. పేరుకి ఆప్కో మెటీరియల్ అని అంటున్నారు కాని వేరే మెటీరియల్ ఉంటుంది. అదే విధంగా తిండి కూడా అలాగే ఉంది. ఈ విధంగా కాకుండా ఒక పటిష్టమైన విధానాన్ని అవలంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. సుభాష్‌చంద్రబోస్ : అధ్యక్షా, మెటీరియల్ అంతా ఆప్కో నుండి మాత్రమే కొనుగోలు చేస్తున్నాము. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లైస్ నాణ్యత గురించి సర్టిఫై చేసిన తరువాతే వాళ్లకు పేమెంట్ చెయ్యడం జరుగుతోంది. నాణ్యతలో మేము రాజీ పడడం లేదు. మరింత నాణ్యత గల బెడ్‌షీట్స్ సప్లై చెయ్యడానికి చర్యలు తీసుకుంటున్నాము. డైట్ ఛార్జెస్ గురించి మాట్లాడే నైతిక అర్హత తెలుగుదేశం పార్టీ సభ్యులకి లేదు. 1999 నండి 2004 వరకు వాళ్లు అధికారంలో ఉన్నారు. అప్పుడు డైట్ ఛార్జెస్ ఒక రూపాయి కూడా పెంచలేదు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత రాజశేఖర రెడ్డి గారు, అరవై అయిదు శాతం డైట్ ఛార్జెస్ పెంచారు. మూడవ తగరతి నుండి ఏడవ తరగతి వరకూ నలభై శాతం, ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు నలభై శాతం డైట్ ఛార్జెస్ పెంచడం జరిగింది. ఈ విధంగా ఎప్పుడూ జరగలేదు. Never in the history. ఈ నాలుగు సంవత్సరాలలో అరవై అయిదు శాతం పెంచారంటే రికార్డ్. దానిని వాళ్లు గుర్తించాలని కోరుతున్నాను. వారు ఎలాగూ పెంచలేదు, కనీసం హర్షించమని కోరుతున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: That is enough. మీరందరూ, హాస్టల్స్‌లోని కండిషన్స్ ఇంప్రూవ్ కావాలని చెప్పారు. మినిస్టర్ గారు ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి చెప్పారు. Now, leave it here. Let us not get into controversy.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. పిల్లలకిచ్చే ఆహారంలో కనీసం 2600 క్యాలరీస్ ఉండాలి. W.H.O కూడా అదే చెబుతుంది. అన్ని క్యాలరీలున్న ఫుడ్ ప్రతి పిల్లవాడికి ఇస్తున్నారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. అప్పుడు మేము పెంచలేదని మంత్రి గారు అన్నారు.

ఈనాడు లక్ష కోట్ల బడ్జెట్ పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ధరలు మూడు వందల రెట్లు పెరిగాయి. ఆ పెరిగిన ధరల సంగతి గురించి చెప్పరేంటి? ఉప్పు, పప్పు ఏ విధంగా పెరిగింది?

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, వాళ్లు డైట్ ఛార్జెస్ పెంచడానికి అప్పుడు ఆలోచించలేదు. డైట్ ఛార్జెస్ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు. వారి పరిపాలనలో ధరలు పెరగకుండా స్టాండర్డ్‌గా ఉన్నాయా? మా ముఖ్యమంత్రి గారు డైట్ ఛార్జెస్ అరవై అయిదు శాతం పెంచారు. విద్యార్థులకు మంచి పోషకాహారం ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే అరవై అయిదు శాతం మెస్ ఛార్జెస్ పెంచారు. ఈ విధంగా ఎప్పుడూ జరగలేదు. Never in the history. దానికి వాళ్లు హర్షం వ్యక్తం చెయ్యాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దీంట్లో కాంట్రవర్సీ ఏముంది. పిల్లలకు కావలసిన సౌకర్యాల గురించి మీరు అడిగారు, వారు చెప్పారు. Now leave it there. No more on that. Let us not convert it into some other controversy. మీరు అడిగారు, మినిస్టర్ గారు చెప్పారు. He said that he would take action.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

ఏమిటండి? What is this? You are not even a signatory. In spite of that, I gave you an opportunity. Go back to your seats. మాట్లాడితే ఇక్కడికి రావడం బాగుండదు. I am sorry. This is not good. Please go back to your seats.

నర్సింహయ్య గారు ! మీరు స్టిచింగ్ ఛార్జెస్ గురించి అడిగారు. దాని పైన he said that he would take care. దేవేందర్ గౌడ్ గారు క్యాలరీస్ ఫుడ్ గురించి అడిగారు. దానికి కూడా మంత్రి గారు జవాబు చెప్పారు. మీరు, మేము అంటే ఎట్లా? No more on this. Please go back to your seats. This is Question Hour. It cannot be converted into a debate. That is enough.

మీరు స్టిచింగ్ ఛార్జేస్ గురించి అడిగారు, మంత్రి గారు ఒప్పుకున్నారు. అలాగే కేలరీస్ ఫుడ్ గురించి కూడా చెప్పారు. Keeping that in view, he said that he will take it up. That is enough. If you go on like this, it will not be allowed. I am telling you very clearly . ఏమిటండి? What is that you want?

మీరు ప్రశ్న చూడండి ! ప్రశ్న చాలా క్లియర్‌గా ఉంది. You went beyond that. అంతేకాని, ఇదేంటి? What is this? No, I am sorry. Please go back to your seats.

ముందు మీరు కుర్చోండి. Let the House come to order. మీరు దయచేసి కూర్చోండి. నర్సింహయ్య గారు! register your protest.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్లి ఆశీనులయ్యారు)

ఉ.8.50

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, రేట్లు పెంచలేదని, మెస్ ఛార్జీలు పెంచలేదని నేను అడగడంలేదు. మౌలిక సదుపాయాల విషయంలో మంత్రిగారు కేలరీలతో సహా చెప్పారు. స్టిచింగ్ ఛార్జీలు పెంచుతామని చెప్పలేదు. వాస్తవంగా హాసళ్లు నరకకూపాలుగా ఉన్నాయి. మా నియోజకవర్గంలోని శాలిగౌరారంలో హాస్టల్ కట్టి మూడున్నర, నాలుగు సంవత్సరాలు దాటిపోయింది. ఇప్పటికి కూడా పూర్తికాలేదు. నక్రెకల్లులో ఇతరత్రా స్థానికలు డబ్బులు ఇచ్చి హాస్టల్ పెడితే సరైన సౌకర్యాలు లేక బాలికలు ఉండలేకపోతున్నారు.

మిస్టర్ స్పీకర్ః నర్సింహయ్యగారూ, మీకు ముందే చెప్పాను. ఒక నిమిషం కూర్చోండి. మీకు మరలా అవకాశం వస్తుంది. మీరొకసారి ప్రశ్నను చదవండి. You have gone beyond the question. దానిపైన మంత్రిగారు సమానమిచ్చారు. హాస్టల్ బిల్డింగ్స్ పరిస్థితి ఇప్పుడు కావాలంటే ప్రశ్నోత్తరాల సమయం అంతా పోతుంది. Is it possible? చెప్పండి. ఈ ప్రశ్న స్పెసిఫిక్ ఆరోపణమీద వచ్చిన ప్రశ్న. షార్ట్ డిస్కషన్ కావాలంటే తరువాత you can take it up. ప్రశ్నోత్తరాలకు ఉన్న శాంక్టిటీ పోతుంది. మొత్తం స్వీపింగ్‌గా జనరలైజ్ చేస్తే ఎలా అవుతుంది? How can the Minister reply? హాస్టల్ భవనాల గురించి అడుగుతున్నారు. ఈ ప్రశ్న ఆరోపణలమీద వచ్చింది కావున మీరు అడిగేవాటిపైన వారి వద్ద సమాచారం ఉండదు. దాని గురించి మీరు ప్రొటెస్ట్ చేస్తామంటే ఎలా? You are all senior Members and you should understand. మరలా మీరే సమాధానం రాలేదని అంటారు.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, తమరు చేసిన సూచనలు తప్పనిసరిగా, ఖచ్చితంగా పాటిస్తాం. మంత్రిగారు కనీసం వీటిగురించి పట్టించుకోవడం లేదని నేను అనడంలేదు. పట్టించుకొన్నదానిలో నాణ్యత లేనందున, వాటివలన ఉపయోగంలేదని చెబుతున్నాను. నాలుగు సంవత్సరాలు అయిపోయింది. మంత్రిగారు ప్రశ్నకు చాలా ఎలాబరేట్‌గా సమాధానం చెప్పారు. అలా చెప్పకపోతే నేను మధ్యలో వచ్చేవాడిని కాదు. కావున వెంటనే అఖిలపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటుచేయమనండి. సమస్యలమీద ఏమి చర్యలు తీసుకుంటున్నారో, హాస్టళ్లలో వసతి మెరుగుపరచడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ః మంత్రిగారూ, నర్సింహయ్యగారు మాట్లాడుతూ, వారి ప్రశ్నకు వివరణ ఇచ్చే సమయంలో మీరు ఎక్కువ సమాచారం ఇవ్వడం వల్ల మీరు కూడా ఇబ్బందులో పడుతున్నారని చెబుతున్నారు. మంత్రిగారు సమాచారం ఎందుకు ఎక్కువ ఇస్తున్నారని, అందువలనసే ఎక్కు.వ ప్రశ్నలు వేస్తున్నామని వారంటున్నారు.

శ్రీ పి.సుభాస్ చంద్రబోస్ః అధ్యక్షా, మేం చాలా ఎక్కువగా చేస్తున్నాం కాబట్టే ఎక్కువ వివరణ ఇచ్చాం. గౌరవసభ్యులు శ్రీ నర్సింహయ్యగారు చెప్పినట్లు మార్చి 1,2 తేదీల్లో మేం సంక్షేమ బాట కార్యక్రమం పెట్టాం. గౌరవసభ్యులు మరియు ప్రజా ప్రతినిధులందరినీ వారి నియోజకవర్గాల్లోని హాస్టళ్ల అన్నింటినీ తనిఖీ చేసి కావాలనసిన సౌకర్యాలను గానీ, రెనోవేషన్ పనులను గానీ, ఫ్లోరింగ్ కానీ, 1:20 నిష్పత్తిలో టాయిలెట్స్ గానీ, తాగునీటి సదుపాయం గానీ, దోమతెరలు గానీ, తలుపులు, కిటికీలు, ప్రహరీ గోడలతో సహా కావలసిన మౌలిక సదుపాయాలపై అంచనాలు మార్చి 7వ తేదీలోగా పంపించినట్లయితే, మార్చి 15వ తేదీకల్లా నిధులు రిలీజ్ చేస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల మరియు గిరిజన సంక్షేమ హాసళ్లతో సహా అన్నింటినీ ఒకేసారి రెనోవేట్ చేసే కార్యక్రమం సాంఘిక సంక్షేమ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో గతంలో ఎప్పుడూ జరగలేదు. మొట్టమొదటిసారిగా గౌరవ ముఖ్యమంత్రిగారు

చేస్తున్నారు. దీనికి ప్రత్యేకంగా సమావేశముంటూ అవసరంలేదు. ఖచ్చితంగా వారు అనుకొన్న స్థాయికంటే ఎక్కువగానీ రెనొవేట్ చేయబోతున్నాం. దీనికోసం బడ్జెట్‌లో కూడా ఎక్కు వ కేటాయింపు చేయడం జరిగింది. కావున వారిని అర్థం చేసుకోమని కోరుతున్నాను. కేవలం విమర్శించడమే కాకుండా, చేసిన పనులను హర్షించమని కోరుతున్నాను.

శ్రీ ఇ.దయాకరరావు(వర్ధన్నపేట): స్పీకర్ సర్, ప్రొటెస్ట్ చేయడానికి అయినా అవకాశం ఇవ్వండి.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: దయాకరరావు ఇంత గట్టిగా మాట్లాడడం పద్ధతిగా లేదు. వినేవారికి కూడా బాగుండదు. We are all civilised people. అట్లా అరిస్తే ఎలా?

అధ్యక్షా, మంత్రిగారు కొన్ని విషయాలు చెప్పారు. నిజంగా ఇంతకు ముందు దేవేందర్‌గౌడ్‌గారు అడిగినట్లు హాస్టల్‌లోని విద్యార్థులకు పౌష్టికాహారం ఇవ్వవలసిన అవసరముంది. వారికి కనీస వసతులన్నీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఏ కొంచెం తేడా ఉండకూడదు. శానిటేషన్ సక్రమంగా ఉండాలి. లెట్రిన్లు, బాత్‌రూములతోబాటు పరిసరాలు శుభ్రంగా ఉండాలి కావున అన్ని విషయాలు గమనిస్తూనే ఉన్నాం. నిజానికి ఈ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులు పైకి రావడానికి అన్నింటి కంటె ప్రధానమైనది నాణ్యమైన చదువును కల్పించవలసిన అవసరముంది. ఇందులో ఏమాత్రం సందేహం లేదు. వీటిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడెక్కడ ఏమి చేయగలుగుతామో, అవన్నీ చేస్తున్నాం. మేం 2004లో అధికారంలోకి వచ్చిన తరువాత ఒకసారి మెస్ ఛార్జీలు పెంచమని డిపార్టుమెంటల్ రెవ్యూలో నా దగ్గరకు వచ్చినపుడు కోరారు. అంతకు ముందు ఎప్పుడు పెంచామని వెనక్కి తిరిగి చూస్తే 1999లో మెస్ ఛార్జీలు పెంచారు తప్ప ఆ మధ్య కాలంలో ఎప్పుడూ పెంచలేదు. అందుకోసం 2005వ సంవత్సరంలో బడ్జెట్‌లో 25 శాతం మెస్ ఛార్జీలు పెంచాము. ఆ తరువాత 2008-09 సంవత్సరానికి బడ్జెట్ కసరత్తు చేస్తున్నప్పుడు 2005వ సంవత్సరంలో పెంచిన మెస్ ఛార్జీలు సరిపోతున్నాయా, లేదా అనే విషయం చర్చకు వచ్చింది. అప్పుడు కూడా చాలడం లేదని చెబితే, వారు ఎంత మొత్తం కావాలని అడిగితే అంత మొత్తం కేటాయింపు చేశాం. వారు అడిగిన దానిలో అర్థ రూపాయి గానీ, పావలా గానీ, కనీసం ఒక్క పైసా గానీ తగ్గించకుండా వారు కోరిన ప్రకారం ముప్పై నుండి నలభై శాతం పెంచాం.

మేం అధికారంలోకి రాకముందు అనగా 1999లో పెంచిన తరువాత 2004వరకు ఎప్పుడూ మెస్ ఛార్జీలు పెంచలేదు. మేం అధికారంలోకి వచ్చిన తరువాత మెస్ ఛార్జీలు ఇరవై ఐదు శాతర పెంచాం. గతంలో వారెప్పుడు ఇరవై శాతం మెస్ ఛార్జీలు కూడా పెంచలేదు. 2005లో ఇరవై ఐదు శాతం, ఈ సంవత్సరం ముప్పై నుంచి నలభై శాతం బడ్జెట్ కేటాయింపులు పెంచడం జరిగింది.

(అధికారపక్ష సభ్యులనుంచి చప్పట్లు)

మేం అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల్లో ఎంత పెంచామో గమనించండి. అంతే కాదు, ఇంతకు ముందు హాస్టళ్లలోని విద్యార్థులకు కేవలం రెండు జతలు బట్టలు ఇచ్చేవారు. హాస్టళ్ల సందర్శనకు వెళ్లి, పిల్లలతో మాట్లాడినపుడు ఎన్ని జతల బట్టలు ఇస్తున్నారని అడిగినపుడు ఈ విషయం తెలిసింది. రెండు జతల బట్టలు అయితే చాలా ఇబ్బందిగా ఉంటుంది, కనీసం నాలుగు జతలయినా ఇప్పించగలిగితే బాగుంటుందని, పిల్లలు ఏరోజుకు ఆరోజు ఉతుక్కోవాలంటే చాలా కష్టమని, మూడు, నాలుగు జతలు ఒకసారి ఉతుక్కోవడానికి

సులభంగా ఉంటుంది కాబట్టి రెండు జతలు కాకుండా నాలుగు జతల బట్టలు ఇచ్చాం. అలాగే బెడ్డింగ్ మెటీరియల్ కూడా రెండు సంవత్సరాలకు ఒకసారి ఇచ్చే ఆనవాయితీ ఉంది. పదవ తరగతి చదువుతున్న విద్యార్థికి బెడ్డింగ్ మెటీరియల్ ఇస్తే, ఆ విద్యార్థి హాస్టల్‌నుంచి వెళ్లిన తరువాత ఆ మెటీరియల్ మరొక పిల్లవాడు వాడవలసి వచ్చేది.

ఉ. 9.00

ఈ పద్ధతి బాగాలేదని, ప్రతి సంవత్సరం బెడ్డింగ్ మెటీరియల్ ఇవ్వాలని ఆ రోజు నిర్ణయించుకున్నాము, బడ్జెట్‌లో కూడా కేటాయించాము. కాస్మొటిక్ ఛార్జెస్ పెంచే ఏర్పాటు కూడా చేసాము. అది కూడా బడ్జెట్‌లో పెట్టుకోవడం జరిగింది. ఇవి కాక, పిల్లలు నివశిస్తున్న పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, బాత్‌రూమ్స్‌లో, టాయిలెట్స్‌లో నీటి సౌకరం ఉండాలని 24 గంటలూ నీళ్లుండాలని అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము.

అధ్యక్షా, చాలా చోట్ల టాయిలెట్స్‌లో టైల్స్ ఉండవు. అవి ఉంటే టాయిలెట్స్ క్లీన్‌గా ఉంటాయి. శుభ్రం చెయ్యడానికి కూడా చాలా సులభంగా ఉంటుంది. కాబట్టి ప్రతిచోటా టైల్స్ ఏర్పాటు చేసే కార్యక్రమం చేస్తున్నాము. హాస్టల్స్‌లో కాంపౌండ్ వాల్స్ లేకపోతే కుక్కలు, పందులు వచ్చే పరిస్థితి ఉంటుంది. వచ్చే సంవత్సరానికన్నా హాస్టల్స్‌కి కాంపౌండ్ వాల్స్ ఏర్పాటు చేసుకోవాలి, వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేసుకోవాలని టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకున్నాము. వీటికి రెండు, మూడు వందల కోట్ల రూపాయలైనా సరే ఏర్పాటు చేస్తాము. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ స్కూల్స్‌లో , హాస్టల్స్‌లో ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ పిల్లలు ఎవరైతే లాడ్జింగ్, బోర్డింగ్ ఉంటున్నారో అటువంటి చోట్ల ఏ ఒక్క సౌకర్యం తక్కువ చెయ్యకుండా, అన్ని ఏర్పాట్లు చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రైవేట్ బిల్డింగ్స్‌లో మేము ఏర్పాటు చెయ్యలేము కాబట్టి, ఆ బిల్డింగ్ ఓనర్‌తో ఏర్పాటు చేయించి వాళ్లకు అదనంగా లిఫ్ట్ ఇప్పించే ఏర్పాటు చెయ్యమని చెప్పాము. నూటికి డెబ్బై అయిదు శాతం గవర్నమెంట్ హాస్టల్స్ ఉన్నాయి. ఎక్కడైనా ఒక అయిదు శాతమో, పది శాతమో ఇబ్బందులు ఏర్పడుతాయేమో చెప్పలేను కాని, అన్ని హాస్టల్స్‌లో కనీస వసతులు ఏర్పాటు చెయ్యాలని ప్రయత్నం చేస్తున్నాము. ఏ ఏ మేరకు ఎట్లా చెయ్యాలని కాలపరిమితి కూడా విధించాము. మార్చి నెల 1వ తేదీ శనివారం, 2వ తేది ఆదివారం కాబట్టి అన్ని పార్టీలకు చెందిన గౌరవసభ్యులు వారి వారి నియోజకవర్గాలలోని హాస్టల్స్ విజిట్ చెయ్యమని చెబుతున్నాను. కొన్ని చోట్ల ఎం.ఎల్.ఏలు వెళ్లలేని పరిస్థితి ఉంటే, ఎం.పీలు గాని మిగిలిని ప్రజాప్రతినిధులని ఇన్వాల్వ్ చెయ్యమని చెబుతున్నాను. హాస్టల్స్‌లో కనీసావసరాలు ఏమున్నాయి, ఏమి లేవని ప్రతి హాస్టల్‌కు ఒక రిపోర్ట్ తయారుచేసుకుంటే బాగుంటుంది. అధికారులు కూడా ఎం.ఎల్.ఏలతో వెళ్తారు. అందరూ కలిసి, ఏ మేరకు సౌకర్యాలు తక్కువున్నాయని ఐడెంటిఫై చేసి, రిపోర్ట్ తయారుచేసి మార్చి నెల 7వ తేదీకి జిల్లా కలెక్టర్లను హైదరాబాదుకు రిపోర్ట్ పంపించమని చెప్పాము. మార్చి నెల 15వ తేదీకల్లా budgetary constraints లేకుండా ఎన్ని పనులు అవసరమో అవి తప్పనిసరిగా పూర్తి చేసే ఏర్పాటు చేస్తాము.

అధ్యక్షా, చాలా హాస్టల్స్‌లో ఫ్లోరింగ్ కూడా సరిగ్గా లేదు. ఫ్లోర్లింగ్ కూడా చేయించమని చెప్పాము. ఈ విధంగా ఏ హాస్టల్‌లో ఏ విధమైన అవసరం ఉందని జిల్లా కలెక్టర్లను మార్చి 7వ తేదీలోపు రిపోర్ట్స్ పంపించమని చెప్పాము. మార్చి 15వ తేదీకల్లా ఆ శాంక్షన్స్ చేసి మళ్లీ జిల్లా కలెక్టర్లకు వెనక్కి పంపిస్తాము. జిల్లా కలెక్టర్లకు పూర్తి స్వాతంత్ర్యం ఇచ్చి, ఏ డిపార్ట్‌మెంట్ కావాలంటే ఆ డిపార్ట్‌మెంట్ తో ....

అధ్యక్షా, కొన్ని చోట్ల సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ బాగా గట్టిగా ఉంటుంది. కొన్ని చోట్ల వీక్‌గా ఉంటుంది. కావలసినంత మంది ఇంజనీర్లు ఆ డిపార్ట్‌మెంట్‌లో ఉండరు కాబట్టి సివిల్ వర్క్స్ ఎగ్జిక్యూట్ చెయ్యడం కష్టం అవుతుంది. టెండర్లు అవసరమైతే వారం రోజుల లోపు షార్ట్ టెండర్స్ పిలిచి, హాస్టల్స్‌లో ఏ మేరకు పనులు అవసరమో అవన్నీ ఏప్రిల్ నెల 1వ తేదీ మొదలుపెట్టమని, జూన్ 15 నాటికి ఆ పనులు పూర్తి చెయ్యమని ఆదేశాలివ్వడం జరిగింది. స్కూల్స్ తెరిచే లోపు ఇవన్నీ పూర్తి కావాలని ఆదేశాలిచ్చాము. హాస్టల్స్‌లో ఉన్న పిల్లల సంఖ్యను బట్టి అడిషనల్ బాత్‌రూమ్స్, అడిషనల్ టాయిలెట్స్ నిర్మించమని చెప్పాము. పది మంది పిల్లలున్నప్పుడు ఒక బాత్‌రూమ్, ఒక టాయిలెట్ కావాలి.

అధ్యక్షా, మహబూబ్‌నగర్‌లోని వనపర్తి హాస్టల్‌లో మూడు వందల మంది ఆడపిల్లలున్నారు, వారికి నాలుగు టాయిలెట్స్ మాత్రమే ఉన్నాయని ప్రతిపక్షనాయకులు అన్నారు. ఈ నాలుగు టాయిలెట్స్ ఈ రెండు, మూడు సంవత్సరాలలో కట్టించామా లేక అంతకు ముందు వాళ్లు అధికారంలో ఉన్నప్పుడే ఉన్నాయా? 2004 సంవత్సరంలో మేము అధికారంలోకి వచ్చాక 30, 40 టాయిలెట్స్ ఉంటే ఇన్ని అవసరం లేదని మేమేమైనా ముప్పై టాయిలెట్స్ తగ్గించామా? మేము డెమాలిష్ చేసామా?

అధ్యక్షా, 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌కి బిల్డింగ్స్ చేపట్టాము. ఒకొక్క బిల్డింగ్ ఖర్చు కోటి యాభై లక్షల రూపాయలు. ఈ ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌లో, మంచి వసతులు, మంచి వంట గది ఏర్పాటు చేస్తున్నాము. చిన్న హాస్టల్స్ అయితే ప్రాపర్‌గా మెయింటెయిన్ చెయ్యడానికి అవకాశం ఉంటుంది. ఒక హాస్టల్‌లో అరవై మంది పిల్లలుంటారు , ఆ పిల్లలను చూసుకోడానికి ఒక వార్డెన్ ఉంటాడు. ఆ వార్డెన్ పిల్లలను చూచుకోడానికి ఇబ్బంది పడుతుంటాడు. స్కూల్స్, హాస్టల్స్‌లో పిల్లలు ఎక్కువగా ఉంటే, ఎక్కువ అవకాశాలుంటాయి. ఎక్కువ స్ట్రెంగ్త్ ఉంటే ఎక్కువ వార్డెన్స్‌ని పెట్టుకోవచ్చు. వార్డెన్ అనేవాడు కేవలం స్కూల్ మెయింటనెన్స్ మాత్రమే చూస్తాడు. పిల్లలు చదువుతున్నాడా లేదా అని చూడడం అతనికి కష్టం అవుతుంది కాబట్టి విద్యావాలంటీర్లను ఏర్పాటు చేసాము. ఆ ఘనత మాకే దక్కుతుంది.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఇ. దయాకర్‌రావు చే అంతరాయం)

దయాకర్! మెల్లిగా మాట్లాడు. ఏమిటా అరుపులు? ఇది పద్ధతి కాదు. నీ అరుపులు సభ్యంగా లేవు.

అధ్యక్షా, మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. I want to take this opportunity. ఒక పదినిమిషాలు సమయం తీసుకున్నాను. సభలో ఉన్న ప్రతి సభ్యుడికీ మనవి చేసేదేమిటంటే, ప్రతి ఒక్కరూ కూడా మీ మీ అసెంబ్లీ నియోజకవర్గాలలోని హాస్టల్స్‌కు వెళ్లండి. ఏ హాస్టల్‌లో కనీస వసతులు లేవో మా దృష్టికి తీసుకొస్తే అవన్నీ చేయించే బాధ్యత ఈ ప్రభుత్వానిదని సవినయంగా మనవిచేస్తున్నాను. మనందరం కలిసి ఒక మంచి వాతావరణం తీసుకొద్దాము. పిల్లలకు మంచి అవకాశాలను తీసుకురావాడానికి మనం తప్పనిసరిగా ఈ కార్యక్రమం చేద్దాము. దీనికి అందరూ సహకరించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: You wanted a detailed reply, CM has also responded.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

You got a very detailed reply.

MR.SPEAKER: My appeal to all the Members - ఏదైనా ఒక సమయంలో మీరు ఒక అభిప్రాయానికి రావాలి. మీరు మీ సీట్లకు వెళ్లండి. First, you please go back to your seats. మీరు ఒక్క నిమిషం కూర్చోండి.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం)

First go back to your seats. మీరు ముందు మీ సీట్లకు వెళ్లండి. ఈ ప్రశ్న కేవలం ఒక స్పెసిఫిక్ ఆరోపణపై వచ్చింది. మీరు వివరంగా అడిగారు. మంత్రిగారు సమాధానం ఇచ్చారు. You are not happy. ముఖ్యమంత్రిగారు కూడా రెస్పాండ్ అయ్యారు.

శ్రీ ఇ.దయాకరరావు: వాళ్లు చేసింది చెప్పమనండి. వారేమి చేశారో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్: ఎవరిపైనా వారు ఆరోపణలు చేయలేదు. Only the facts are brought to the notice of the House. వాస్తవాలు చెప్పారు. చేయబోయే కార్యక్రమాలు సభ దృష్టికి తీసుకొచ్చారు. దానిపైన అభ్యంతరం ఏముంది? You go back to your seats. ............. దాని ప్రకారం చెప్పండి.

(శ్రీ వై.కిష్టారెడ్డి నుంచి అంతరాయం)

Devender Goud garu, do you want to register your protest?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గతంలో ఇదే సభలో చర్చ జరిగినపుడు మీరు కూడా సాక్ష్యంగా ఉన్నారు. ఈ సభలో హాస్టళ్ల పరిస్థితి, హాస్టళ్లలో ఉంటున్న పేద, బడుగు వర్గాల విద్యార్థుల పరిస్థితి ఒకటి, రెండు సార్లు కాదు, అనేక సందర్భాల్లో అవకాశం దొరికిన ప్రతి సందర్భంలో చర్చలో మేం పాలుపంచుకోవడం, ప్రభుత్వానికి సూచనలు ఇస్తూనే వచ్చాం. ఇప్పటికి నాలుగు సంవత్సరాలనుంచి మేం సభ దృష్టికి తీసుకొస్తూనే ఉన్నాం. ముఖ్యమంత్రిగారు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నారనే విషయం అందరికీ తెలుసు. నేను ఇవాళ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మీరు ఈ రోజు సభలో చెప్పిన, హామీ ఇచ్చిన విషయం ఇప్పుడు కొత్తగా చెబుతున్నారా? మూడు సంవత్సరాల క్రితం మీరేమి చెప్పారో, ఒకసారి రికార్డులు తీసుకొని చూసుకోండి. ఇంటిగ్రేటెడ్ హాసళ్లు కడతామన్నారు. ప్రతి హాస్టల్‌లో బాత్‌రూంలు కట్టమని మీరు ఆర్డర్ చేసిన సందర్భాలున్నాయి. ఇప్పుడు కొన్ని హాస్టళ్లలో వార్డెన్లు లేరు. మూడు, నాలుగు హాస్టళ్లకు ఒక వార్డెన్ ఉన్నారు. బాలికల హాస్టళ్లకు వార్డెన్లుగా మగవారున్నారు. పరిస్థితి దౌర్భాగ్యంగా ఉంది. ఈ ముఖ్యమంత్రిగారికి హాస్టళ్ల పరిస్థితి అర్థం చేసుకోవడానికి నాలుగు సంవత్సరాలు పట్టిందా? మేం సంక్షేమ యాత్ర చేపట్టి హాస్టళ్లలో నిద్రించిన తరువాత, వెళ్లి దుప్పట్లు పంచిన తరువాత, సభలో చర్చించిన తరువాత, దీనిపైన చాలా తీవ్రమైన నిరసన వ్యక్తమవుతుంటే, ప్రచార సాధానాలు, ప్రతిపక్షాలు ఏకమై ముక్త కంఠంతో అరచిన తరువాత కొంతవరకు మార్పు వచ్చింది.

MR.SPEAKER: You please register your protest.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: హాస్టళ్లకు పంజాబ్ బియ్యం ఇస్తున్నారు. ముక్కిపోయిన బియ్యం ఇస్తున్నారు.

MR.SPEAKER: You please complete.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్‌: ఈనాడు ప్రచారం చేసుకోవడానికి, విమర్శలనుంచి తప్పించుకోవడానికి ఏదో చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేవా? ప్రస్తుత సంవత్సర బడ్జెట్ లక్ష కోట్ల రూపాయలంటున్నారే........

మిస్టర్ స్పీకర్‌: దేవేందర్‌గౌడ్‌గారూ, మీరు ఒక్క నిమిషం వినండి. What is this? You are a very senior Member. ఇప్పుడు డిబేట్ కాదు. ఇది ప్రశ్నోత్తరాల సమయం . ప్రశ్న అడిగారు.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

(శ్రీ ఇ.దయాకరరావునుంచి అంతరాయం)

Will you please keep quiet? You are crossing the limits. You please go. I name Dayakara Rao garu. There is a limit for tolerance.

## ప్రభుత్వ తీర్మానములు

### 1. శ్రీ ఇ. దయాకరరావు టి.డి.పి. శాసన సభ్యుని సస్పెన్షన్ గురించి

SRI K. ROSAIAH: Speaker sir, I beg to move:

"That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Member named by the Hon'ble Speaker be suspended from the service of the House from today upto 29th February, 2008:

Sri Errabelli Dayakar Rao

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Member named by the Hon'ble Speaker be suspended from the service of the House from today upto 29th February, 2008:

Sri Errabelli Dayakar Rao

(PAUSE)

The motion was carried and the Member named by the Hon'ble Speaker was suspended from the service of the House upto 29th February, 2008.

MR. SPEAKER: I request the Hon'ble Member, who is named and suspended from the service of the House to kindly leave the House.

శ్రీ ఇ.దయాకరరావు: నేను మీ దయా దాక్షిణ్యాలతో ఇక్కడికి రాలేదు (శ్రీ రోశయ్యను ఉద్దేశించి)

(At that stage, with the permission of the Hon'ble Speaker Marshals cleared the suspended Member from the House)

(తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి స్పీకర్‌తో వాగ్వాదానికి దిగారు)
(నియంతృత్వ వైఖరి నశించాలి అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

## 2. టి.డి.పి. శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

SRI K. ROSAIAH: Speaker sir, I beg to move:

"That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today:

Sri Ch. Babu Ramesh
Sri T. Devender Goud
Sri M. Govinda Reddy
Sri K. Jogulu
Sri Kala Venkatarao
Sri P. Keshav
Sri K. Mohana Rao
Sri P. Narayanaswami Naidu
Sri V. Narender Reddy
Sri Ch. Rajeshwar Rao
Sri D. Ramesh
Sri P. Ranganayakulu
Sri Ch. Satyanarayana Murthy
Sri G. Sayanna
Smt. A. Sridevi
Smt. P. Sujatha
Smt. A. Uma Madhava Reddy
Sri D. Uma Maheswara Rao
Sri Ch. Venkata Rao

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule 2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members named by the Hon'ble Speaker be suspended from the service of the House for today:

Sri Ch. Babu Ramesh
Sri T. Devender Goud
Sri M. Govinda Reddy
Sri K. Jogulu

Sri Kala Venkatarao
Sri P. Keshav
Sri K. Mohana Rao
Sri P. Narayanaswami Naidu
Sri V. Narender Reddy
Sri Ch. Rajeshwar Rao
Sri D. Ramesh
Sri P. Ranganayakulu
Sri Ch. Satyanarayana Murthy
Sri G. Sayanna
Smt. A. Sridevi
Smt. P. Sujatha
Smt. A. Uma Madhava Reddy
Sri D. Uma Maheswara Rao
Sri Ch. Venkata Rao

(PAUSE)

The motion was carried and the Members named by the Hon'ble Speaker Marshals were suspended from the service of the House for today.

MR. SPEAKER: I request the Hon'ble Members, who are named and suspended from the service of the House to kindly leave the House.

(At that stage, with the permission of the Hon'ble Speaker Marshals cleared the suspended Members from the House)

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షమైన తెలుగు దేశం పార్టీ ప్రతి రోజూ ఏవో చిన్న చిన్న ఇష్యూలను తీసుకొని కావాలని సభ నడవకుండా చేయాలని చూస్తున్నారు. With regard to the behaviour of Sri Dayakara Rao, the way he shouted at the Chair is un-parliamentary. మాకు వారంటే ఇష్టంలేక, ప్రేమ లేక, కోపంతో మేం వారిని సస్పెండ్ చేయమని రికమెండ్ చేయడంలేదు. ప్రజాస్వామ్యంలో అన్నింటికంటె ప్రధానమైనది చర్చ. కానీ చర్చించే అవకాశం లేకుండా, కేవలం వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం, ఆరోపలు చేయడం, కేకలు వేయడం బాగాలేదు. అన్నింటికంటే ప్రధానంగా సభా వ్యవహారాలు ప్రత్యక్షంగా ప్రసారమవుతున్నాయి. ప్రతి రోజూ ఏదో ఒక విధంగా సభను డిస్టర్బ్ చేయడం, స్పీకర్ పోడియం వద్దకు రావడం ఎంత తప్పు. మాట ఎత్తితే పోడియం వద్దకు వస్తున్నారు. రోజుకు ఎన్నిసార్లు పోడియం వద్దకు వస్తారు? వారు చెప్పిన ప్రకారమే సభ నడవాలి లేదంటే సభ నడవదు అనడం మంచిది కాదు.

ఉ. 9.20

డెమొక్రటిక్ పద్ధతిలో సభాధ్యక్షులు ఉంటారు. చిన్న, పెద్ద ఎటువంటి సమస్య వచ్చినా కూడా సభాధ్యక్షుని నిర్ణయమే ఫైనల్. అందరూ ఆ నిర్ణయాన్ని అనుసరించవలసినదే తప్ప, ఇష్టం వచ్చినట్లు బిహేవ్ చెయ్యడం ఏ మాత్రం క్షతవ్యం కాదు. వారి కొరకు కాకపోయినా ప్రజలకు మేము సమాధానం చెప్పుకోవలసిన అవసరం ఉంది. చర్చ జరగకుండా ఉన్నా, క్వశ్చన్స్ రాకుండా గిలెటిన్ ఐపోయిందన్నా, బడ్జెట్ డిస్కషన్‌కు రాకుండా ఉన్నా, లేదా హౌస్ సక్రమంగా నడిపించుకోకున్నా కూడా గవర్నమెంటుదే తప్పంటారు. ఎంత చిన్న విషయమైనా కూడా ప్రతిపక్షం వారు దానిని రాజకీయం చేయాలని చూస్తున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఈ విధంగా ప్రతి విషయాన్ని రాజకీయం చెయ్యడం ఏ మాత్రం సమర్ధనీయం కాదు. అధ్యక్షా, ఈ

రోజు దయాకర్‌గారి బిహేవియర్ విషయంలో తమరు చాలా నొచ్చుకున్నారు. ఈ సంఘటనకు నేను శాసనసభా నాయకుడిగా సభ తరఫున మరియు దయాకర్‌గారి తరఫున మీకు క్షమాపణ చెబుతున్నాను.

## సభాకార్యక్రమము
## ( టి.డి.పి. శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను లోతుగా వెళ్లను గానీ, హాస్టల్ విద్యార్థులకు సంబంధించినటువంటి విషయంపై మీకు చాలా ప్రేమ ఉన్నది. మీరే మమ్మల్ని డైరెక్ట్ చేసి హాస్టల్స్‌కు వెళ్లి చూసిరమ్మని చెప్పారు. అందుకు మేము ఆనాడే మీకు కృతజ్ఞత చెప్పాము. We are more concerned అని చెప్పి ముఖ్యమంత్రిగారే స్వయంగా వివరణ ఇచ్చారు. బడ్జెట్ అంతా సవివరంగా చూస్తే అంతా కలిపి రెండు వేల కోట్లకు పైన లేదండీ. మీరు బడ్జెట్ పెంచలేదు, తగిన సౌకర్యాలు ఇవ్వలేదు అనే చోట నేను తగాదాకు పోవడం లేదు. మీ concern ఉంది, కాదనడం లేదు. కానీ ఆ మేరకు బడ్జెట్ పెరగలేదు. బడ్జెట్‌లో ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ, వికలాంగుల పేరే లేదు. సంక్షేమానికి సంబంధించి పోయిన సారి అంతా కలిపి18వందల కోట్ల పై చిలుకు ఉంది. ఈ సారిబడ్జెట్ రెండు వేల కోట్లు పై చిలుకు ఉన్నప్పటికీ నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించినట్లు ఉంది. నోటితో మాట్లాడితే శబ్దం వస్తుంది. నొసటితో మాట్లాడితే సైగాలాగా ఉంటుంది. అదే విధంగా సంక్షేమం కోసం బడ్జెట్ అలాకేషన్ మీద concern చూపించండి. బడ్జెట్‌లో చూపించకుండా, చేస్తామని అంటుంటే ఎలా నమ్మబుద్ధి అవుతుంది? ఇదివరకు విజన్ 2020, హరితాంధ్ర మాకు చాలా ఒరగబెట్టాయి. ఇప్పుడు ఇది కూడా అలానే అనిపిస్తోంది. ముఖ్యమంత్రిగారు దీని మీద చర్చే అవసరం లేదన్నారు. బడ్జెట్ లో ఎస్. సి., ఎస్.టి, బి.సి. మైనారిటీలకు సంబంధించిన పేద విద్యార్థులకు తగిన వాటా రావడంలేదు , వాళ్లకు తగిన ప్రయోజనాలు చేకూరడం లేదు కాబట్టి సి.పి.యం పార్టీ తరఫున నిరశిస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ(యం) సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ చాడా వెంకటరెడ్డి(ఇందుర్తి): అధ్యక్షా, ఈ రోజు సంక్షేమానికి సంబంధించినటువంటి ప్రశ్న పైన సభా నాయకులు సుదీర్ఘంగా సమాధానమిచ్చారు. ఐతే, గౌరవసభ్యులు శ్రీ దయాకర్‌గారు పదేపదే అడ్డు తగలడం, బాగా బిగ్గరగా అరవడం మీకు కూడా మనస్తాపం కలిగించింది. దీనికి మేము కూడా చింతిస్తున్నాము. ఇది ఎవరికైనా సరైనటువంటిది కాదు, సరే వారిని సస్పెండ్ చెయ్యడం వరకు సముచితమే కానీ మిగతా వారందరినీ కుడా సస్పెండ్ చెయ్యడమనేటువంటిది పునరాలోచన చేస్తే బాగుంటుంది. అందరి అభిప్రాయాలు తీసుకోకుండా ఈ విధంగా అందరినీ సస్పెండ్ చేస్తూ పోతే మనం సభా కార్యక్రమాన్ని ఏ విధంగా నడుపుకోగలుగుతామని నేను నా ఆవేదన వ్యక్తం చేస్తున్నాను. మనం సమన్వయంతో వ్యవహరించే ప్రయత్నం చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి కనపడుతోంది. అందులో వేరే అభిప్రాయమేమీ లేదు. ఏదేమైనా మా అందరి అభిప్రాయాలు తీసుకుని సభను ముందుకు నడిపిస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, మొదటినుండీ ఈ శాసన సభలో విషయమేమైనప్పటికీ చర్చ సానుకూలంగా జరగాలని, స్పీకర్ స్థానం అతి పవిత్రమైనటువంటిది, ఆ స్థానానికి గౌరవం ఇవ్వాలి అనేది నా అభిప్రాయము. కానీ ఈ రకంగా ఒక్కొక్క సమస్యకు ఇలా నాలుగైదు సార్లు బయటకు వెళ్లే సాంప్రదాయం

ఈ 12వ శాసనసభలో అనేకసార్లు జరుగుతోంది. ఈ విషయంలో స్వతంత్ర్య సమరయోధులు చాలా బాధపడుతూ, పదే పదే ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. నేను గతంలో కూడా ప్రతిపాదన పెట్టాను అదేమిటంటే మనం స్పీకరు వద్దకు వెడుతున్నామంటే సస్పెండ్ అవడానికి సిద్ధపడిన పార్టీ మాత్రమే వెళ్లాలి. అంతేకానీ ఇలా పదే పదే స్పీకరు వద్దకు వెళ్లడం స్పీకరు స్థానాన్ని, మన ఎమ్.ఎల్.ఏ స్థానాలను, మన రాజ్యాంగాన్ని, మన చట్టాన్ని మనమే అగౌరవపరచుకున్నట్లు అవుతుంది. ప్రస్తుతం ఈ చట్టసభలంటే ప్రజలలో ఇంకా కొంత ఆశ మిగిలి ఉంది. కానీ అది రోజు రోజుకీ తగ్గే పరిస్థితి కనిపిస్తున్నది. దానిని పునరుజ్జీవింపచేయాల్సిన అవసరం ఉంది. శాసనసభలో నైతిక విలువలను శాసన సభ్యులందరూ గౌరవించి పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రోజు శాసనసభలను గురించి నవతరం, యువతరం ఏ రకంగా మాట్లాడుకుంటున్నారో మనమందరం కూడా ఆలోచించాలి. అధ్యక్షా, ఈ బడ్జెట్ సమావేశాలయ్యాక, మీకున్నటువంటి అధికారాన్ని ఉపయోగించి ఒక రోజు అదనంగా ఈ శాసనసభ యొక్క పనితీరుపైన నిర్మాణాత్మమైన చర్చ జరపవలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు దయాకర్‌గారు ప్రవర్తించినటువంటి తీరు చాలా విచారకరము.

ఇక విషయానికి వస్తే అధ్యక్షా, ఈ ప్రభుత్వము వచ్చి నాలుగు సంవత్సరాలైంది. అంతకుముందున్న తెలుగుదేశంపార్టీ చెయ్యలేదు అది వాస్తవము. సాంఘిక సంక్షేమం పట్ల గానీ, సాంఘిక సంక్షేమ వసతి గృహాల పట్ల గానీ తెలుగుదేశం పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదు. వాళ్లు ప్రచారం చేసుకున్నారు తప్ప, ఎన్నడూ నిర్మాణాత్మకమైన చర్చ జరపలేదు. నాకు ముందునుండీ హాస్టల్‌లో ఉండే అలవాటు ఉంది. మీరు చెప్పాక నేను తెలంగాణాలో అతి పెద్ద హాస్టలు, కాచిగూడాలోని సంక్షేమ హాస్టలులో నేను పడుకున్నాను. ఆ హాస్టలుకు రంగులు వేయక ఏడు సంవత్సరాలైంది. గోడలు కూలిపోయేటువంటి పరిస్థితి ఉంది. చాలా మంది అక్కడ ఉండి చదువుకొని ఈ నాడు ఇక్కడ మంత్రులుగా ఉన్నారు. ఈ వసతి గృహాల పరిస్థితి ఏ మాత్రం మెరుగుపడలేదు. మీరు కొద్దిగా చేశారు సంతోషం . కానీ మీరు స్వర్ణ యుగం అంటున్నారు. కానీ సంక్షేమ హాస్టళ్లకు స్వర్ణయుగం రాలేదు. దళితులకు స్వర్ణయుగం రాలేదు. పేదవాళ్లకు స్వర్ణయుగం రాలేదు. అందరికీ స్వర్ణయుగం రావాలని కోరుకుంటున్నాను. పేద వాళ్లకి స్వర్ణయుగం రావాలని కోరుకుంటున్నాను. మీరు చెప్పాక కూడా ఇంకా చాలా మంది సంక్షేమ హాస్టళ్లకు వెళ్లలేదు. మళ్లీ మీరు ఆదేశాలివ్వండి. మేమందరం వెళ్లి అన్ని హాస్టళ్లను పరిశీలించి, ఆ విద్యార్థుల కష్టనష్టాలను తెలుసుకోవాల్సిన అవసరముందని నేను మీకు మనవి చేస్తున్నాను. మీరు మా నుండి నివేదికలు తీసుకుని మంత్రులతోను, అధికారులతోను మీ ఛాంబర్‌లో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చెయ్యండి. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల చిన్న చిన్న సమస్యలు కూడా ప్రభుత్వం ద్వారా పరిష్కరింపచేయవలసిన బాధ్యత మీకుందని నేను మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఈ రోజు ప్రచారానికి పరిమితం అవుతోంది తప్ప నిర్మాణాత్మకంగా వ్యవహరించడం లేదు, ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలవుతున్నా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఇంకా స్వర్ణయుగం రానందుకు మేము నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(బిజెపి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, ప్రస్తుతం అనేక వార్తాపత్రికలు అసెంబ్లీ జరుగుతున్న తీరుపై చాలా వ్యంగ్యంగా కథనాలు వ్రాస్తున్నాయి. కార్టూన్లలో అసెంబ్లీ ఆట అని వ్రాస్తున్నారు. ఈ రోజు జరిగిన తీరు అందరికీ బాధగానూ, అవమానకరంగానూ ఉన్నది. అల్లరి చేసినవాళ్లను మీరు సస్పెండ్ చేశారు, మేము సమర్థిస్తున్నాము. కానీ, సీనియర్ ఎమ్.ఎల్.ఏలు, డిసిప్లెన్‌గా సీట్లకు అతుక్కుపోయి కూర్చునే

సి.హెచ్. రాజేశ్వరరావుగారిని, కళావెంకట్రావుగారిని సస్పెండ్ చెయ్యడమనేది అంత సమంజసంగా అనిపించడం లేదు. ఈ విషయమై మీరు, మీ ద్వారా ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతున్నాను.
ఉ.9.30

శ్రీ పి.సుభాష్‌చంద్రబోస్: అధ్యక్షా, మన రాష్ట్రంలో దళిత విద్యార్థులకు సంబంధించిన చర్చ ఇక్కడ జరుగుతున్నప్పుడు ప్రశాంత వాతావరణం సభలో కల్పించి వాళ్ల అభివృద్ధికి ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించవలసిందిగా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వవలసిన ప్రతిపక్ష సభ్యులు కేవలం దీనిని రాజకీయం చేయడం కోసం ఉపయోగించడం చాలా దురదృష్టం అని నేను భావిస్తున్నాను. వారికి ఏమాత్రం దళితుల మీద శ్రద్ధ ఉన్నా వాళ్ల విద్యాభివృద్ధికి కాని సంక్షేమ కార్యక్రమాలు మీద కాని అభిలాష ఉన్న వారు ఎవరైనా సభలో దాని ఫలితాలు సాధించాలనే ప్రయత్నం చేయాలి. వారి యొక్క ఎలకేషన్సు ఒకసారి చూడండి దయచేసి. డా.వై ఎస్.రాజశేఖరరెడ్డి, ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ఈ 4 సంవత్సరాలలో ఎలకేషన్ ఒకసారి పరిశీలించినట్లయితే దళితుల మీద ఈ ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ఒకసారి అందరికి తెలుస్తుంది. వారు 2000-01లో సాంఘిక సంక్షేమ శాఖకి 532.22 కోట్ల రూపాయలు, 2001-02లో 597 కోట్ల రూపాయలు, 2002-03లో 642.75 కోట్ల రూపాయలు, 2003-04లో 807.85 కోట్ల రూపాయలు, ఆ 4 సంవత్సరాలలో 2,080.69 కోట్ల రూపాయలు బడ్జెటు ఎలకేట్ చేశారు. డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత2004-05లో 860.64 కోట్ల రూపాయలు, 2005-06లో 1020.09 కోట్ల రూపాయలు, 2006-07లో 1553.83 కోట్ల రూపాయలు, 2007-08లో 1719.10కో ట్ల రూపాయలు. This is almost equal to three years' (2001-2004) budget . ఈసంవత్సరం 2008-09లో 2,251.03 కోట్ల రూపాయలు, ఇది వారి4 సంవత్సరాలలో కంటే కూడా ఈ ఒక్క సంవత్సరం అధికంగా వుంది అనేది గుర్తించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఇంత పెద్ద ఎత్తున బడ్జెటు ఎలకేట్ చేస్తూ ఇంకా కావలసినటువంటి సౌకర్యాలు, బెడ్డింగ్ మెటీరియల్, దుస్తులు కాని ఇతర ఫెసిలిటీస్ టాయిలెట్సు, అన్నీ కూడా పెద్దఎత్తున ఆలోచన ఇంతవరకు ఎన్నడు జరగలేదు. ప్రప్రథమంగా సాంఘిక సంక్షేమ శాఖ చరిత్రలోనే డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు నిల్చిపోతారు. అంత పెద్ద ఎత్తున చేశారు. వారి చేసిన అల్లరి దీని వెనుక ఉన్న కుట్రను ఒకసారి ఆలోచన చేస్తే వారి పదవి కాలంలో ఒక్క రోజు కూడా దళితుల అభివృద్ధి గురించి ఏమాత్రం ఆలోచించని వారు ఇవాళ వాస్తావలు అన్ని బయటకు వస్తాయని రాష్ట్రప్రజలందరు గుర్తిస్తారని దానిని ఏదో విధంగా మూత పెట్టాలని ఈ అల్లరి చేశారు తప్ప ఇంకొకటి కాదు. ఒక విషయం ఆలోచించాలి ఎవరైనా సాయం చేయమని మన దగ్గరకు వచ్చినప్పుడు మనం చేయలేకపోతే మన ప్రక్క ఇంటిని చూపిస్తాము. ఫలానా వారు సహాయం చేస్తారు వారి ఇంటికి వెళ్లమని, వారికి అలాంటి ఆలోచన రాలేదు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ వసతి గృహాలు అన్ని తీర్చిదిద్దాలని, వారి బాగోగులు చూడాలని వారికి ఎట్లాగు అలోచన రాలేదు. కనీసం ఆలోచన చేసి ఇంప్లిమెంటు చేస్తున్నప్పుడు ఒక మంచి మాట మాట్లాడితే ప్రజలు హర్షిస్తారు తప్ప వారు మంచి పనులు ఎలాగు చేయలేకపోయారు. చేసిన వారిని గుర్తించలేదు. కనీసం ఒక మంచి మాట చెప్పలేకపోయారు. మార్చి 1,2 తారీఖులలో మేము పెట్టిన ప్రోగ్రామ్స్ అన్నీ ప్రజలు దృష్టికి తీసుకురాకూడదని ఈ విధంగా అడ్డు కల్పించాలని అది ఒక్కటే తప్ప ఏ మాత్రం కనీసం ఆలోచన కూడా లేదు. నిజంగా నేను చాలా బాధపడుతున్నాను. తమ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను ఇప్పటికైనాసరే ఆలోచించి ఖచ్చితంగా ఎప్పుడు చరిత్రలో జరగని కార్యక్రమాలు మన ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. హౌస్ లోపల ఎట్లాగు లేరు వాళ్లు బయట అన్నా హర్షాన్ని వ్యక్తం చేయమనండి రాష్ట్ర ప్రజలు క్షమిస్తారు.

MR.SPEAKER: Question No.93(9371) stands suspended. Question No. 94(9223) is postponed at the request of the Member. Question No.95(9180) is postponed at the request of the Member.

## కోకాపేట్ వద్ద విలువైన భూమిని హుడా వేలం వేయుట

ప్రశ్న నెం.96 (8794)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి(మలక్‌పేట)– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ) రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలోని కోకాపేట వద్ద గల దాదాపు విలువైన 100 ఎకరాల భూమిని హుడా వేలం వేయాలని ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన విధి విధానాలు ఏమిటి?

ఇ) ఆ భూములను వేలం వేయడం ద్వారా ఆశించిన రెవెన్యూ ఎంత?

ఈ) ఆ విధంగా పొందిన మొత్తాన్ని ఖర్చు చేయడానికి ప్రాధాన్యతలు ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ( శ్రీ కోనేరు రంగారావు):**

అ) అవునండీ.

ఆ) ప్రకటనను ఇచ్చి, ఎలక్ట్రానిక్ మీడియాలో విస్తృత ప్రచారం చేసిన తరువాత, పారదర్శకమైన పద్ధతిలో సీల్డు టెండర్లు, ఓపెన్ బిడ్డింగ్ ద్వారా వేలాన్ని నిర్వవించడమయింది.

ఇ) ఆశించిన రెవెన్యూ సుమారు రూ .1200 కోట్లుగా వుంది.

ఈ) ఆ విధంగా వచ్చిన మొత్తాన్ని ఓ.ఆర్.ఆర్. ప్రాజెక్టు, ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ వే లతో పాటు జంటనగరాలు, వాటి చుట్టు ప్రక్కల, ఇతర జిల్లాలలోని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలను సమకూర్చడంపై ఖర్చు చేయడమవుతుంది. అంతేగాక, ప్రభుత్వం కోరిన ప్రకారం వనరుల సమీకరణ కోసం మొత్తాన్ని కూడా జమచేయడమవుతుంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన దాంట్లో ఇప్పుడు 100 ఎకరాలను 4 పాట్లుగా విభజించించినటువంటి మాట వాస్తవం కాదా? వేలం దారులను ఆకట్టుకోవడానికి అట్టి భూములలో రోడ్లు వేసినటువంటి మాట వాస్తవమా? అదే విధంగా ఆ భూముల ద్వారా ఎంత ఆదాయం వచ్చింది? దానిని ఎక్కడ ఖర్చు పెట్టారు? ఏ పద్ధతిని ఖర్చు పెట్టారు? నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా ఖర్చు పెట్టినారా? లేకపోతే ఈ

ప్రభుత్వం ఇచ్చినటువంటి భూములన్నీ ఇష్టానుసారంగా అమ్మి హుడా వృధాగా డబ్బు ఖర్చు పెట్టినారనేది వాస్తవం కాదా? హుడా ద్వారా ఇప్పటివరకు ఈ వేలం వేసిన భూముల ద్వారా వచ్చిన ఆదాయం ఏఏ జిల్లాల్లో హుడా భూములను అమ్మింది ఆ జిల్లాకు తిరిగి ఎంత ఖర్చు పెట్టినారు? ఏ పద్ధతిని ఖర్చు పెట్టినారు? దేనికి ఖర్చు పెట్టినారు, అది కూడా వివరాలు ఇవ్వమని మీ ద్వారా అడుగుతున్నాను. ఎందుకంటే హుడా మంచి ఉద్దేశ్యంతో వెలిసినటువంటి సంస్థ . కాని ఈరోజు వ్యాపారస్థులకు దళారులకు ఒక నిలయంగా మారినటువంటిన దానిని ఎట్లా అరికట్టగల్గుతారని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, 100 ఎకరాలకు నాలుగు ప్లాట్లుగా విభజించడం జరిగింది. ఒక ప్లాటును 25 ఎకరాలుగా 4 ప్లాట్లు చేయడం జరిగింది. 25 ఎకరాలు వేలం పెట్టినప్పుడు రెండు కంపెనీలు టెండర్లు పెట్టడం జరిగింది. అందులో ఒక డిఎల్ఎఫ్ అనేటటువంటి కంపెనీ 10 .2 కోట్ల రూపాయలకు టెండరు పెట్టడం జరిగింది. మరొక కంపెనీ 10.01 కోట్ల రూపాయలకు టెండరు పెట్టడం జరిగింది. మిగతా 75 ఎకరాలకు ఎవరు అప్లయి చేయలేదు. అందుచేత 10.2 కోట్ల రూపాయలకు అప్లయి చేసిన వాళ్లకి ఈ 25 ఎకరాలు భూమి ఇవ్వడం జరిగింది. వారు 10 కోట్లరూపాయలు కట్టి ఆ భూమిని తీసుకోవడం జరిగింది. రెండు ఇన్‌స్టాల్‌మెంట్సులో కట్టాలి. ఈ నెలలో వారు కొంత సొమ్ము కట్టారు. మిగతాది మార్చి నెల 15వ తారీఖు లోపల వారు డబ్బు కట్టే అటువంటి కండిషన్ వుంది.
ఉ.9:40

శ్రీ కోనేరు రంగా రావుః వారు ఆ డబ్బును కట్టేటటువంటి కండిషన్ వుంది. అధ్యక్షా, వారు తప్పకుండా కడుతారు. దానిని వసూలు చేస్తాము. తర్వాత 75 ఎకరాలకు మరల తిరిగి మేము పాట పాడడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ః Yes, Minister గారు.

శ్రీ కోనేరు రంగా రావుః అధ్యక్షా, మొతం రూ. 12 వందల కోట్లు రావాలని అంచనా వేశాము. దానికి పాతిక ఎకరాలకు దాదాపు 10 కోట్ల 2 లక్షల రూపాయలు

మిస్టర్ స్పీకర్ః Yes, శ్రీ మల్‌రెడ్డి రంగా రెడ్డి గారు. What is that you wanted to ask?

శ్రీ మల్‌రెడ్డి రంగా రెడ్డిః సార్, మేము ఏమి అంటున్నామంటే మంత్రి గారు హుడాకు భూమి అమ్మితే వచ్చిన డబ్బు ఎంత? ఏ ఏ జిల్లాలలో ఎంత భూమి అమ్మినారు? అమ్మినటు వంటి డబ్బును ఏ పద్ధతి ద్వారా ఏలాగు ఖర్చు చేశారు? ఖర్చు చేస్తే దాని వివరాలు ఏమి వున్నాయి? మొత్తం భూమి వివరాలు, డబ్బు వివరాలు ఏ పద్దతి ద్వారా ఖర్చు పెట్టారు? మౌలిక సదుపాయాలు ఎక్కడ కల్పించారు? ఆ వివరాలు అన్ని ఇవ్వాలని అధ్యక్షా, తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగా రావుః అధ్యక్షా, శ్రీ మల్‌రెడ్డి రంగా రెడ్డి గారు వేసిన ప్రశ్న ఏమంటే 12 వందల కోట్ల రూపాయలు వస్తున్నది. అది రావాలని మేము అంచనా వేశాము. దానికి గాను వంద ఎకరాలకు, పాతిక ఎకరాలకు మేము వేలము పాట వేయడం జరిగింది. పాతిక ఎకరాలకు ఒకరు వేలం పాట పాడడం జరిగింది.

అది ఈ నెలలో రూ. 10 కోట్లు డిపాజిట్ చేశారు. మిగత డబ్బు ఈ నెలలో , మార్చి నెలలో వారి కండిషన్ పార్మాలిటీ ప్రకారం డిపాజిట్ చేసారు.

శ్రీ మల్‌రెడ్డి రంగా రెడ్డి గారు వేసిన ప్రశ్న అ. రంగా రెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, కోకాపేట్ వద్ద దాదాపుగా 100 ఎకరాల విలువైన భూమిని వేలం వేసేందుకు హుడా ఆలోచిస్తున్న విషయం వాస్తవమేనా?

అ) వాస్తవమే అధ్యక్షా.

ఆ) అయితే, అందుకు సంబంధించిన విధి విధానాలు ఏమిటి?

ఆ) ప్రకటనను ఇచ్చి, ఎలక్ట్రానిక్ మీడియాలో విస్తృత ప్రచారం చేసిన తరువాత, పారదర్శకమైన పద్ధతిలో సీల్డు టెండర్లు, ఓపెన్ బిడ్డింగ్ ద్వారా వేలాన్ని నిర్వహించడమయింది.

ఇ) ఆ భూములను వేలం వేయడం ద్వారా ఆశించిన రెవిన్యూ ఎంత?

ఇ) ఆశించిన రెవిన్యూ సుమారు రూ. 1200 కోట్లుగా వుంది.

ఈ ) ఆ విధంగా పొందిన మొత్తాన్ని ఖర్చు చేయడానికి ప్రాధాన్యతలు ఏమిటి?

ఈ ) ఆ విధంగా వచ్చిన మొత్తాన్ని ఓ.ఆర్.ఆర్., ప్రాజెక్టు, ఎలివేటెడ్ ఎక్స్‌ప్రెస్ వే లతో పాటు జంట నగరాలు, వాటి చుట్టు ప్రక్కల, ఇతర జిల్లాలలోని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలను సమకూర్చడంపై ఖర్చు చేయడమవుతుంది. అంతేగాక, ప్రభుత్వం కోరిన ప్రకారం వనరుల సమీకరణ కోసం మొత్తాన్ని కూడా జమ చేయడమవుతుంది.

ఏ ఏ జిల్లాలలో ఎంత భూమి అమ్మినారు? అమ్మినటు వంటి డబ్బును ఏ పద్ధతి ద్వారా ఏలాగు ఖర్చు చేశారు? ఖర్చు చేస్తే దాని వివరాలు ఏమి వున్నాయి? మొత్తం భూమి వివరాలు, డబ్బు వివరాలు ఏ పద్ధతి ద్వారా ఖర్చు పెట్టారు? మౌలిక సదుపాయాలు ఎక్కడ కల్పించారు? ఆ వివరాలు అన్ని ఇవ్వాలని అధ్యక్షా, తమరి ద్వారా అడిగారు. వారు సపరేట్‌గా ప్రశ్న వేసే గనుక ఆ వివరాలు అన్ని కూడా నేను ఇస్తాను.

MR.SPEAKER: Question No.97(9233) has been postponed at the request of the Member.

## ఖాళీలను భర్తీ చేయుటంలో ఉపాధి కల్పనా కేంద్రాలకు ప్రాధాన్యత

ప్రశ్న నెం.**98 (8875)**

Sri D.Manikya Varaprasada Rao(Tadikonda) - Will the Minister for Labour and Employment be pleased to state:

a) Whether it is a fact that some of the Government Departments are inviting applications directly without consulting Employment Exchanges for filling up of vacancies; and

b) If so, the steps being taken by the Government to give more priority to the Employment Exchanges in filling up of vacancies in the public sector?

**MINISTER FOR LABOUR, EMPLOYMENT, TRAINING & FACTORIES (SRI G.VINOD):**

a) No, Sir.
b) Does not arise.

SRI G. VINOD: The question of giving more priority to the Employment Exchanges in filling up vacanices in the public sector establishments does not arise because the Supreme Court in its judgment delivered in Excise Superintendent, Krishna District vs. K.B.N.Visweswara Rao and others and Civil Appeal Nos.11646,11724/1996 arising out of SLP 85986,85976/1993 dated 22-8-1996 declared that confining direct recruitment to the candidates sponsored by the Employment Exchange only violates the principle of equality of opportunity in the matter of recruitment of posts in Public Services as enshrined in Articles 14 and 16 of the Constitution of India.

The Supreme Court alternatively prescribed that in respect of posts which are outside the purview of UPSC and Staff Selection Commission, it should be mandatory for the requisitioning authority, establishment to intimate the Employment Exchange and the Employment Exchange should sponsor the names of the candidates to requisitioning departments for selection strictly according to the seniority and reservation as per the requisition. In addition, the appropriate departments or undertakings or establishments shall call for the names by publication in the newspapers having wider circulation and also display on the notice boards; an announcement on radio, television and Employment News Bulletins and then consider the cases of all candidates who have applied; and in this, the purpose of the procedure adopted is to ensure fairplay. Equality of opportunity in the mater of employment would be available to all eligible candidates.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు: అధ్యక్షా, ఒకప్పుడు ఉపాధి కల్పనా కేంద్రాలు అంటే నిరుద్యోగులకు, ఆ ఉపాధి కల్పనా కేంద్రాల ద్వారా ఉద్యోగులు వస్తాయనే మంచి ఆశ వుండేది అధ్యక్షా, ఇప్పుడు ఉపాధి కల్పనా కేంద్రాలు ఏమి పని చేస్తున్నట్లు? ఉపాధి కల్పనా కేంద్రాల అధికారులు, నిరుద్యోగులకు ఎలాంటి గైడెన్స్ ఇస్తున్నట్లు? నిరుద్యోగులకు ఎక్కడక్కడ ఖాళీలు వున్నాయి? వారికి ఉపాధి అవకాశాలు ఎక్కడెక్కడ వున్నాయి? ఆ విషయాలు తెలియజేసే అవకాశాలు ఇప్పుడు వున్నాయా? లేవా? అసలు ఉపాధి కల్పనా కేంద్రాలు వున్నట్లు ప్రజలకు తెలుసా? ఉపాధి కల్పనా కేంద్రాలు పని చేస్తున్నాయా? లేవా? లేదా వాటిని క్లోజ్ చేశారా? మా సమస్య ఏమిటంటే ఈ రోజు ప్రయివేటు రంగం విస్తృతంగా వెళ్లుతా వుంది. మరి ఐ.టి., రంగం చాలా విస్తృతంగా అభివృద్ధి అయింది. ఐ.టి., రంగంలో విస్తృతంగా అభివృద్ధి అయితే దానిలో రిజర్వేషన్లు అప్లయ్ చేయడం లేదు. రిజర్వేషన్లు అనేవి దానిలో పట్టించుకోవడం లేదు. వారికి కావలసిన రాయితీలు ప్రభుత్వం ఇస్తోంది. ఐ.టి., సెక్టార్‌కి అధ్యక్షా, నేను ఒక ఎకానిమికల్ పొలిటికల్ వీక్‌లీ అని ఇంటర్ నేషనల్ స్టాండర్డ్ ఒక వీక్‌లీ మ్యాగ్‌జైన్ వాళ్లు హైదరాబాదు, బెంగుళూరులో ఐ.టి., సెక్టార్ మీద ఒక స్టడీ చేశారు. ఐ.టి., సెక్టార్ స్టడీలో ఏమి తేలిందంటే మొత్తం ఎంప్లాయిమెంట్‌లో 70 శాతం మంది అగ్ర వర్ణాలు మాత్రమే ఉద్యోగాలు చేస్తున్నారు. 30 శాతం కేవలం ముస్లీమ్స్, బిసీ.,లు, యస్సీ, యస్టీలు మాత్రమే వుంటున్నారు. మేము చూస్తున్నాము. గ్రామీణ ప్రాంతములో నేను ప్రజా పథం కార్యక్రమానికి ఒక ఊరు వెళ్లాను. మినిష్టర్ గారు గుర్తించుకోవాలండి. ఒక గ్రామంలో వున్న అగ్ర వర్ణాల ప్రదేశమునకు వెళ్లాను. వెళ్లుతే అక్కడ నాకు కాఫీ ఇచ్చి ఏమి చెప్పారంటే యంయల్ఏ గారు మా అబ్బాయి అమెరికాలో వున్నాడు. మొన్ననే ఐ.టి., పాసు అయ్యాడు. అమెరికాలో ఉద్యోగం వచ్చిందని చెప్పారు. అదే ఒక దళిత వాడకు వెళ్లాను. అక్కడ ఒక విద్యార్థి

ఇంజనీరింగ్ చాలా మెరిట్‌లో పాసవడమే కాకుండా గేట్ పాసు అయ్యాడు. అతను నాకు కలిసి యంయల్‌ఏ గారు నా దగ్గర డబ్బు లేక వ్యవసాయ కూలీకి వెళుతున్నానని చెప్పాడు. ఈ పరిస్థితి ఈ రాష్ట్రంలో కొనసాగడం గురించి గౌరవ కార్మిక, ఉపాధికల్పనా శాఖ మ్యాత్రులు ఏమి ఆలోచిస్తున్నారు? ప్రయివేటు రంగంలో జరిగే ఎంప్లాయిమెంట్‌లో ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారు? దానిలో దళిత వర్గాలకు, పేద వర్గాలకు యస్సీ, యస్టీలు, బిసీ.,లు, మైనారిటీ వర్గాలను **represent** చేసే విధంగా ఈ ఎంప్లాయిమెంట్ కేంద్రాలు పని చేస్తాయా? లేదా? లేకపోతే ఎంప్లాయిమెంట్ కేంద్రాలు క్లోజ్ చేసుకుంటున్నారా?

శ్రీ జి. వినోద్‌: గౌరవ సభ్యులు చెప్పిన పాయింట్ నోట్ చేసుకున్నాము సార్.

ఉ.9.50

శ్రీ జి.వినోద్‌: అద్యక్షా, ముఖ్యమంత్రిగారు రాజీవ్ ఉద్యోగశ్రీ అనే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తర్వులు వచ్చాయి. ఆ జి.వో ప్రకారం Under the guidance of the Hon'ble Supreme Court, It is necessary for us to make advertisement in the newspaper. ఏ వేకెన్సీ వచ్చినా వారికి న్యాయం చేకూరాలని దాని గురించి ప్రత్యేంగా ఏ సంస్థలైనా వాళ్లు చేసిన ఎంప్లాయిమెంట్ గురించి అడిగినప్పుడు ప్రతి దానికి We should give equal opportunities .సుప్రీమ్ కోర్టు నుండి డైరెక్షన్ వుంది. కొంతమందికి ఐటి రంగం it is a separate segment. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో సభ్యులు చెప్పినట్లు ఎవరికైనా ఉద్యోగం ఇవ్వకపోతే we will take it up with the proper authorities and see that he gets his job. అందుకే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి విడిగా చెప్పాను. ఈ సమస్య గురించి సుప్రీంకోర్టు నుండి కొన్ని సూచనలు వున్నాయి. రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతి కార్యక్రమాన్ని మేము అడ్వర్టైజ్ చేస్తూ సమానమైన అవకాశాలను కల్పిస్తూ పేపర్ నోటిఫికేషన్ చేసి, ఎవరయితే మెరిట్‌లో వుంటారో వారిని ఇంటర్వ్యూ చేసి వారికి అవకాశము కల్పిస్తాం . సంస్థను మూసివేయాలనే ఉద్దేశ్యం లేదు.

శ్రీ డి.మాణిక్య వరప్రసాద రావు : గౌరవ మంత్రిగారికి నా అభ్యర్థన ఏమిటంటే, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజిలు అనేవి రాజీవ్ ఉద్యోగశ్రీ అనే స్కీమును ముఖ్యమంత్రి చాలా విస్తృతమైన ఆలోచనలతో ప్రకటించారు. నేను నా నియోజక వర్గంలో రాజీవ్ ఉద్యోగశ్రీ ద్వారా ప్రతి మండలంలో ప్రోగ్రామ్స్ కండక్ట్ చేసి, అప్లికేషన్స్ రిసీవ్ చేసుకుని, ఆ అప్లికేషన్స్ అన్ని కూడా ఎంప్లాయిమెంట్ అధికారులతో, జిల్లా యువజన సర్వీసుల అధికారులతో మాట్లాడి, వాళ్ల ఆఫీసుకు నేను వెళ్లి బయోడేటాలను ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పించమని తిరుగుతున్నాను. వాళ్లలో నేను 1 నుంచి 2 శాతం వరకు ఉద్యోగాలు కల్పించగలిగాను. అవుట్ సోర్సింగ్ ద్వారా ప్రస్తుతం ఉద్యోగులను తీసుకోవడం జరుగుతున్నది. అవుట్‌సోర్సింగ్‌లో రిజర్వేషన్ పద్ధతి ఉండదు. చాలా మంది ఎంప్లాయిమెంట్ అధికారులకు అర్థం కావటం లేదు. అందువల్ల జిల్లా ఎంప్లాయిమెంట్ అనేది పేద వర్గాలకు ఉద్యోగాలు కల్పించే సంస్థ. ఈ సంస్థల ద్వారా మేము సమాచారాన్ని తెలుసుకొని, అప్లికేషన్ పెట్టుకోవచ్చు. రాజీవ్ ఉద్యోగశ్రీ కూడా మంచి పథకము. ఈ పథకాల ద్వారా ఉద్యోగాలు వస్తాయి అనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించమని కోరుతున్నాను.

SRI G.VINOD : I would like the Hon'ble Member to know one point. రాజీవ్ ఉద్యోగ శ్రీ లో మేము తీసుకున్న ప్రతి కార్యక్రమము is very very practical and realistic. పదిలక్షలమందికి ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాన్ని రాష్ట్రమంతటా పెద్దఎత్తున అమలు చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఈ విషయమై మీటింగ్స్‌ను నిర్వహించారు. అధికారులతో మాట్లాడాము. ఎక్కడయితే they are not getting it in correct proportions, I assure the Members that వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చేస్తున్నాము. పది లక్షల మందికి ట్రైనింగ్ అంటే రాష్ట్రమంతటా యువతకు మంచి అవకాశం లభిస్తుంది. ఈ స్కీము క్రింద I would like the Member to make a list as to where they are not getting practical training and circulate to us, so that we can ensure that they were given proper training.

## స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపు

ప్రశ్న నెం .99 (9150)

సర్వశ్రీ జి.కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్), సర్వశ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం), సర్వశ్రీ టి.దేవేందర్‌గౌడ్(మేడ్చల్), సర్వశ్రీ సి.హెచ్.రాజేశ్వరరావు(సిరిసిల్ల), సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు(నందిగామ), సర్వశ్రీ డి.నరేంద్రకుమార్(పొన్నూరు), సర్వశ్రీ ఎ.ఎస్.మనోహర్(చిత్తూరు), సర్వశ్రీ ఎస్.శైలజానాథ్(సింగనమల), సర్వశ్రీ చాడ వెంకటరెడ్డి, సర్వశ్రీ జి.దేముడు(చింతపల్లి), సర్వశ్రీ పి.వెంకటరెడ్డి(మునుగోడు), సర్వశ్రీ షేక్ నాజర్‌వలి(విజయవాడ-పడమర), సర్వశ్రీ ఆర్.రవీంద్ర కుమార్(దేవరకొండ), సర్వశ్రీ పి.వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) - గౌరవనీయులైన పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) 73వ, 74వ రాజ్యాంగ సవరణలను పురస్కరించుకొని పంచాయితీరాజ్ సంస్థలకు, మునిసిపలు సంస్థలకు 29 సబ్జెక్టులను బదిలీ చేయడం ద్వారా స్థానిక సంస్థలను పటిష్టపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఆ) స్థానిక సంస్థలకు అధికారాల సంక్రమణ ఎప్పటిలోగా జరుగుతుంది?

ఇ) ఎం.పి.పి.లు., ఎం.పి.టి.సి.లు, జడ్.పి.టి.సి.లు జడ్‌పిపిలు మరిన్ని అధికారాలు ఇవ్వాలని కొరిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఈ) అయితే, ఆ వివరాలేమిటి? ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పంచాయితీ రాజ్ శాఖ మంత్రి (జె.సి దివాకర్ రెడ్డి):**

అ) 73వ, రాజ్యాంగ సవరణ ప్రకారం, 29 సబ్జెక్టులకు గాను, 9 కీలకమైన సబ్జెక్టుల విషయంలో రూ.1349 కోట్ల ప్రమేయమున్న 40 కార్యకలాపాలను బదిలీ చేస్తూ ఇప్పటికే ఉత్తరువులను జారీ చేయడమయింది. అదే విధంగా, 74వ రాజ్యాంగ సవరణలో పొందుపరచిన 18 విధులకు గాను, 13 విధులను మునిసిపలు సంస్థలు ఇప్పటికే నిర్వహిస్తున్నాయి. మునిసిపలు సంస్థలకు 4 విధలను బదిలీ చేస్తూ 20-1-2004 తేదీ గల మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ జి.ఓ.ఎంఎస్.నెం .12 లో ఉత్తరువులు జారీ చేయడమయింది. మిగతా ఒక విధి అంటే "అగ్ని మాపక సేవల " ను ప్రభుత్వం వద్దనే ఉంచుకోవడమయింది.

ఆ) ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసిన తేదీనుండి (అ ) ప్రశ్నలో కోరిన విధంగా పంచాయితీరాజ్ సంస్థలకు సబ్జెక్టుల సంక్రమణ ఇప్పటికే అమలులో ఉంది. పట్టణ స్థానిక సంస్థల విషయంలో 2008, మార్చి నాటికి సబ్జెక్టులను సంక్రమింప చేయడవవుతుంది.

ఇ) అవునండీ.

ఈ ) పరిశీలన కోసం, ఎం.పి.టి.సి.ల అసోసియేషను 39 డిమాండ్లను సమర్పించింది. సవివరమైన చర్చల త రువాత, 15 డిమాండ్లను పరిశీలించడమయింది. 12 డిమాండ్ల విషయంలో ఉత్తరువులు జారీ చేయడమయింది. మిగతా డిమాండ్లు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ జి.కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రభుత్వము రాష్ట్రంలో ప్రతి పథకానికి రాజీవ్‌గాంధీ గారి పేరు పెడుతున్నారు. చాలా సంతోషము. కాని రాజీవ్‌గాంధీ గారిప్రధానమైన ఆశయంతో 73, 74 రాజ్యాంగ సవరణలు చేసి, స్థానిక సంస్థలను పఠిష్టంగా చేయాలి, స్థానిక ప్రభుత్వంలో ప్రజలను భాగస్వాములను చేయాలని వారు చాలా స్పష్టంగా 29 అంశాలను బదిలీ చేయాలని వారు కోరారు. మన రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జన్మభూమి పేరుతో కార్యక్రమాలను కేంద్రీకరించి ఏ విధంగా చేశారో మనకు తెలుసు. అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, రాజశేఖర్ రెడ్డి గారు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు చెప్పినటువంటి మాటలు మీకు గుర్తు చేస్తున్నాను. స్థానిక సంస్థలకు అధికారాలు, గౌరవం ఇవ్వటంలో కాంగ్రెస్‌పార్టీ ముందే ఉంది. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఆ ఫైల్ మీద వెనువెంటనే మొదటి సంతకం చేస్తాను అని శ్రీ రాజశేఖర రెడ్డి స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయ్యింది, మరి ఎందుకు ఈ రోజు వరకు గ్రామపంచాయితీలకు, మున్సిపాలిటీలకు సంబంధించినటువంటి అధికారాలు ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదు? ఈరోజు సంతకం పెట్టడానికి దివాకర్‌రెడ్డి గారికి ఆ ఫైల్ దొరకడం లేదా? లేకపోతే ముఖ్యమంత్రిగారికి ఫైల్ దొరకడం లేదా? ఈ రోజు ఉన్నటువంటి అధికారాలు ఇవ్వడమే కాకుండా, చాలా దురదృష్టకరంగా గ్రామపంచాయితీల వారీగా, మున్సిపాలిటీ వార్డు వారీగా, కౌన్సిలర్ వారీగా పెన్షన్స్, ఇళ్లు ఇవ్వడం కోసం ఇందిరమ్మ కమిటీల పేరు మీద మీరు స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి రాజీవ్‌గాంధీ గారి స్పూర్తి ఎక్కడ ఉంది? రాజీవ్‌గాంధీ గారి స్పూర్తికి విరుద్ధంగా మీరు ఇందిరాగాంధీ గారి పేరు పెట్టారు. ఇంతకంటే అన్యాయం ఎక్కడయినా ఉంటుందా? 73,74 రాజ్యాంగ సవరణలకు విరుద్ధముగా ఇందిరమ్మ గారి పేరు పెట్టి స్థానికసంస్థల అధికారాలకు మీరు పూర్తిగా అడ్డుకట్టలు వేస్తున్నటువంటి పరిస్థితులలో ఏవిధంగా స్థానికసంస్థలను పఠిస్తం చేస్తారని అడుగుతున్నాను. సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీలు కూర్చొని గ్రామ సభ పైట్టి ఇందిరమ్మ కమిటీ వేయాలని ఆదేశించారు. కాని ఎక్కడ అది అమలు జరగడం లేదు. మున్సిపాల్టీ వార్డు ఎన్నికల్లో ఓడిపోయినటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తలను ఇందిరమ్మ కమిటీలలో వేసి, వార్డుకు విజయవంతంగా అధికారాలు ఇస్తున్నామని ఈ ప్రభుత్వం చెప్పటాన్ని రాజకీయ దివాల కోరుతనం అంటారు. ఈ రోజు రాష్ట్రంలో 21,943 సర్పంచులు, 16,138 ఎమ్‌పిటీసీలు, 1096 జెడ్‌సిటీసీలు వున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు, స్థానిక సంస్థలకు సంబంధించి నాలుగు సంవత్సరాలుగా ఏమి చేసింది? ఈ మధ్య పశ్చిమ గోదావరి జిల్లాలో ఎమ్‌పిటీసీలు, జెడ్‌పిటీసీలు ధర్నా చేస్తే పోలీసులు లాఠీ చార్జీ చేసి, మహిళల మెడలలోని మంగళసూత్రాలను సైతం తీసేశారు. వారు దేశద్రోహులు కాదు, టెర్రరిస్టులు కాదు, సంఘవిద్రోహులు కాదు. ప్రజాప్రతినిధులు తమ హక్కుల కోసం 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం హక్కులు కోరుతుంటే, మహిళల మెడలలోని మంగళసూత్రాలు తీయడం ఎంతవరకు సమంజసం? కాబట్టి ప్రభుత్వాన్ని నేను చాలా స్పష్టంగా కోరుతున్నాను. హైదరాబాదుకు, గ్రేటర్ హైదరాబాద్ అని పేరు పెట్టారు.

కాని నగరంలో నీరు లేదు, విద్యుత్ లేదు, ప్లానింగ్ వారి చేతుల్లో లేదు, హాస్టల్స్ లేవు, సాంఘిక సంక్షేమం లేదు. గ్రేటర్ హైదరాబాదుకు ఉన్నటువంటి అధికారాలు ఏమిటి? ప్రభుత్వం ఇప్పటికైనా, ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపల 29 అంశాలను బదలాయించి, సర్క్యులర్‌ను జారీ చేయాలని కోరుతున్నాను.

ఉ.10.00

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, కిషన్ రెడ్డిగారూ వాస్తవంగా ఏమి జరుగుతున్నదో చూడకుండానే ఊరికే ఉపన్యాసం ఇవ్వడం మొదలు పెట్టారు. వాస్తవానికి ఇప్పటికే జి.ఓ.లు ఇష్యూ చేయడమయింది. వారికి ఓపిక ఉంటే, ఆ జి.ఓ. నంబర్లు చదివి వినిపిస్తాను, నోట్ చేసుకోమనండి. లేకపోతే తరువాత అయినా వారికి ఆ కాపీలు పంపిస్తాను.

అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ డిపార్టుమెంట్ జి.ఓ. ఎం.ఎస్. నంబరు 1, తేది 1-1-2008వ తేదీన ఇష్యూ చేసింది. యనిమల్ హజ్బండరీ వారు జి.ఓ. ఎం.ఎస్. నంబరు 106, తేది 31-12-2007, యనిమల్ హజ్బండరీ డెయిరీ డెవలప్‌మెంట్ అండ్ ఫిషరీస్ డిపార్టుమెంటు జి.ఓ. ఎం.ఎస్. నంబరు 105, తేది 31-12-2007, పంచాయితీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ జి.ఓ. ఎం.ఎస్. నంబరు 571, తేది 26-12-2007, పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్, ఆర్‌డబ్ల్యూఎస్ (1) డిపార్టుమెంట్ జి.ఓ. ఎం.ఎస్. నంబరు 569, తేది 22-12-2007, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ జి.ఓ. ఎం.ఎస్. నంబరు 02, తేది 3-1-2008న, అదే విధంగా మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ -- ఈ రకంగా ముఖ్యమైనవి అనుకున్న పది డిపార్టుమెంట్లు జి.ఓ.లను ఇష్యూ చేశాయి. వారికి ఆ కాపీలు పంపించడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు.

అట్లాగే నాకు అర్థం కావడం లేదు అధ్యక్షా ! ప్రతిపక్షంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా ఎం.పి.టి.సి.లకు అధికారాలు బదిలీ చేయండి, బదిలీ చేయండి అంటున్నారు. రాజ్యాంగం ప్రకారం వారికి రావలసిన అధికారాలన్నీ కూడా ఇవ్వడం జరిగింది. నేను ఒక్క మాటను స్పష్టంగా, సూటిగా ప్రతిపక్ష నాయకులదర్నీ అడుగుతున్నాను. ఎం.ఎల్.ఏ.లకు ఉన్న అధికారాలేమిటో నాకు ముందు చెప్పితే, నేను ఆ తర్వాత మిగతా విషయాలు చెపుతాను. ప్రజాప్రతినిధులుగా ఎమ్.ఎల్.ఏ.లుగా ఎన్నికై ఇక్కడకు వచ్చిన తర్వాత, వారు చట్టాలు చేయడం వరకే వారి వంతు తప్ప ఎగ్జిక్యూటివ్ పవర్స్ అనేవి వారికి లేవు. అట్లాగే పంచాయితీరాజ్‌లో సర్పంచ్‌కు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉన్నాయి. ఎం.పి.టి.సి.లకు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉన్నాయి. జిల్లా పరిషత్‌కు ఉన్నాయి. కాని వాటి సభ్యులు మాత్రం, అక్కడ ఉన్నటువంటి విషయాల్ని పరిశీలన చేసి, ఆ జిల్లాలో ఏమేమి చేయాలి, అ ప్రాంతంలో ఏమేమి చేయాలో కేవలం సలహాలు, సూచనల్ని మాత్రమే ఎగ్జిక్యూటివ్స్‌కు ఇచ్చేంత వరకు ఉన్నాయి తప్ప, వారికి ప్రత్యేకంగా పవర్స్ లేవు ఎట్లాగయితే ఎమ్.ఎల్.ఏ.లకు ఎగ్జిక్యూటివ్ పవర్స్ లేవో. కాని వారు కొన్ని కోర్కెలు కోరుతున్నారు. కాని వాటిలో వీలైనంత వరకు తీర్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసిందని మీ ద్వారా వారికి, సభకు తెలియచేస్తున్నాను.

MR. SPEAKER : You have legislative powers but not executive powers అని చెపుతున్నారు.

SRI NOMULA NARSIMAIAH : We have to make the laws but, it is unfortunate that we are not doing so.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, కేంద్ర పంచాయితీరాజ్ మరియు యువజన శాఖల మంత్రి శ్రీ మణిశంకర్ అయ్యర్‌గారు ఇటీవల ఖమ్మం వచ్చినపుడు చెప్పారు అధికారాలు అడుక్కోవడం కాదు లాక్కోండి, మా ప్రభుత్వం కూడా ఆ దిశలో పని చేయడం లేదు, కాబట్టి స్థానిక ప్రజా ప్రతినిధులు పోరాటం చేయండి అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాబట్టి దివాకర్‌రెడ్డిగారిని అడుగుతున్నాను--ఒకసారి గుండె మీద చేయి వేసుకుని, బయట ఒకటి, లోపల ఒకటి కాకుండా, మన : స్ఫూర్తిగా సమాధానం చెప్పమని కోరుతున్నాను. స్థానిక సంస్థలకు మీరు అప్పజెప్పిన అధికారాలు, ఆదేశాలు బదిలీ అయ్యాయా? అవి సక్రమంగా ఇంప్లిమెంటు అవుతున్నాయా? శాసనసభ్యుల అధికారాలేమిటని మంత్రిగారు ప్రశ్నించారు. శాసనసభ్యులు చట్టాలు చేయడమే కాకుండా, ఆ చట్టాలు సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా, వాటి యొక్క లబ్ది ఫలాలు పేద ప్రజలకు, ఇతర ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా చూడవలసిన బాధ్యత కూడా మనందరి మీద ఉంది. స్థానిక సంస్థలకు ప్రధానంగా మూడు కావాలి. 1. Functions 2. Funds 3. Functionaries. అంటే విధులు కావాలి, నిధులు, కావాలి, సిబ్బంది కావాలి. ఈ విషయాల గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి. కాని వాటి గురించి సరిగా ఆలోచన చేయడం లేదు. ఎంతసేపూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ రాజకీయపరమైన నినాదాలివ్వడం రివాజుగా మారిపోయింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట చెపుతున్నారు. వాస్తవానికి స్థానిక సంస్థల్ని శక్తివంతంగా పటిష్టవంతంగా చేయడం కోసం ఆలోచన చేయడం లేదు. అధ్యక్షా, నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను-- మీరు జారీ చేసిన జి.ఓ.లు ఇంప్లిమెంటు అవుతున్నాయా? ఈనాడు స్థానిక సంస్థలకు సంబంధించిన 29 అంశాలకు విరుద్ధంగా ఇందిరమ్మ కమిటీలు ఉన్నాయా లేదా? ఇందిరమ్మ కమిటీల పేర్లతో గ్రామ పంచాయితీల అధికారాల్ని హరించివేస్తున్నారా లేదా? చట్ట విరుద్ధంగా ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలను పెడుతున్నారా లేదా చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, వారు అడుగుతున్నది ఎగ్జిక్యూటివ్ పవర్స్ లేకున్నా, ఎగ్జిక్యూటింగ్ పవర్స్ అన్నా కావాలంటున్నారు. It is his contention.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, చట్ట సభల్లో కూర్చొని చట్టాలు చేయవలసిన వాళ్లు వాళ్లు. వాళ్లు చట్టం చేసి, దాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. కాబట్టి ప్రయివేటు బిల్లు పెట్టి ఏమి చేస్తారో చేయమని చెప్పండి. పాస్ చేయించండి. నాకేమి అభ్యంతరం లేదు. రాజ్యాంగ ప్రకారంగా మండలాధ్యక్షులకు, జిల్లా పరిషత్ ఛైర్మన్లకు, సర్పంచులకు పవర్స్ ఇచ్చాము. కాని వారు గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నారు రాజ్యాంగానికి విరుద్ధంగా. అందులో మేము చేయగల్గింది ఏమీ లేదు. అట్లాగే ఇందిరమ్మ గ్రామాల్లో కూడా మేము నోడల్ వ్యవస్థ పెట్టలేదు. సర్పంచ్ మరియు గ్రామ సభ ఈ రెండూ అన్ని విధుల్ని వారు నిర్వర్తిస్తారు. వారికి తెలియకుండా ఏ కార్యక్రమం జరగడానికి వీల్లేదు. కొంత మందిని సూపర్‌వైజ్

చేయడానికి, సూపర్‌వైజ్ అంటే అది కూడా అక్కడ ఇచ్చిన ఇళ్లను నాణ్యంగా కడుతున్నారా లేదా చూసి, అవసరమైన సలహాల్ని, సూచనల్ని మండలాధ్యక్షులకు, జిల్లా పరిషత్ ఛైర్మన్లకు చేయడానికి మాత్రమే కమిటీలు వేసింది. అధికారుల మీద, కంట్రాక్టర్ల మీద అధికారం చెలాయించడానికి కాదు. సలహా కమిటీలు మాత్రమే వేశాం తప్ప, పరిపాలనకు సంబంధించి వారికి ఎలాంటి హక్కులు లేవు.

MR. SPEAKER : Question No. 9096, Minister for Municipal Administration and Urban Develoment.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, ప్రొటెస్టు చేస్తాము...

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రొటెస్టు చేయడానికి కూడా అవకాశం ఇవ్వరా అధ్యక్షా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : రాజ్యాంగబద్దంగా ఉన్న దానికి కూడా ప్రొటెస్టు చేస్తే ఎట్లా అధ్యక్షా? చేతనైతే అమెండ్‌మెంట్ తీసుకుని వచ్చి, పాస్ చేయించుకోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ప్రభుత్వ చక్కదనం అలా ఉంది. మమ్మల్ని ఏం చేయమంటారు?

అధ్యక్షా, ఇది పూర్తిగా సభను తప్పుదారి పట్టించే విధంగా ఉంది. చట్ట సభలను, ప్రధానంగా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే విధంగా ఈ రోజు ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఇందిరమ్మ కమిటీలు అని చెప్పి ........

మిస్టర్ స్పీకర్ : కిషన్‌రెడ్డిగారూ, you put forward your demands. అయితే మీరు ప్రశ్నలు వేసే సమయంలోనే చాలా వివరంగా మీ డిమాండ్స్ ఏమిటో చెప్పారు. దానికి మినిస్టర్‌గారు సమాధానం ఇచ్చారు. కాబట్టి మళ్లీ ఎలాబరేటివ్‌గా కాకుండా, మీ నిరశన ఏదయితే ఉందో అది మాత్రమే చెప్పి కూర్చోండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, వారు ఎన్నికలో సమయంలో ఇచ్చిన హామీలను గాని, లేకపోతే ఇక్కడ ప్రతిపక్షంలో కూర్చొన్నప్పుడు చెప్పిన మాటలుగాని ఈనాడు అధికారంలోకి వచ్చాక వాటిని ఏ మాత్రం ఇంప్లిమెంట్ చేయనందుకు, రాజీవ్‌గాంధీ తెచ్చిన 73,74 రాజ్యాంగ సవరణల స్ఫూర్తికి వ్యతిరేకంగా, స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయించకుండా, ఇందిరమ్మ పేరుతో రాజీవ్‌గాంధీ స్ఫూర్తికి విరుద్ధంగా, తమకు ఇద్దరు నాయకులు ఆదర్శమని చెప్పుకునే ఈ ప్రభుత్వం, ఒకరికి విరుద్ధంగా ఇంకొకరి పేరు పెట్టి, ఈరోజు పరోక్షంగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధుల అధికారాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నందుకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పునరావాసం కల్పించడం కోసం ఈ ప్రభుత్వం ప్రజల్ని, ప్రతిపక్ష పార్టీల్ని మోసం చేస్తూ అణచివేయడానికి ప్రయత్నిస్తున్న ఈ ప్రభుత్వ వైఖరికి నిరశనగా బి.జె.పి. తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

( శ్రీ జి. కిషన్ రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, దివాకర్‌రెడ్డిగారు ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోడియం దగ్గర వరకు రాకూడదు కాని అక్కడ వరకూ వచ్చేది. మరి ఆయన మంత్రి అయి నాలుగు సంవత్సరాలైంది.

నువ్వు ఇచ్చినవి ఆడ వరకు రాలేదూ. ఎక్కడికక్కడ తట్టుకుని ఉన్నాయి. మీ సెక్రటేరియట్‌లో కాగితాలు *చిక్కుకుని ఉన్నాయి. ఎప్పటిలోగా పంపిస్తారు? వారిని ఒక వివరణ అడేగేదేమిటంటే, ఇందిరమ్మ కమిటీలకు సంబంధించి* వారి సమాధానంలో స్పష్టత రాకపోవడానికి కారణం ఎందుకంటే, వారు చెప్పిన పేర్లను ఇన్‌ఛార్జ్ మినిస్టర్లు వ్రాసి పంపే దయనీయమైన పరిస్థితి ఏర్పడింది. ఎందుకు పంచాయితీ సర్పంచుల మీద, మండలాధ్యక్షుల మీద, జిల్లా పరిషత్ ఛైర్మన్ల మీద మీకు విశ్వాసం లేదా?

ఉ. 10 . 10

మీ ఇన్‌చార్జ్ మంత్రి రాసి పంపాలా ? ఇది ప్రభుత్వానికి సిగ్గు కాదా ? ఇది మీరు అధికారాలు ఇచ్చినట్లా ? రాజ్యాంగేతర శక్తులతో మీరు రాజ్యం నడుపుతున్నారు . అప్పుడు ఎన్ఆర్ ఐలు రాజ్యాంగేతర శక్తులని, మళ్లీ మీకు చాలా కాలం తరువాత అధికారం వచ్చింది ఈ పరిస్థితులలో మీరు మళ్లీ అధికారం తెచ్చుకోరు . రాజ్యాంగేతర శక్తికి ఇస్తే , వాడు " దంచినకాడికి బుక్కిందే కూలి " అన్నట్లు ఉన్నాడు . అది మర్చిపోయారు . మీకేదో తెచ్చి పెడుతున్నాడు అంటే తేవడంలేదు . మీద్వారా వివరణ అడిగేది, ఒక మంత్రిగారు విజయనగరం జిల్లాలో ఒక సర్పంచ్‌ని నీ తోలు వలిచేస్తా నని అంటున్నారు . మావాడేమన్నా ఉడతాసార్, తోలు వలవడానికి ?

MR.SPEAKER :- You are on protest. నిరసన తెలిపి క్లోజ్ చేయండి .

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఈ రకంగా ఉంది మీరు ఇచ్చింది . ప్రతిదానికి అభివృద్ధికి మీరు రాజీవ్‌గాంధీ నామాలు పెడుతున్నారు . వారు ఇచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణకు ఎగనామాలు పెడుతున్నారు . ఎక్కడికక్కడ దేనిపని అదే చేస్తున్నారు . ఇంతకంటే దారుణం మరొకటి లేదు . అని రకాలుగా ఏది వీలుంటే అది, ఎక్కడ వీలుంటే అక్కడ ఎక్కడికక్కడ ఈ అధికారాలకోసం వెంపర్లాడుతున్నారు . వచ్చిన నాలుగు సంవత్సరాలలో పోయి అధికారం అంతా తిన్నారు . ఇంత దారుణమైన పరిస్థితులలో కేరళ, కర్ణాటక, బెంగాల్ ప్రభుత్వాలు చూడండి . మరి మంత్రిగారు అన్నీ చేస్తున్నామని చెబుతున్నారు . మంత్రిగారూ, ఒకసారి మీటింగ్ పెట్టి చెప్పండి . మీ కథంతా తెలిసిపోతుంది . అందుకనే మీరు చేస్తున్న చేష్టలకు, అసెంబ్లీలో చెబుతున్నదానికి సంబంధం లేదు . మీ మంత్రులు, అధికారపార్టీ ఎంఎల్ఏలు, ఎంపిలు స్థానికసంస్థలను హరించి, రగరించుకుని తింటున్న పరిస్థితి ఉంది . ఇది అత్యంత దారుణం, భయంకరమైన పరిస్థితి . అందుకే సిపిఎం పార్టీ దీనిని నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నది .

MR.SPEAKER:- Now, you are converting into a debate.

( సిపిఎం పార్టీ గౌరవసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చూస్తుంటే ఇప్పటికి నాలుగు సంవత్సరాలు గడిచిపోయింది . స్థానిక సంస్థలకు సంబంధించి 29 అంశాలు, 73 రాజ్యాంగ సవరణ ప్రకారం ధారాదత్తం చేయాలి . మునిసిపాలిటీలకు 18 అంశాలు బదిలీ చేయాలి . స్థానిక సంస్థలకు

9 అంశాలు చేశామని అన్నారు. జవాబులో 10 అంశాలు చేశామని అన్నారు. ఇది కాగితాల వరకే పరిమితం అయింది. అమలు మాత్రం కనిపించడంలేదు. రాజీవ్‌గాంధీగారు అక్కడ ఈ సవరణ తీసుకుని వచ్చారు. వారు ఏ స్ఫూర్తితో తెచ్చారో, మరి ఇక్కడ అన్ని పథకాలకు వారిపేరే పెడుతున్నారు. ఇందిరాగాంధీ పేరు, రాజీవ్‌గాంధీ పేరు పెట్టి ఇక్కడ అమలు మాత్రం శూన్యంగా కనిపిస్తుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానికసంస్థలకు అధికారాలు వస్తాయని మేము విశ్వసించాము. నమ్మాము. కానీ అది వమ్మయింది. ఈరోజు స్థానికసంస్థలు నిర్వీర్యం అవుతున్నాయి. నిరాశ, నిస్పృహలలో కొట్టు మిట్టాడుతున్నాయి. నిధులు లేవు. విధులు లేవు. గ్రామాలలో ఒకరకంగా అభివృద్ధి నిలిచి, నిరాశాజనకంగా ఉన్న పరిస్థితి, ఇలాంటి దశలో మంత్రిగారు రు. 1349 కోట్లు కేటాయించామని చెప్పారు. మళ్లీ నియమ నిబంధనల పేరుతో పెత్తనం బదలాయించే పరిస్థితి కనిపిస్తుంది. ఇందిరమ్మ కమిటీల పేరుతో, ముందు గ్రామపంచాయతీలను తీర్మానంచేసి పంపమని అన్నారు. కానీ, ఇన్‌చార్జి మంత్రిపేరుతో గ్రామపంచాయతీలు, ఇన్‌డైరెక్ట్‌గా రాజ్యాంగేతర శక్తిగా పెత్తనంచేసే పద్ధతిలో, కాంగ్రెస్ కార్యకర్తలను ఇందిరమ్మ కమిటీలలో పెట్టుకునే సాంప్రదాయాన్ని కొనసాగించే విధానానికి శ్రీకారం చుట్టడం, గ్రామ పరిపాలనకు వమ్ము కలిగించే పద్ధతులలో ఈ ప్రభుత్వం వ్యవహారం చేస్తున్నది. గ్రామ పరిపాలనకు ఆటంకం కలిగిస్తున్న పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. స్వపరిపాలనకు, సుపరిపాలనకు స్వావలంబనకు తిలోదకాలు ఇచ్చిన పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తుంది అందువలన నామమాత్రంగా కూడా అధికారాలు ఇవ్వకుండా, కేవలం కాగితాల మీద చూపించిన పరిస్థితి ఏర్పడింది. దీనికి సంబంధించి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్‌పిటి, ఛైర్మన్లు, అంతా నిరాశ నిస్పృహలలో ఉన్నారు. ఆవేదనతో ఉన్నారు. ఒక విధానం లేని పరిస్థితిగా ఉంది. దీనికి ప్రభుత్వం ఒక పరిష్కారం చూపకుండా విఫలం అయింది. స్థానిక సంస్థలకు, సాధికారత పద్ధతుల, గత ప్రభుత్వంలో చెప్పినా, ఆ ప్రభుత్వం చేయలేదు, ఈ ప్రభుత్వం కూడా చేయలేదు. ఇలాంటి దశలో, సిపి ఐ పార్టీ వైపు నుండి ఈ ప్రభుత్వం స్థానికసంస్థలకు అధికారాలు ఇవ్వడంలో విఫలం అయిందని తెలియజేస్తున్నాము. ప్రజా ప్రతినిధులకు హక్కు కల్పించడంలో, అధికారాలు ఇవ్వడంలో విఫలం అయినదానికి నిరసనగా సిపి ఐ పార్టీ తరపున సభనుండి వాకౌట్ చేస్తున్నాము.

( సిపి ఐ పార్టీ గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

శ్రీ జె. సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలలో వాస్తవాలు లేవు. గ్రామాలలో ఏ కార్యక్రమం జరగాలన్నా గ్రామసభ, సర్పంచ్‌గారి అధ్యక్షతన జరుగుతున్నాయి. అతి ముఖ్యమైన పెన్షన్లు ఇవ్వాలన్నా కూడా గ్రామసర్పంచ్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతోంది. ఈరోజు 10 డిపార్ట్‌మెంట్స్ వారికి విధులు, నిధులు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో జివో ఇస్యూ చేయడం జరిగింది. జివోల ద్వారా నిధులు కేటాయించాము. కానీ అవి వారికి సరిపోతాయా లేదా అనేది రెండవ విషయం గానీ నిధులు కూడా కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను. సర్పంచ్ ప్రమేయం లేకుండా గ్రామాలలో ఏ కార్యక్రమం కూడా జరగడంలేదు. ఇందిరమ్మ గ్రామాలలో సర్పంచ్‌గారు ఉండరు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమీక్ష చేయలేరనే ఉద్దేశ్యంతో, కొంతమందిని యాడ్ చేశాము తప్ప సర్పంచ్ అధికారాలను హరించడం గానీ, వారి విధులు, నిధుల విషయంలో జోక్యం చేసుకోవడం గానీ జరగలేదని మనవిచేస్తున్నాను. 2008 లో స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి జివో ఇస్యూచేశాము. ఈ బడ్జెట్ సెషన్లో వారికి నిధులు కూడా కేటాయించడం జరుగుతుంది. మేము

ఇచ్చిన నిధులు సక్రమంగా వినియోగించడం కూడా జరుగుతుందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను .

## ఆసుపత్రుల నిర్వహణ నిధులు వినియోగం

ప్రశ్న నెం . 100 (9096)

సర్వశ్రీ/శ్రీమతి ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు), ఆదాల ప్రభాకర రెడ్డి (సర్వేపల్లి), ఎన్ సుబ్రహ్మణ్యం (సూళ్లూరుపేట), మాగుంట పార్వతమ్మ(కావలి), కె . విష్ణువర్ధన్ రెడ్డి(ఆలూరు), ఎం. చంద్రశేఖర రెడ్డి (ఉదయగిరి)- గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. రాష్ట్రంలోని వివిధ మునిసిపల్ కార్పోరేషన్లు, మునిసిపాలిటీలు నడుపుతున్న ఆసుపత్రుల నిర్వహణ కోసం బడ్జెటులో కేటాయిస్తున్న నిధులను సక్రమంగా ఉపయోగించుకోవడం లేదన్న విషయం వాస్తవమేనా ?

ఆ. అయితే, 2004 సంవత్సరంనుండి 2007 సంవత్సరం వరకు నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ నడుపుతున్న ఆసుపత్రుల నిర్వహణ కోసం కేటాయించిన బడ్జెటు మొత్తం ఎంత ?

ఇ. ఇప్పటివరకు ఖర్చుచేసిన నిధుల మొత్తం ఎంత ?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె . రంగారావు)ః**

.

అ. లేదండీ .

ఆ. 2004-05 సంవత్సరం నుండి 2006-07 సంవత్సరం వరకు రు . 62 .10 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది .

ఇ. ఇప్పటివరకు రు . 57 .65 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి ః అధ్యక్షా, తమద్వారా నేను మంత్రిగారిని కోరేది నెల్లూరులో ఎన్ని హాస్పిటల్స్ ఉన్నాయి ? వాటిలో ఎంతమంది డాక్టర్లు పనిచేస్తున్నారు ? వైద్యేతర సిబ్బంది ఎంతమంది పనిచేస్తున్నారు ? ఈ హాస్పిటల్స్‌లో ఏ విధమైన వైద్యం ఇవ్వబడుతోందని నేను మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, రాష్ట్రంలో 35 పెద్ద పట్టణ, స్థానిక సంస్థలలో మన హాస్పిటల్స్ ఉన్నాయి . మొత్తం మునిసిపల్ హాస్పిటల్స్ 91, అందులో యునాని 11, అల్లోపతి 33, హోమియో 9, ఆయుర్వేదం 38 హాస్పిటల్స్‌గా ఉన్నాయి . మెడికల్ ఆఫీసర్ పోస్టులు 106 ఉండగా, ప్రస్తుతం 69

మంది పనిచేస్తున్నారు . శాశ్వత ప్రాతిపదిక పనిచేస్తున్నవారు 60 కాగా, కాంట్రాక్టు బేసిస్ మీద చేస్తున్నవారు 9 మంది . ఖాళీగా 37 పోస్టులు వున్నాయి .

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : నేను నెల్లూరు విషయం అడిగాను . వారు చెప్పలేదు . చెప్పమనండి సార్ .

MR.SPEAKER:- That information will be sent to you.

ఉ.10.20

శ్రీ కోనేరు రంగారాంవు : అధ్యక్షా, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహణలో నడపబడుతున్న ఆసుపత్రులకు 2004 నుంచి 2007 వరకూ రు.62 లక్షల మేరకు నిధులను కేటాయించగా, రు.57.65 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్‌కు నిన్ననే బడ్జెట్ కేటాయించాము, వారికి ఇవ్వడం జరిగింది.

MR.SPEAKER:- Minister Garu you can pass on the information to the Hon'ble Members.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 5 దాకా ఆసుపత్రులు నడపబడుతున్నాయి. వాటిలో ఒక సెంటర్‌లో వున్న యునాని ఆసుపత్రి తప్ప మిగతావి ఏమీ పని చేయడం లేదు. అక్కడ డాక్టర్లు లేరు, సిబ్బంది లేరు. బీడీ కార్మికులు, మహిళలు ఎక్కువ మంది ఆ ప్రాంతాలలో వుంటారు. వారికి యునాని, హోమియో మందులు తీసుకోవడం ఎక్కువగా అలవాటైన విషయం. రెగ్యులర్ పద్ధతిలో కాని, కనీసం టెంపరరీ డాక్టర్లనైనా నియమించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రాంతాలన్నీ కూడా దాదాపు 80 శాతం మంది పేదవారు నివసించే ప్రాంతాలు. అందువల్ల ఆ ఆసుపత్రులకు ఖచ్చితంగా యునాని, అల్లోపతి, ఆయుర్వేదం, హోమియో మందులను ఇవ్వవలసిన అవసరం వుంది. ఆ అవసరాన్ని దృష్టిలో వుంచుకుని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గత 7 సంవత్సరాల నుంచి అక్కడ వున్న పాలక వర్గాలు వీటి మీద సరియైన శ్రద్ధ చూపించకపోవడం వల్ల ఈ పరిస్థితి దాపురించింది. గత 7 సంవత్సరాల నుంచీ డాక్టర్లు లేక అక్కడ చాలా ఇబ్బందిగా వుంది కాబట్టి ఆ 5 సెంటర్లలోనూ పర్మనెంట్ డాక్టర్లను కాని, టెంపరరీ డాక్టర్లను కాని నియమించాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో వారు చెప్పిన ఆసుపత్రులకు బడ్జెట్‌ను కేటాయించడం కూడా జరిగింది, బడ్జెట్ లేకపోవడం సమస్య కానే కాదు. వారు చెప్పినట్లుగా డాక్టర్లు లేరు. మరి డాక్టర్లను డైరక్ట్‌గా తీసుకునేందుకు మాకు అధికారం లేదు. డాక్టర్లను నియమించుకునేందుకు ఫైనాన్స్ వారి అనుమతి కావాలని వారికి తెలుసు. నెల్లూరు చాలా పెద్ద పట్టణం, అక్కడే కాదు, చాలా చోట్ల డాక్టర్లు లేరు. వారు కోరిన కోరిక మేరకు అన్ని చోట్లా డాక్టర్లను నియమించడానికి, వున్న ఇబ్బందులను తొలగించడానికీ ప్రయత్నిస్తున్నాము. యునాని ఆసుపత్రిలో అవసరమంటున్నారు కాబట్టి దాని విషయం గురించి కూడా ఆలోచిస్తాము. సామాన్యంగా పట్టణాలలో యునాని ఆసుపత్రులను కోరుతూ వుంటారు. అందువల్ల ఆ ఆసుపత్రి గురించి చర్యలు తీసుకోడానికి ప్రయత్నిస్తాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్న
## గుంటూరు జిల్లాలో స్పైసెస్ బోర్డును ఏర్పాటు చేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.100-ఎ(9399 బి)

సర్వశ్రీ ఎం. వెంకట రమణ(తిరుపతి), ఎం .రాజశేఖర్ (చిలకలూరిపేట) - గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గుంటూరులో స్పైసెస్ బోర్డును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా ?

(ఆ) అయితే, రైతులకు చేకూరే ప్రయోజనాల వివరాలేమిటి ?

**వ్యవసాయ మరియు ఉద్యానవనాల శాఖా మంత్రి ( శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ):**

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR.SPEAKER :- Would you like to add anything else ?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, స్పైసెస్ బోర్డును అక్కడ ఏర్పాటు చేస్తారా అని అడిగారు, లేదని అన్నాను. కాని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రతింపులు చేసింది. గుంటూరులో ఒక స్పైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. స్పైసెస్ బోర్డు కూడా అందుకు ఒప్పుకున్నది. అక్కడ మిరప ప్రధానమైన పంట. స్పైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేయడానికి వారు అంగీకరించిన తరువాత గుంటూరులో ఎడ్లపాడు మండలంలో వంకాయలపాడు, మైదవోలు అనే ప్రాంతాలలో 124 ఎకరాల భూమిని కేటాయించి, అప్పచెప్పడం జరిగింది. ఇప్పటికే ఆ పార్కును ఏర్పాటు చేయడానికి స్పైసెస్ బోర్డు వారు రు.10 కోట్లను కేటాయించడం జరిగింది.

ఇందులో 16 మంది ప్రైవేటు ఎగుమతిదారులు రు.100 కోట్లు ఖర్చు పెట్టి అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలప్ చేయడానికి తయారయ్యారు. దీనికి పూర్తిగా ఒక మాస్టర్ ప్లాన్ చేయడానికి ఐఎల్ఎన్ఎఫ్ఎస్ అనే ఇన్‌స్టిట్యూషన్‌కు అప్పజెప్పడం జరిగింది. ఇప్పుడు పూర్తిగా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి, ఎగుమతి ప్రమాణాలకు అనుగుణంగా వాల్యూ యాడిషన్ కాని, ప్రాసెసింగ్ కాని ఏర్పాటు చేయాలని ఇందులో ముఖ్యోద్దేశ్యం. అందులో క్వాలిటీ కంట్రోల్‌ను కూడా ఏర్పాటు చేయాలని వారి ఉద్దేశ్యం. ప్రధానంగా స్పైసెస్

పార్క్‌లో ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజెస్, స్టెరిలైజింగ్ ప్లాంట్స్, డ్రైయింగ్ వార్డ్స్, డి-స్టెమింగ్ వార్డ్స్ కూడా వస్తాయి. పాలిథిన్ సోలార్ సైన్స్ సెంటర్, లాజిస్టిక్ సెంటర్, క్వాలిటీ కంట్రోలర్, అగ్రి క్లినిక్, వేర్‌హౌజ్ – ఇటువంటివి అన్నీ కూడా వస్తాయి. రైతులకు అవసరమైన ఫుడ్ కోర్టులు, క్యాంటీన్‌లు, ప్రాథమిక వైద్యం వంటివి ఏర్పాటు చేయాలని సంకల్పించాము.

ప్రత్యేకంగా పసుపుకు స్పైసెస్ బోర్డు అనేది కొచ్చిన్‌లో వుంది. ఇక్కడ మనకు ఒక ప్రత్యేకమైన సంస్థ వుంటే రైతులకు రు.10 ఎక్కువగా ఇవ్వాలని స్పైసెస్ బోర్డు కూడా అడ్వైజ్ చేసింది. గుంటూరులో మిరపకాయలకు చేస్తున్నాము. అదే విధంగా మిరప తరువాత ఈ రాష్ట్రంలో ప్రధానమైన పంట పసుపు. అదీ నిజామాబాదు ప్రాంతంలో ఎక్కువగా వుంది. కాబట్టి అక్కడ ఇటువంటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని, మేము స్పైసెస్ బోర్డును అడుగుతున్నాము. వారు ఒప్పుకోగానే అక్కడ కూడా ఏర్పాటు చేసే అవకాశాన్ని త్వరితగతిన పరిశీలించి చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ ః మిర్చికి ఏ విధంగా చేస్తారో, పసుపుకు కూడా అదే విధంగా ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః దాదాపు 12 లక్షల మెట్రిక్ టన్నుల స్పైసెస్‌ను ఇక్కడ ఉత్పత్తి చేస్తున్నాము. మిరపకాయల తరువాత పసుపు ప్రధానమైనది. ఇప్పటికే ఒక రీసెర్చ్ స్టేషన్ యూనివర్సిటీ ఆద్వర్యంలో నిజామాబాదు జిల్లాలో నిర్వహించబడుతోంది. మాకున్న అనుభవంలో కొన్ని కన్‌సైన్‌మెంట్లలో పెస్టిసైడ్ రెసిడ్యూస్ వున్నాయని రిటర్న్ వచ్చిన సందర్భాలు కూడా వున్నాయి. కొన్ని సందర్భాలలో ఇతర దేశాలకు మన ప్రొడక్ట్స్‌ను పంపించి, అక్కడ ప్రాసెసింగ్ పూర్తయిన తరువాత తిరిగి మన దేశానికి వచ్చిన సంఘటనలు కూడా వున్నాయి. స్పైసెస్ బోర్డు నిపుణులను కలిగి వుంది కాబట్టి వారి సహకారాన్ని మనం కోరుతున్నాము.

ఐసిఎఆర్ వారు ఇప్పటికే ఒప్పుకున్నారు. As I told you earlier ఆర్మూరులో రీసెర్చ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడానికి ఒప్పుకున్నారు. కేవలం టర్మరిక్‌కు సంబంధించి చేయడం జరిగింది. ఇంతకు ముందు చెప్పినట్లుగా గుంటూరులో ఇమ్మీడియట్‌గా పార్క్‌ను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేస్తున్నాము. నిజామాబాదులో టర్మరిక్‌కు సంబంధించిన సంస్థను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తాము.
ఉ.10.30

మిస్టర్ స్పీకర్ః ఆర్మూర్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. దానికిగాను మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఎందుకంటే ఆ ప్రాంతం నుండి నేను వస్తాను కాబట్టి చెబుతున్నాను.

## ప్రకటన
## గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఎకనాలెడ్జ్ చేస్తూ గౌ.గవర్నర్ గారి నుండి వచ్చిన వార్త గురించి

MR SPEAKER: I am to announce to the House that I have received the following communication from Sri Narayan Dutt Tiwari, the Hon'ble Governor dated 21.02.2008;

"Esteemed Speaker K.R. Suresh Reddyji,

Please refer D.O. Letter dated 20.02.2008. I acknowledge the motion of thanks by the Andhra Pradesh Legislative Assembly.

With personal regards,

Yours very sincerely

NARAYAN DUTT TIWARI."

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలలోని వ్యక్తుల, వైద్య సేవా సంస్థల (హింస, ఆస్తి నష్టముల నిరోధము) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI R. CHENGA REDDY (Deputizing the Minister for Medical Education and Health Insurance) Minister for Law & Order Technical Education and I.T. ) : Speaker Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property), Bill, 2008. "

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property), Bill, 2008"

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced

## 2. 2008, జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయ (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI R CHENGA REDDY : Speaker Sir, I beg to move:

“ That leave be granted to introduce the Jawaharlal Nehru Technological University (Amendment), Bill, 2008.”

MR. SPEAKER: Motion moved. The question is :

"That leave be granted to introduce the Jawaharlal Nehru Technological University (Amendment), Bill, 2008. "

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: Now, we will take up Zero Hour.

## జీరో అవర్

శ్రీ కె. లక్ష్మణమూర్తి(నాగూరు): నిన్నకాక మొన్న విజయనగరం జిల్లా పార్వతీపురంలో మూడవ దశ ఇందిరమ్మ ఆదర్శ పంచాయితీ అవగాహన సదస్సు జరిగింది. దానిలో గౌరవ మంత్రి శత్రుచర్ల విజయరామరాజుగారు పాల్గొన్నారు. ఇందాకే మా ఫ్లోర్ లీడర్ స్థానిక సంస్థల నిధుల గూర్చి చర్చలో చెప్పారు. ప్రభుత్వం చెబుతున్నట్లు స్థానిక సంస్థల నిధులు, అధికారాలు అలా ఉంచితే, స్థానిక సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సర్పంచ్‌లు స్థానిక సంస్థల గురించి ప్రశ్నిస్తే వారిని కొట్టి, చంపిస్తామని స్వయానా మంత్రులే హెచ్చరిస్తుంటే ఇక వారికి రక్షణ ఏక్కడుంది అధ్యక్షా. గౌరవ మంత్రిగారు ఈ సభలో గరుగుబిల్లి మండలం సమితి సర్పంచ్ శ్రీ సదానందంపై ఈ వ్యాఖ్యలు చేయడం చాలా దురదృష్టకరం అధ్యక్షా. బాధ్యత గల మంత్రులు ఈ విధంగా హెచ్చరించడం ఇందిరమ్మ రాజ్యం ఎలా అవుతుంది? కావున అధ్యక్షా, చట్టం అందరికీ సమానమైనప్పుడు ఒక సర్పంచ్‌ను కొట్టి చంపిస్తానని హెచ్చరించిన గౌరవ మంత్రిగారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సదరు పేపర్ క్లిప్పింగ్స్ తమకు పంపుతున్నాను.

( పేపర్ క్లిప్పింగ్స్‌ని గౌరవ సభాపతికి పంపించడం జరిగింది )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి పంపిస్తాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్: అధ్యక్షా, ఇది మెడికల్ అండ్ హెల్త్‌కి సంబంధించింది. దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించిన కమ్యూనిటి హెల్త్ సెంటర్ దేవరకొండ ప్రాంతంలో ఉంది. దాదాపు 8 మండలాలకు అంటే దేవరకొండ, దిండి, చందంపేట, నాంపల్లి, మర్రిగూడ, చింతపల్లి మొదలైన ఏడెనిమిది మండలాలకు సంబంధించిన సివిల్ హెల్త్ సెంటర్‌కి సంబంధించిన సమస్య. ఇందులో 50 పడకల ఆసుపత్రి ఉంది. రోజూ ఇక్కడకు వచ్చే అవుట్‌పేషంట్స్ 500 నుండి 600 వరకూ వస్తూ ఉంటారు. ఇది ముఖ్యంగా గిరిజన ప్రాంతం. ఇక్కడికి గిరిజన ప్రాంతాల నుండి, ఎస్.టిలు, లంబాడాలు దూర ప్రాంతాల నుండి వస్తూ ఉంటారు. ఈ మధ్య కాలంలో మహిళలకు సంబంధించి అనేక జబ్బులతో అనేక మంది పేషంట్స్ ఆసుపత్రికి రోజూ దూర ప్రాంతాల నుండి వస్తూ ఉన్నారు. దానితోబాటు ఇన్ పేషంట్స్ ప్రతి రోజూ ఏ ఒక్క రోజు చూసినా 100 మందికి తగ్గరు. అవుట్‌పేషంట్స్ 500 నుండి 600 వరకూ వస్తున్నారు. ఒక మంచం మీదే ఆపరేషన్ అయిన తరువాత ఇద్దరు, ముగ్గురిని పడుకోబెట్టడం, నేల మీద పడుకోబెట్టవలసిన అవసరం వస్తోంది. ప్రధానంగా, దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. గిరిజన ప్రాంతాల నుండి దూరాల నుండి పేషంట్స్ వస్తూ ఉంటారు. హైదరాబాద్‌కి రావాలంటే 120 కి.మీ , నల్గొండకి పోవాలంటే దూరంగా ఉంది. వారంతా ఇబ్బంది పడుతున్నారు. మారుమూల ప్రాంతాల నుండి చందంపేట మండలం నుండి 70 కి.మీ. దూరంలో ఇది ఉంది. గిరిజన ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని 100 పడకల ఆసుపత్రిగా దీనిని మార్చాలని గతంలో ప్రశ్న కూడా వేయడం జరిగింది. దీనికి సంబంధించి ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉంది. ఇంతవరకూ చర్యలు తీసుకోలేదు. గిరిజన ప్రాంతంలో ఉన్న ఈ 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరుతున్నాను. దీనికి సంబంధించి ఒక రిప్రజెంటేషన్‌ని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి పంపిస్తాను.

( రిప్రజెంటేషన్‌ను పంపించడం జరిగింది )

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. సంబంధిత మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గారికి పంపిస్తాను.

**ఉ.10.40**

جناب سید احمد پاشاہ قادری: اسپیکر صاحب! ایم آئی ایم پارٹی کی طرف سے کئی بار حکومت سے نمائندگی کی گئی کہ اردو میڈیم اسکولس میں اساتذہ کے جو تقررات ہو رہے ہیں، اس میں ایس سی، ایس ٹی اور بی سی کے جو محفوظ نشستیں ہیں، ان کو فوری اوسی میں تبدیل کر دیا جائے تا کہ تمام مخلوعہ جائدادیں پر ہوسکیں۔ گورنمنٹ کی طرف سے ایس سی، ایس ٹی، بی سی اور عورتوں کے جو محفوظ نشستیں ہیں، ان کو صرف عورتوں کے کوٹے میں ڈال دیا گیا ہے۔ ایم آئی ایم کہتی ہے کہ اس کو جنرل اوسی میں تبدیل کیا جائے، اور پرانے شہر کے اردو مدارس اس وقت تعلیمی اعتبار سے بہت ہی حکومت کی توجہ کے مستحق ہیں۔ اردو، تلگو، ہندی میڈیم کے اسکولس میں کئی جائدادیں ایسی ہیں جو منظور ہی نہیں ہوئی ہیں۔ اسکول میں ہیڈ ماسٹر کے پوسٹ کی جائدادیں ہیں جو منظور نہیں ہیں۔ اسکول میں اسکول اسسٹنٹ English اور Physical Science کے کئی جائدادیں منظور نہیں ہوئے۔ اسکول میں اسکول اسسٹنٹ اردو مضمون کی جائدادیں منظور نہیں ہیں۔ اسکول میں تلگو پنڈت Grade-II کی جائدادیں منظور نہیں ہیں۔ اسکول میں پی ٹی، Physical Education کی جائدادیں منظور ہی نہیں ہیں۔ اس اعتبار سے آپ غور فرمائیے، اسکول میں، سرکاری مدارس میں تعلیمی معیار کس طرح کا رہے گا۔ پرانے شہر کے کئی مدارس ایسے ہیں، جو سرکاری ہائی اسکول جی او نمبر 125 مورخہ 15-10-2005 کے تحت 279 اسکول اسسٹنٹ انگلش اور 235 اسکول اسسٹنٹ Physical Science کی جائدادیں منظور ہوئی تھیں، لیکن 2005 سے آج تک یہ جائدادیں اسی طریقہ سے ہیں، ان کو پر نہیں کیا گیا، اور دو مضامین کے، SSC کے بچوں کو کافی دشواری ہو رہی ہے۔ ایم آئی ایم پارٹی کا حکومت سے مطالبہ ہے ہے جلد سے جلد پرموشن کی کونسلنگ منعقد کرتے ہوئے ان جائدادوں کو پر کریں تا کہ ان کے ذریعہ سے تعلیم بہتر ہو سکے۔ دوسرے اضلاع میں 2005 میں ہی جائدادوں کو پر کر دیا گیا، لیکن حیدرآباد میں آج تک یہ جائدادیں پر نہیں ہوئیں۔ محکمہ تعلیمات کی جانب سے ہائی اسکول میں جن کی تعداد پانچ ہزار اسکول ہیں، ان میں کمپیوٹر کی تعلیم دی جا رہی ہے، جس میں شہر حیدرآباد کو بھی شامل کرنا چاہئے تھا۔ تعجب اس بات پر ہے کہ اردو میڈیم کے مدارس کو نظر انداز کیا گیا۔ حکومت سے ہماری گزارش ہے کہ فوری احکام جاری کریں اس طور پر کہ اس اسکیم میں کمپیوٹر کی تعلیم ہو اور اردو مدارس کو بھی اس میں شامل کیا جائے، اور میرا مطالبہ ہے کہ دوسرے اردو میڈیم مدارس کو اس فہرست میں شامل کرنا بے حد ضروری ہے۔ آخر میں آپ سے میری گذارش ہے اسپیکر صاحب، کہ دو سال سے ہم آپ کے سامنے درخواست کر رہے ہیں کہ خود اسمبلی کے اسٹاف میں اردو ٹائپسٹ کی ضرورت ہے، وہ فائل آج تک آپ کے پاس نہیں پہنچی، اس کا تقرر نہیں ہوا، آپ توجہ دے کر اردو ٹائپسٹ کے تقرر کا بھی اعلان کریں تو میں سمجھتا ہوں کہ اردو کے ساتھ، اردو کے چاہنے والوں کے ساتھ انصاف ہوگا، اور اس کے لئے ایم آئی ایم پارٹی کا مطالبہ ہے کہ تمام سرکاری محکمہ جات میں اردو کی عمل آوری کے لئے ایک کمیشن قائم کیا جائے تا کہ وہ اردو کی عمل آوری کی نگرانی کرے، اور اردو کو اس کا مستحق مقام دیا جائے۔

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః సర్, గౌరవ సభ్యులు ఖాద్రి గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత డిపార్ట్‌మెంటుకు పంపించటం జరుగుతుంది.

శ్రీ జి.కిషన్ రెడ్డిః  మన రాష్ట్రంలోని వేలాది మంది అంధ వికలాంగులు ఇతర వికలాంగులతో పాటు తమ హక్కుల పరిష్కారం కోసం నిజాం కాలేజి మైదానంలో ఒక బహిరంగ సభ ఏర్పాటు చేసుకొని తమకు న్యాయం చెయ్యవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.  అందుకోసం రెండు మూడు సార్లు తమరిని కూడా కలిసి అర్థించడం జరిగింది. కాని దురదృష్టం వారి  హక్కులకు సంబంధించి ఏఒక్క సమస్య పైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదు.  తాము, శారీరకంగా మానసికంగా వికలాంగులం కాబట్టికష్టపడి పని చేసుకోలేని పరిస్థితి వుంది కనుక తమకు నెలకిచ్చే రెండు వందల రూపాయల పెన్షన్ సరిపోదని దానిని పెంచాలని, అందుకవసరమైన బడ్జెట్ కేటాయించాలని వారు చేస్తున్న డిమాండ్ న్యాయమైనది. వికలాంగుల సమస్యలను పట్టించుకోవడమన్నది మన సమాజం యొక్క బాధ్యత. అట్లాగే వారు చేస్తున్న రెండు, మూడు డిమాండ్ల మీద ప్రభుత్వం స్పాంటేనియస్‌గా , సానుకూలంగా  ముందుకు రావాల్సిన అవసరముంది. పెరిగిపోయిన నేటి ధరలకు అనుగుణంగా వారికిచ్చే పెన్షన్‌ను రు. 1500 లుగా చేయాలన్నది న్యాయమైన డిమాండే.  వారు కొరిన విధంగా రు. 1500 కాకపోయినా ఎంతో కొంత పెంచడానికి చర్యలు తీసుకోవాలి. విద్య, ఉద్యోగాల్లో  వారికి మూడు శాతం రిజర్వేషన్‌కల్పించిన నేటి పరిస్థితుల్లో వారి సంక్షేమం కోసం రు. 300 కోట్లయినా  బడ్జెట్‌లో కేటాయించాలన్న వారి డిమాండు కూడా న్యాయమైనదే. ఎందుకంటే లక్ష కోట్ల రూపాయల మన బడ్జెట్‌లో  వారు కోరుతున్న విధంగా రు. 300కోట్లు వారికి కేటాయించాలన్నది సమంజసమే.అది మన రాష్ట్ర బడ్జెలో మూడు శాతం అవుతుంది.  ఇక వారి వైకల్యాన్ని అధిగమించి ఎన్నో కష్టనష్టాలకోర్చి వారు చదువుకున్నా వారికి  ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో కల్పించాల్సిన మూడు శాతం రిజర్వేషన్ ఎక్కడా ఇంప్లిమెంట్ కావడం లేదు.  అందుకే వారికున్న ఏకైక మార్గం  ఛలో అసెంబ్లీ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా వున్న  వేలాది మంది వికలాంగులు ఒక ప్రదర్శనగా వచ్చి తమరికి, ముఖ్యమంత్రి గారికి మొరపెట్టుకోవడం. కాని ఆ కార్యక్రమాన్ని కూడా అనుమతించకుండా సంబంధిత డిసిపి గారు ఒక ఆర్డర్ ఇచ్చారు.  రేపు వాళ్లు ఇక్కడికి రాకుండా అడ్డుకొనేందుకు జిల్లాలలోని బస్టాండులు, రైల్వేస్టేషన్లను దిగ్బంధనం చేస్తున్నారు.  వారి ప్రదర్శన కొనసాగకుండా వాళ్లమీద దౌర్జన్యం చేస్తున్నారు. ఇది న్యాయం కాదు. ఈ విషయంలో తమరు జోక్యం చేసుకొని వారి సమస్యల విషయంలో ప్రభుత్వం వైపు నుండి సానుకూల స్పందన వచ్చేటట్లుగా మానవతా దృక్పథంతో  తమరి సమక్షంలోనే ఒక సమావేశాన్ని ఏర్పాటు  చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీమతి  ఎన్.రాజ్యలక్ష్మిః అధ్యక్షా, వికలాంగుల  సమస్యల పట్ల ఈ ప్రభుత్వం  చాలా సానుకూలంగా వుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. వారడిగిన డిమాండ్స్ కాని, కోర్కెలు కాని అన్నింటినీ ఈ రోజు ప్రభుత్వం పరిశీలిస్తున్నది. చాలావరకు వారికి న్యాయం చేసేందుకు ఈ ప్రభుత్వం ముందుకొస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్ః  డబ్బులు లేవంటున్నారమ్మా......

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మిః  బడ్జెట్ అలొకేషన్ అనేది ప్రభుత్వానికి సంబంధించిన విషయం. వారికి కావలసిన సౌకర్యాల గురించి మా డిపార్ట్‌మెంటు తరపున పరిశీలించి తగు  చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్‌పల్లి): అధ్యక్షా, రేపు రైల్వే మంత్రి శ్రీ లాలూ ప్రసాద్ యాదవ్ గారు పార్లమెంటులో రైల్వే బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా రైల్వే బడ్జెట్‌లో మన రాష్ట్రానికి రావలసిన వాటా రాలేదు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నిజామాబాద్ జిల్లాల మధ్య రైల్వే లైన్ గురించి అడిగినప్పుడు అది జగిత్యాల వరకు వచ్చింది. జగిత్యాల నుంచి కోరుట్ల, మెట్‌పల్లి, కమ్మరపల్లి,మోర్తాడ్,ఆర్మూర్, నిజామాబాద్ వరకు రైల్వే లైన్ రాలేదు. గతంలో నేను ఎమ్మెల్యేగా రిక్వెస్ట్ చేసినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని ప్రధాని మన్మోహన్ సింగ్ గారిని లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌లో కలిసి రెప్రజెంటేషన్ ఇచ్చారు. కాని ఏ కారణాల చేతనో అది అప్పుడు రాలేదు. అందువల్ల రేపు రాబోయే బడ్జెట్‌లో అయినా అది వచ్చేందుకు వీలుగా ఇప్పుడు అందరం కలిసి ప్రయత్నం చేసి ఒక రెప్రజెంటేషన్ అయినా ఫ్యాక్స్ ద్వారా పంపించేందుకు చర్యలు తీసుకున్నట్లయితే మెట్‌పల్లి రైల్వేలైన్ వస్తుంది. రేపు రాలేదని విచారం వ్యక్తం చేసేకంటే ఇప్పటి నుంచే దాని కోసం ప్రయత్నం చేస్తే బాగుంటుందని నా మనవి. Mr Speaker sir, if you feel convenient, you can also speak to the Railway Minister. ఎందుకంటే అది నా కాన్‌స్టిట్యుయన్సీ, మీ కాన్‌స్టిట్యుయన్సీ రెండూ కలిపి వున్నాయి. జగిత్యాల వరకు వచ్చింది. ఇంకా జగిత్యాల నుంచి మీ జిల్లా వరకు రావాలి. కాబట్టి ఈ రైల్వే లైన్ ఈ బడ్జెట్‌లో అయినా వచ్చేదానికి ప్రయత్నం చేయాలని తమరిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రాములు గారూ, జగిత్యాల నుంచి నిజామాబాద్ వరకు రైల్వే లైన్ వేస్తే, మీరూ మేమూ, అందరం కలిసి ఢిల్లీకి పోవచ్చంటున్నారా?

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో కేంద్రానికి నివేదించడం జరిగింది. Let us hope, this propsal will take place in the tomorrow's budget.

శ్రీఎల్.రాజారావు(పాడేరు): అధ్యక్షా, రోడ్లు, భవనాల శాఖ రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి మైదాన ప్రాంతాలలో ఒక విధంగా, గిరిజన, ఇతర వెనుకబడిన ప్రాంతాలలో ఒక విధంగా వ్యవహరిస్తున్నది. గిరిజన ప్రాంతాలలోని రోడ్ల మరమ్మత్తులను ఐదేళ్లకొకసారి చేపట్టాలన్న పాలసీకి విరుద్ధంగా పది సంవత్సరాలు దాటినా మరమ్మతులు చేపట్టని కారణంగా గిరిజన ప్రాంతాలలో రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు మరమ్మతులకు నోచుకోక తరచుగా ప్రమాదాలకు గురవుతున్నాయి. గత 2005 మరియు 2006వ సంవత్సరంలో వచ్చిన తుఫానుల వల్ల పాడైపోయిన రోడ్ల మరమ్మత్తులు ఇంతవరకు చేపట్టని కారణంగా ఆ రోడ్లన్నీ పాడైపోయి ప్రయాణానికి వీలు లేకుండా అయిపోయాయి. ఉదాహరణకు విశాఖపట్నం జిల్లాలోని చింతపల్లి వద్ద గల సీలేరు దగ్గర మొన్న జరిగిన లారీ ప్రమాదంలో 15, 20 మంది చనిపోగా 35, 40 మంది వరకు గాయాలపాలయ్యారు. అందుచేత గిరిజన ప్రాంతాల రోడ్లను జాతీయ రహదార్లకు అనుసంధానం చేసి గిరిజన ప్రాంతాల రహదార్లను డబుల్ రోడ్లుగా మార్చాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, గిరిజన ప్రాంతాల, మారుమూల ప్రాంతాలకు సంబంధించి నబార్డు, RIFD ల నుంచి ప్రత్యేకంగా నిధులు కేటాయించి రోడ్లను మరమ్మత్తులు చేయించడం జరుగుతున్నది. గౌరవ సభ్యులు అలాంటి ప్రతిపాదన ఏదైనా వున్నట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే తప్పకుండా వాటిని పరిశీలింపచేసి తగు విధంగా మరమ్మత్తులు చేపట్టడం కాని, ఇతర కార్యక్రమాలు చేపట్టడం కాని జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ)ః అధ్యక్షా, 202 నేషనల్ హైవే రోడ్డు హైదరాబాదు నుండి భూపాలపట్నం వరకు వరంగల్ నగరాన్ని నడిబొడ్డున చీల్చుకుంటూ పోతుంది. నగరంలో సిద్ధార్థనగర్ వద్ద ఒక రైల్వే ఓవర్ బ్రిడ్జ్ వుంది. అట్లాగే భద్రకాళి సర్ఫేస్ వద్ద ఒక బ్రిడ్జ్ వుంది. ఈ రెండు బ్రిడ్జ్‌లు న్యారో అయిపోవడం వల్ల ఆ రోడ్డు నేషనల్ హైవే అయినప్పటికీ చిన్న స్కూటర్ యాక్సిడెంట్ అయినా ఆ రోడ్డులో గంటల తరబడి ట్రాఫిక్ జాం అయ్యే పరిస్థితి వున్నది. ఆ రెండు బ్రిడ్జ్‌లు ఒక బాటిల్‌నెక్‌గా వున్నాయి. కాబట్టి తమరి ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే నేషనల్ హైవే వారిపై ఒత్తిడి తెచ్చి రెండు చోట్లా డబుల్ లైన్ వేయించాలి. అట్లాగే వరంగల్ ఏటూరునాగారం రోడ్లో తాడాఖయి నుండి మేడారం వరకు వున్న రోడ్డును రాష్ట్ర ప్రభుత్వం డబుల్ రోడ్డుగా వేయించింది. కాని అక్కడి ప్రాంతంలో వున్న నేషనల్ హైవేరోడ్డు మాత్రం సింగిల్ రోడ్డుగా వున్నది. దానివల్ల బాగా ట్రాఫిక్ జాం అవుతున్నది. గతంలో అక్కడ జాతర జరిగిన సందర్భాలలో ఇక్కడ ట్రాఫిక్ జాంల గురించి చెప్పనక్కర లేదనుకుంటాను. మొన్న జరిగిన జాతర సందర్భంగా కూడా విపరీతమైన ట్రాఫిక్ జాంల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులెదుర్కొన్నారు. కాబట్టి కనీసం వచ్చే మేడారం జాతర నాటికైనా కేంద్రాన్ని ఒప్పించైనా సరే వరంగల్ ఏటూరు నాగారం రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగావేయించటానిక చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డిః అధ్యక్షా, ఎన్‌హెచ్ 202కు సంబంధించి అక్కడ సింగిల్ రోడ్‌ను డబుల్ రోడ్‌గా వేయించాలని కోరారు. వాస్తవంగా దానికి సంబంధించి నిధుల కొరత లేదు. కాని అక్కడ ఫారెస్టుకు సంబంధించి న శాంక్చ్యురీ వుంది. అందువలన పారెస్టు డిపార్ట్‌మెంటు నుండి తగిన అనుమతులు రాకపోవటం వల్ల ఆ పనులు చేపట్టలేకపోయాము. ఫారెస్టు అనుమతుల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఫారెస్టు అనుమతులు రాగానే ఆ పనులు చేపట్టడం జరుగుతుంది. ఇక వరంగల్ నగరంలోని బ్రిడ్జ్‌కు సంబంధించి తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

ఉ.10.50

శ్రీ షేక్ సుబానీ (గుంటూరు-1)ః అధ్యక్షా, మున్సిపాలిటీలలో ఇంటి పన్నును రెండు రూపాయల వడ్డీతో వసూలు చేస్తున్నారు. మున్సిపాలిటీ కాంప్లెక్సులలో మోటారు కార్మికులు, పాత టైర్ల కార్మికులు జీవిస్తు న్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు, మధ్య తరగతి ప్రజల నుంచి రెండు రూపాయల వడ్డీ చొప్పున వసూలు చేస్తున్నారు. ఆ డబ్బు వసూలు చేసే విధానం వల్ల ప్రజలు అవమానాలకు గురై ఆత్మహ త్యలు చేసుకుంటున్న పరిస్థితికి వచ్చారు. వెంటనే ఆ వడ్డీని మాఫీ చేసి కొంత టైము ఇచ్చి ఆ బకాయిలు వసూలు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వడ్డీలను మాఫీ చేసే ప్రభుత్వం, కాబట్టి వాళ్ల వడ్డీలు కూడా మాఫీ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, సంబంధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాం .

డాక్టర్ యస్. శైలజానాథ్ (సింగనమల)ః అధ్యక్షా, మీద్వారా రోడ్లు, భవనాల శాఖా మంత్రిగారికి తెలి యజేస్తున్నాను. ఇది శాసనసభ్యులందరి సమస్య . రాష్ట్ర రాజధాని హైదరాబాదు నగరంలో శాసనసభ్యులు నివశించడానికి మూడు ప్రాంతాలలో నివాస గృహాలున్నాయి. అధ్యక్షా, దయచేసి మీరు కూడా పట్టించుకో వాలి ఈ విషయం గురించి . నేను అన్ని క్వార్టర్స్ తిరిగి చూశాను, నేను చూసిన అన్ని క్వార్టర్స్ కూడా చాలా

అధ్వాన్నమైన పరిస్థితుల్లో వున్నాయి. మేము శాసనసభ్యులమై ఈనాటికి నాలుగు సంవత్సరాలైంది. ఎమ్మెల్యే క్వార్టర్స్ నిర్వహణ సరిగా లేదు. ఉదాహరణకు – ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎంయస్ – 1 బ్లాకులో లిఫ్ట్ చెడిపోయి ఈనాటికి రెండు సంవత్సరాలు అయిపోయింది. అక్కడి డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల మేము ప్రతిరోజూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం . నిన్న నేను ఎర్రమంజిలి కాలనీలో వున్న రుద్రరాజుగారి క్వార్టర్‌కు వెళ్లాను, అక్కడ కూడా చూశాను, పై నుంచి నీళ్లు కారుతున్నాయి అధ్యక్షా . నేను ఏమనుకుంటున్నానంటే – బహుశా ఆర్ అండ్ బి వాళ్లు రాష్ట్రంలో చాలా ఎక్కువ పనులు చేస్తున్నారేమో, అందువల్ల శాసనసభ్యుల నివాస గృహాలు పట్టించుకోవడానికి టైము దొరకడం లేదేమోనని అనుకుంటున్నాను. ఎంత నాశిరకంగా పనులు జరుగుతున్నాయంటే, నేను కొత్తగా ఎమ్మెల్యే అయినపుడు మా రూములో ఫాల్స్ సీలింగ్ వేశారు. గట్టిగా వున్న పాత ఫాల్స్ సీలింగును పీకి ఇంకొక ఫాల్స్ సీలింగ్ వేశారు. ఫ్యాను వేస్తే మూడు, నాలుగు ఫాల్స్ సీలింగ్ షీట్స్ ఎగిరిపోయాయి. అంతేకాదు అధ్యక్షా, ఎండ తగలకుండా వేసే బ్లాక్ షీట్ పనుల్లో కూడా నాణ్యత లేదు. ఇంత అధ్వాన్నమైన పరిస్థితి ఎక్కడ వుండదేమో . బహుశా ఒక్క హాస్టల్/క్వార్టర్‌ను నమ్ముకుంటే ఒక ప్రభుత్వోద్యోగి కంటె ఎక్కువగా లక్షాధికారి, కోటీశ్వరుడు కావచ్చు. ఎంతో బాధతో చెబుతున్నాను అధ్యక్షా . మీద్వారా నేను పలుమార్లు డిపార్టుమెంటుకు నా రూము గురించి గానీ, క్వార్టర్స్ గురించి గానీ చెప్పాను. నిజంగా ఎంత irresponsible గా ..... అధ్యక్షా, నేను ఈ పదాన్ని ఊరకే వాడడం లేదు, కావాలనే వాడుతున్నాను. అంత irresponsible department/office ను నేను ఎక్కడా చూడలేదు. ఆర్ అండ్ బి శాఖా మాత్యులు గట్టి చర్యలు తీసుకోవాలి. అంతేగాదు, పనులు చేయకుండానే ఎక్కువ బిల్లులు అయ్యాయని గతంలో కూడా ఆరోపణలు వచ్చాయి, పేపర్లలో వార్తలు వచ్చాయి. అంతేగాదు ఎల్.ఎఫ్. కు మీరు నాయకులుగా వుంటూ, దానికి సంబంధించి మీరు ఇచ్చిన ఆర్డర్ కూడా అయిపోయింది, ఇప్పటికీ కూడా ఆ రూమును క్లీన్ చేసిన దాఖలాలు లేవు. మంత్రిగారు ఈ విషయాలను పట్టించుకోవాలని కోరుతున్నాను. అక్కడ రిపీటెడ్‌గా కనబడుతున్న సమస్య ........

MR. SPEAKER: MLA Garu, your expression is well taken.

డా. యస్. శైలజానాథ్ : అక్కడ సెక్యూరిటీ ప్రాబ్లం వుంది, ఆ క్వార్టర్స్‌లోకి ఎవరు వస్తున్నారో, ఎవరు పోతున్నారో అర్థం కావడం లేదు, ఎవరినైనా కార్నర్ చేయదలుచుకుంటే అది చాలా ఈజీ . Most unsafe place అన్నది ఏదైనా వుందంటే ఆ క్వార్టర్సేనని చెప్పవచ్చు . కాబట్టి దయచేసి శాసనసభ్యుల నివాస గృహాల నిర్వహణ విషయంపై దృష్టి పెట్టి, minimum needs, minimum security provide చేయాలని మీద్వారా ఆర్ అండ్ బి మంత్రిగారిని కోరుతున్నాను. అధ్యక్షా, మీదయ కూడా మాపట్ల ఉండాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారు చెప్పిన తర్వాత I have a suggestion on that, అది చెబుతాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శాసనసభ్యుల నివాస గృహాల నిర్వహణ గురించి, నాణ్యత పాటించడం లేదనే విషయాలు ఏవయతే చెప్పారో, తప్పకుండా దాని గురించి విచారణ చేసి పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, I have a suggestion on that. మనకు ఎమినిటీస్‌కు సంబంధించి ఒక సబ్‌కమిటి వుంది , Let the matter be referred to that Sub-Committee. They will enquire into all these aspects and come back. Definitely it is a serious issue.

Security aspect also will be taken up. You take up with the Home Minister. Irregularities ఫ్రైతే జరిగాయని చెబుతున్నారో.. Sub-Committee will enquire into them. Minister Garu, Sub-Committee will visit all these areas.

SRI T.JEEVAN REDDY: Please refer it to the Sub-Committee and get it enquired Sir.

ఉ.11.00

## అర్జీ సమర్పణ

SMT.CHRISTINE LAZARUS: Speaker Sir, it is really painful to bring to your notice once again that there has been a lot of harassment meted out to the teacher sisters particularly from the Congregation of Catechist Sisters of St. Ann. Transfers have been made from the schools under G.O.104, dated 30.1.1978, and the sister teachers have already given representations for their implementation. I have met the Secretary concerned, but unfortunately their applications and their appeals have been disregarded.

MR.SPEAKER: Please send it to me. It is only a petition and it will be referred to the Committee, if it comes in the right form.

SMT.CHRISTINE LAZARUS: Sir, my appeal to you is to please see that this harassment is stopped.

(Petition was sent to the Hon'ble Speaker)

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ సాని కోము కాశి రెడ్డి గారి మృతి పట్ల

MR.SPEAKER: 1) "This House places its deep sense of sorrow at the demise of Sri Sani Komu Kasi Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Sani Komu Kasi Reddy was born in 1923 at Nagampalli village, Podili Taluk, Prakasam district.

He represented from Darsi Assembly Constituency, Prakasam District in 1952 and from Podili Assembly Constituency in 1955.

He strived hard to get Krishna water to Prakasam District and fought for Veligonda and Nandikonda Projects.

He strived hard for the welfare of poor people in his Constituency.

Sri Sani Komu Kasi Reddy expired on 3rd January, 2008. He was 84 years old.

**2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీమతి టి. లక్ష్మీ కాంతమ్మ గారి మృతి పట్ల**

2) "This House places on record its deep sense of sorrow at the demise of Smt. T.Lakshmi Kantamma, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Smt. T.Lakshmi Kantamma was born on 1st August, 1924 at Alampur in Mahaboobnagar District.

Smt. T.Lakshmi Kantamma represented from Khammam Assembly Constituency during 1957-62 and Himayatnagar Assembly Constituency during 1978-83. She was elected as Member of Parliament from Khammam Constituency during 1062-77.

She strived hard for the development of her Constituency.

Smt. T.Lakshmi Kantamma expired on 14th January, 2008. She was 83 years old.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కంఠమనేని శ్రీనివాస రావు గారి మృతి పట్ల

3) "This House places on record its deep sense of sorrow at the demise of Sri Kanthamaneni Srinivas Rao, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Kanthamaneni Srinivas Rao was born in 1933.

Sri Kanthamaneni Srinivas Rao represented from Ungutur Assembly Constituency, West Godavari District during the years 1983-85 and 1985-89. He served as Director in several Cooperative Societies.

He strived hard for the development of his Constituency.

Sri Kanthamaneni Srinivas Rao expired on 28th January, 2008. He was 74 years old.

Let us observe two minutes silence in respect of the departed souls.

(The House observed silence nem con for two minutes.)

MR.SPEAKER: Now Tea Break for ten minutes.

(The House adjourned for Tea Break at 11.01 a.m.)

(పది నిమిషాల టీ విరామానంతరం సభ తిరిగి ఉ. 11.15 నిమిషాలకు ప్రారంభమయ్యింది.)
( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మిస్టర్ స్పీకర్ : నోముల నర్సింహయ్య గారు.... మీరు స్టేట్‌మెంట్ ఒకటి అడిగారు, కాబట్టి ముఖ్యమంత్రి గారు స్టేట్ మెంట్ చేస్తానని చెప్పారు.

## వివరణ

## పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఉండవల్లి అరుణ్ కుమార్ 23-2-08న రాజమండ్రి మునిసిపల్ కార్పోరేషన్ సమావేశంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును ప్రస్థావిస్తూ చేసిన వ్యాఖ్యలపై

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి : అధ్యక్షా, పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఉండవల్లి అరుణ్ కుమార్ తేది. 23.02.2008న రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ సమావేశంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వ ప్రకటన.

తేది. 23.02.2008న ఉదయం 11 గంటలకు రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్ బడ్జెట్ సమావేశం ప్రారంభమైంది. మధ్యాహ్నం సుమారు గం. 12.15 నిమిషాల ప్రాంతంలో గౌరవ పార్లమెంటు సభ్యులు శ్రీ ఉండవల్లి అరుణ్‌కుమార్ గారు సమావేశానికి హాజరు అయ్యారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చ జరుగుతుండగా మధ్యాహ్నం 1 గం. సమయంలో 8వ వార్డు కార్పోరేటరు శ్రీ వర్రే శ్రీనివాసరావు ఇందిరమ్మ కోఆర్డినేషన్ మరియు మానిటరింగ్ కమిటీల ఏర్పాటుపై చర్చిస్తూ, అసలు కమిటీ ఏర్పాటు అధికారం ఎవరిది? మేము ఇచ్చిన పేర్లు కాకుండా వేరే పేర్లు ఎందుకు వేశారు? అని ప్రశ్నించారు. తరువాత 50వ డివిజన్ కార్పోరేటర్ శ్రీ బూరా రమేష్ ప్రసాద్ లేచి అసలు వార్డు కమిటీలు ఏర్పాటు చేసే అధికారం ఎవరిది? కమీషనర్‌కు ఆ అధికారం ఎవరిచ్చారు? అంటూ వాదించడం ప్రారంభించారు. అసలు చర్చించవలసిన బడ్జెట్ విషయాన్ని వదిలి, ఇందిరమ్మ వార్డు కమిటీల విషయమై కార్పోరేటర్లు గొడవ చేస్తూ కౌన్సిల్ సమావేశం సక్రమముగా నడవనీయని పరిస్థితులలో, గౌరవ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఉండవల్లి అరుణ్ కుమార్ లేచి కమిటీల ఏర్పాటు ఎవరు చేయాలి అని మున్సిపల్ కమీషనర్‌ని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిషనరే ఏర్పాటు చేయవలసి వున్నది అని చెప్పిన మీదట, అంటే Commissioner has replied to it అని చెప్పిన మీదట గౌరవ పార్లమెంటు సభ్యులు - కార్పోరేటర్లను ఉద్దేశించి "వార్డు కమిటీలు ఏర్పాటు చేసే అధికారం కమిషనర్‌కు ఎక్కడిది అంటే, దానికి మనమేం చేస్తాం, అది మీ దురదృష్టం అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగం ప్రకారం ఆయనకు ఆ అధికారం సంక్రమించింది. ఆ అధికారం ప్రకారమే కమిషనర్ చేశారు. అంతేకాని మీరు గొడవ చేస్తున్నట్లుగా మనకు అధికారం లేదు అని అన్నారు. ఆ విషయంలో గౌరవ పార్లమెంటు సభ్యులు రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్‌ను అవమానిస్తూ గానీ, అగౌరవ పరుస్తూ గానీ వ్యాఖ్యానించలేదు.

ఉ.11.20

"కమీషనర్ అధికారాన్ని ప్రశ్నిస్తున్న కార్పోరేటర్లకు సమాధానంగా - అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ప్రకారమే అధికారులకు అధికారాలు వచ్చాయి. మీ దురదృష్టవశాత్తు ఈ విషయంలో మీకు కాకుండా కమీషనర్‌కే అధికారం ఉంది అని అన్నారు".

కానీ ఆయన వ్యాఖ్యానాలను వక్రీకరిస్తూ 16 వ డివిజన్ కార్పోరేటర్ శ్రీ యార్లగడ్డ శేఖర్ లేచి "అంబేద్కర్ గారు రాజ్యాంగం రాయడం దురదృష్టమా?" అంటూ గౌరవ ఎం.పీ. గారిని ప్రశ్నించారు. దానికి గౌరవ ఎం.పీ. గారు "నేను అన్న మాటల్ని వక్రీకరించొద్దు, నేను కమీషనర్‌కు వచ్చిన అధికారాలు రాజ్యాంగ ప్రకారం వచ్చాయన్నాను గానీ అంబేద్కర్ గారు రాజ్యాంగం వ్రాయడం మన దురదృష్టమని అనలేదు" అని చెప్పి వారి సీట్లో కూర్చున్నారు. అంతటితో ఈ గొడవ సద్దుమణిగి పోగా, అనంతరం సుమారు 40 నిముషాల పాటు గౌరవ ఎం.పీ. గారు వివిధ విషయాలపై కార్పోరేటర్లతో చర్చించి, గం.1.40 ని.ల ప్రాంతంలో లంచ్ బ్రేక్ ఇవ్వడంతో సమావేశం నుండి వెళ్లిపోయారు. ఇదీ జరిగినటువంటి వాస్తవం.

అధ్యక్షా, ఇదంతా స్టేట్‌మెంట్. ఇది నిజంగా ఎట్లా ఉందంటే "రామునితో కపివర్ణుండిట్లనియే" అని రామాయణంలో ఒక మాట ఉంది. అది చదవమని ఒకరికి అవకాశం ఇస్తే వారు "రాముని తోక పివర్ణుండిట్లనియే" అని అన్నారట. ఇది సామెత అనుకోండి, లేదా నానుడి అనుకోండి. సరిగ్గా ఇదే విధమైన పద్ధతిలో ఉండవల్లి అరుణ్ కుమార్ గారు మాట్లాడిన మాటలను వక్రీకరించే ప్రయత్నం జరుగుతోంది. అధ్యక్షా, మొత్తం స్పీచ్‌లో నుండి ఆయన మాట్లాడిన మొత్తం మాటలను పేపరులో వాళ్లు చెప్పలేదు, తాను మాట్లాడిన స్పీచ్‌లో "దురదృష్టం అంబేద్కర్ గారు రాజ్యాంగం రాసారు అనే వరకే హైలైట్ చేసి అంబేద్కర్ రాజ్యాంగం రాయటం దురదృష్టం అన్నట్లుగా చూపించే ప్రయత్నం చేసారు. The context is being totally misquoted. ఈ నెల 23 వ తారీఖు అనగా నిన్న గాక మొన్న జరిగిన విషయం ఏమిటంటే అక్కడ రాజేంద్రప్రసాద్ అనే మున్సిపల్ కమీషనర్ ఉన్నారు. వారు షెడ్యూల్డ్ కులానికి చెందిన మున్సిపల్ కమీషనర్. రాజమండ్రి మున్సిపల్ కార్పోరేషన్‌లో తెలుగుదేశం పార్టీకి మెజారిటీ ఉంది. అక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీకి చెందిన కార్పోరేటర్లు, అక్కడ మున్సిపల్ కమీషనర్‌గా విధుల్లో చేరిన రాజేంద్రప్రసాద్‌ను గడచిన ఆరు మాసముల నుంచి అదే పనిగా పనిగట్టుకొని ఆయన్ను చాలా రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారు. They are literally, virtually harassing the Dalit Municipal Commissioner.

అధ్యక్షా, మొన్న సమావేశంలో కూడా ఆ మున్సిపల్ కమీషనర్‌ను బాగా కార్నర్ చేసి మూకుమ్మడిగా దాడి చేసి ఏదో విధంగా ఇబ్బంది పెట్టి ఆయన్ను మాటలతో బాగా తీవ్రంగా విమర్శిస్తూ తనను ఏదో విధంగా లొంగదీసు కోవాలనే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు. అసలు సమస్య ఏమిటంటే ఆ మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ థర్డ్ ఫేజ్‌కు సంబంధించి వార్డు కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ వార్డు కమిటీలు ఎవరు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వం ఉత్తర్వుల ద్వారా ఇచ్చింది. ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా ఇచ్చిన మేరకు కమీషనర్ ఈ వార్డు కమిటీలను సెలక్ట్ చేసి అవి కలెక్టర్‌కు పంపి చివరకు దీన్ని అప్రూవ్ చేసే అధికారం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారికి ఉంటుంది. నాకు తెలిసినంత వరకు ఈ వార్డు కమిటీలల్లో ఆ డివిజన్‌కు సంబంధించిన కార్పోరేటర్ అధ్యక్షుడిగా ఉంటారు. మరొక నలుగురు మెంబర్లు అందులో సభ్యులుగా ఉంటారు. ఆ నలుగురు మెంబర్లు కూడా సెల్ఫ్‌హెల్ప్ గ్రూపునకు చెందిన వారు, రాజీవ్ యువశక్తికి సంబంధించిన వారు,

లేదా సంఘంతో, సమాజంతో బాగా సంబంధం ఉండి, సమాజం అంటే స్పూర్తి ఉన్న వారు, దళితులు ఇటువంటి వారందరూ 4గురు, 5గురు మెంబర్లుగా ఉంటారు.

(అంతరాయం)

అధ్యక్షా, "ఇందిరమ్మ" మొదటి విడత, రెండవ విడత కమిటీలు పూర్తయినాయి. "ఇందిరమ్మ" మూడవ విడత కమిటీలు ఏర్పాటు చేసే విషయంలో అక్కడ వారు (తెలుగుదేశం పార్టీ కార్పోరేటర్లు) చేసిన ఎలిగేషన్ ప్రకారం మొదటి రెండు విడతల్లో ఎక్కువగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వార్డులన్నీ సెలెక్ట్ అయిపోయినాయి, మూడవ విడత "ఇందిరమ్మ" లో ఎక్కువగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వార్డులు వచ్చాయని నేను విన్నాను. వాళ్లు అన్నది ఏమిటంటే మా వార్డులలో మేము ఎంపికైన వార్డులలో మాతో పోటీ చేసి ఓడిపోయిన వాళ్లను లేదా మాకు వ్యతిరేకంగా పనిచేసిన వాళ్లను మీరు ఏ విధంగా కమిటీ మెంబర్లుగా వేస్తారు అనేది వాళ్లకు అబ్‌జెక్షన్. అధ్యక్షా, దానికి కమీషనర్ ఏమి చేస్తాడు? తన దృష్టికి వచ్చిన వాళ్లల్లో ఆ వార్డుకు సంబంధించిన సమాజం అంటే కొంత స్పృహ ఉన్న వాళ్లను, స్పూర్తి ఉన్న వాళ్లను "ఇందిరక్రాంతి" పథంలో పనిచేస్తున్న డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన మెంబర్లను లేక రాజీవ్ యువశక్తికి సంబంధించిన సభ్యులను, దళితులను ఇటువంటి వాళ్లను తనకు మంచిది అని అనుకొన్న వాళ్లను నియమించే అధికారం కమీషనర్‌కు ఉంటుంది. ఒక కమీషనర్‌గా తన అధికారాన్ని ఉపయోగించి తనకున్న ఆలోచన, అవగాహనను వాడి తనకున్న సమాచారం ప్రకారం తాను నలుగుర్నో, అయిదుగుర్నో సెలక్ట్ చేయవలసిన బాధ్యత కమీషనర్ పైన ప్రభుత్వం అప్పజెప్పింది. ప్రభుత్వం ఆ విధంగా చెప్పిన బాధ్యతను కమీషనర్ నిర్వహించాడే గానీ తన వద్ద లేని అధికారాలను తాను దాఖలు చేసుకోలేదు. మొదటి స్టేజీలో చేయవలసిన పనిని తాను చేస్తున్నాడు. తరువాత కలెక్టర్ ద్వారా డిస్ట్రిక్ట్ ఇన్‌ఛార్జ్ మంత్రి దగ్గరకు పోతే, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారు సెలక్ట్ చేస్తారు. కార్పోరేటర్లు ఎక్కడ అబ్‌జెక్షన్ చేస్తున్నారు అంటే తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వారిని కమిటీలో ఎలా నియమిస్తున్నారనేది వారి అబ్‌జెక్షనట. దానికి ఎవరూ చేయగలిగింది ఏమీ లేదు.

రాజ్యాంగ పరంగా ప్రభుత్వానికి అధికారాలు వచ్చాయి. ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు తనకు వచ్చిన అధికారాలను ఉపయోగించుకొని కమీషనర్ ఈ పని చేసారు. ఈ సంఘటన మధ్యాహ్నం గం.1.00 ని.లు లేదా గం.1.15 ని.ల ప్రాంతంలో జరిగింది. దాని తరువాత కూడా మీటింగ్ కొనసాగింది. శ్రీ యార్లగడ్డ శేఖర్ లేచి క్లారిఫికేషన్ కావాలని అన్న తరువాత ఎం.పీ. గారు క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. తరువాత మిగతా విషయాల మీద 40 నిముషాల పాటు చర్చ జరిగింది, సమస్య రానే రాలేదు. మధ్యాహ్నం గం.1.30 ని.లు, గం.1.40 ని.ల ప్రాంతంలో బ్రేక్ వచ్చింది. అప్పుడు కూడా సమస్య రాలేదు. రాత్రి గం.8.00 ని.ల వరకూ కూడా ఎవరూ ఈ విషయాన్ని పట్టించుకోలేదు. దీన్ని ఒక సమస్యగా చిత్రీకరించడానికి ఎవరూ ప్రయత్నం చేయలేదు. రాత్రి గం.8.00 ని.ల తరువాత ఒక కుట్ర జరిగింది.

ఉ. 11.30

తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా వున్న రెండు పత్రికలకు సంబంధించిన ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా వున్న మరొక న్యూస్ ఛానెల్, ఈ టీవీ అనే న్యూస్ ఛానెల్ వీళ్లందరూ కూడా కలిసి ఒక కుట్రపన్ని, ఏదోఒకవిధంగా కాంగ్రెసు పార్టీకి సంబంధించిన ఒక ప్రధానమైన పార్లమెంటు సభ్యుడిని, అదే కాకుండా అన్నింటికన్నా ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఈనాడు రామోజీరావు గారు విపరీతమైన ఫైనాన్షియల్ ఇర్రెగ్యులారిటీలకు, అంటే దాదాపు రు. 3,000 కోట్లకు సంబంధించిన ఫైనాన్షియల్ ఇర్రెగ్యులారిటీలకు పాల్పడితే దీన్ని పూర్తిగా బయటపెట్టింది అరుణ్ కుమార్ గారే.

ఏదోఒకవిధంగా, ఈ అరుణ్ కుమార్‌ను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఈ నెల 23 వ తేదీన మధ్యాహ్నం ఒకటి, ఒకటిన్నర గంటల ప్రాంతంలో జరిగిన ఇష్యూను రకరకాలుగా డిస్ట్రాక్ట్ చేసి, ఏదోఒకవిధంగా ఆయన ఇమేజ్, తద్వారా కాంగ్రెసు పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీయాలని చేసిన ప్రయత్నం తప్ప, మరొకటి కాదనే విషయాన్ని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, అరుణ్ కుమార్ గారి గురించి ప్రత్యేకంగా నేను చెప్పాలంటే, వారి సమీప బంధువు అంటే సొంత మేనత్త కుమార్తై ఒకమ్మాయి మాలిని అని, ఒక షెడ్యూల్డ్ కులానికి చెందిన వై. బాబూ రావు అనే అబ్బాయిని పెళ్లి చేసుకున్నది. ఇది కులాంతర వివాహమైతే, అరుణ్ కుమార్ వాళ్లు బ్రాహ్మణ కులానికి సంబంధించిన వారు, అగ్రవర్ణాలకు సంబంధించిన వారు. కులాంతర వివాహం చేసుకున్న వీళ్ల మేనకోడలును, దాదాపు కుటుంబంలోని వారందరూ దూరంగా వుంచితే, అరుణ్ కుమార్ గారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని, ఆ అబ్బాయికి, ఆ అబ్బాయిని పెళ్లి చేసుకున్న తన మేనకోడలుకు, ఇద్దరికీ అన్ని రకాలుగా సహాయపడి, పూర్తిగా మళ్లీ వాళ్లను నిలబెట్టి, మళ్లీ ఆ కుటుంబాలన్నీ కూడా కలిసి వుండే ప్రయత్నం కేవలం తనవల్లే జరిగింది. ఇది ఇవాళ జరిగింది కాదు, కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన విషయం. ఇవన్నీ కూడా ఎందుకు చెబుతున్నానంటే, అరుణ్ కుమార్ గారు అగ్రవర్ణాలకు చెందిన వారు అయినప్పటికీ కూడా, పూర్తిగా నూటికి నూరు పాళ్లు సాంఘిక స్పృహ, స్ఫూర్తి వున్న వారు. ఆయన ఇంతకుముందు గడిచిన కొన్ని సంవత్సరాలలో రాజకీయాలలో వున్నప్పటికీ కూడా చాలా రకాలుగా, చాలా చోట్ల మాట్లాడినప్పుడు, అంబేద్కర్ గారిని గురించి ఎంత రెవరెన్స్‌తో మాట్లాడినారనే విషయం, ఇవాల్టికి కూడా కావాలంటే బోలెడంత సీరియళ్లు కూడా నేను ప్రజెంట్ చేయగలుగుతాను ఈ హౌస్‌కు, అందులో ఏవిధమైన ఇబ్బంది లేదు. **He has been a known good orator, good speaker**, సాంఘిక స్పృహవున్న వారు, అన్ని రకాలుగాను మనుషులంటే ఏమిటి, మానవత్వం అంటే ఏమిటి, అదే కాకుండా దళితులను ఉద్ధరించే విషయంలో రాజ్యాంగ నిర్మాత శ్రీ అంబేద్కర్ గారికి ఏవిధంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపు భారతదేశంలో వుంది అనే విషయాన్ని, భారతదేశానికి సంబంధించిన చాలా గొప్ప జాతీయ నాయకులలో అంబేద్కర్ గారు ఒకరని చెప్పి చాలా సార్లు తాను చాలా మీటింగ్‌ల్లోను, బహిరంగ ప్రదేశాలల్లోనూ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, మరీ ముఖ్యంగా ఒక్క అరుణ్ కుమార్ మటుకే కాదు, ఇక్కడ ఈ హౌస్‌లో వున్న కాంగ్రెసు పార్టీకి సంబంధించిన ప్రతి ఒక్కరికీ కూడా, ఈ హౌస్‌లో లేని కాంగ్రెసు పార్టీకి సంబంధించిన ప్రతిఒక్కరికీ కూడా అంబేద్కర్ గారు అంటే అత్యంత గౌరవ భావం వుంది అనే విషయాన్ని సవినయంగా మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు )

ఎందుకంటే మేము కాంగ్రెసు పార్టీలోకి వచ్చినప్పటి నుంచీ కూడా ఆవిధమైన గౌరవ భావం వారిపై చూపించేట్లుగా మాకు ట్రైనింగ్‌లు ఇవ్వబడ్డాయి, మాకు శిక్షణలు ఇవ్వబడ్డాయి, ఆ విధంగా పెరిగాము. మా శిక్షణా తరగతులలో కానివ్వండి, మేము నేర్చుకున్న విషయాలలో కానివ్వండి, చిన్నప్పుడు ఎప్పుడో స్కూళ్లలో సోషల్ సైన్సెస్‌లో చదివి వుంటామేమో, కానీ కాంగ్రెసు పార్టీలోకి వచ్చిన తరువాత అంబేద్కర్ గారిని గురించి గాని, లేకపోతే సోషల్ కాన్షియస్‌నెస్‌ను గురించి గాని, సంఘంలో అట్టడుగున్న ఉన్న వారిని ఉద్ధరించవలసిన బాధ్యతను కాంగ్రెసు పార్టీ కార్యకర్తలుగా మేము ఏవిధంగా నిర్వహించాలన్న విషయంలో గాని కాంగ్రెసు పార్టీకి సంబంధించిన ఏ ఒక్కరూ, ఏ ఒక్కచోట కూడా తప్పు చేయలేదు అనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, మేము ఇక్కడ ఒకటి చెప్పాలి. అంబేద్కర్ గారు పూజ్యులు, జాతిపిత మహాత్మా గాంధీ గారికి అత్యంత సన్నిహితులు. జవహర్‌లాల్ నెహ్రూ గారికి కూడా అత్యంత సన్నిహితులు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు, అంబేద్కర్ గారికి వున్న ప్రత్యేకమైన సామాజిక స్పృహ, వారికి వున్న ఇంటెలెక్చువాలిటీ, వారికి వున్న

ఆలోచనా విధానాన్ని చూసి, వారిని ప్రత్యేకంగా రాజ్యాంగాన్ని రచించడానికి, రాజ్యాంగాన్ని నిర్వచించడానికి నియమించింది కాంగ్రెసు ప్రభుత్వమని సవినయంగా మనవి చేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

జవహర్‌లాల్ నెహ్రూ గారికి అత్యంత ఆధారపాత్రుడిగా వుండి, తాను పూర్తి స్థాయిలో విశ్వాసపాత్రుడిగా వుండి, ఒక మంచి సామాజిక స్పృహ వున్న వాడిగా గుర్తించి ఆయనను అంత గొప్ప పనికి నియమించడం జరిగింది. అటువంటి అంబేద్కర్ గారి పైన కాంగ్రెసు పార్టీకి సంబంధించిన ఏ ఒక్కరికైనా తక్కువ భావం పొరపాటున, కలలో కూడా వుండదనే విషయాన్ని సవినయంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఏదోఒకవిధంగా ఎక్కడ ఒక్క చిన్న అవకాశం వచ్చినా కూడా ప్రతిదీ రాజకీయం చేస్తున్న విషయం తెలుగుదేశం పార్టీకి అలవాటు, ఆనవాయితీ అయిపోయింది. మరీ ముఖ్యంగా ఈ మధ్యకాలంలో అరుణ్ కుమార్ అంటే తెలుగుదేశం పార్టీకి ఈనాటికీ కూడా విపరీతమైన కోపం వుంది . నేను చాలాసార్లు అంటుంటానేఈ హౌస్‌లో, వారు, వారికి సంబంధించిన ఆ రెండు పత్రికలు అని. ఆ రెండు పత్రికల వారికి ఎంత బాధ అంటే, ఇంత చిన్న అవకాశం దొరికినా కూడా వీళ్లను ఏదోవిధంగా ఇబ్బంది పెట్టాలనే ప్రయత్నం. ఇందులో భాగమే ఇది. కేవలం రాజకీయం చేస్తున్న సమస్య. మామూలుగా మా అరుణ్ కుమార్ గారు మంచి వాక్చాతుర్యం వున్నవారు. I know him personally for the past 20 to 25 years. దాదాపు 1980 వ సంవత్సరం నుంచి నాకు తెలుసు. అంటే 1978,1979 ఆ ప్రాంతాల నుంచి నాకు తెలుసు. గడిచిన 26, 28 సంవత్సరాలుగా నాకు తెలిసినప్పటి నుంచి కూడా, ఒక్క రోజు, ఒక్క పొల్లు మాట ఏ ఒక్కరినీ కూడా అన్న విషయం లేదు. అంత నిగర్వి, అంత సచ్చీలుడు, I can vouch for him. మామూలుగా అయితే మంచి చమత్కారిగా బాగా మాటలు మాట్లాడతాడు. బాగా వాక్చాతుర్యం, వాక్శుద్ధి వున్నవాడు. ఒకసారి, I think 1980 వ సంవత్సరంలో అనుకుంటాను. నేను పిసిసి అధ్యక్షునిగా వుండగా, శ్రీ రాజీవ్ గాంధీ గారు ప్రధానమంత్రిగా వుండగా, అంటే అప్పుడు రాజీవ్ గాంధీ గారు ప్రధానమంత్రిగానో, లేకపోతే ఏఐసిసి జనరల్ సెక్రటరీగా వుండగానో అనుకుంటాను, ఒకసారి ఎన్నికల్లో తిరుగుతూ తిరుగుతూ నేను, ఆయన కలిసి క్యాంపెయిన్‌కు పోతూ, రాజమండ్రికి పోయేసరికి నా గొంతు పూర్తిగా బొంగురు పోయింది. తరువాత రాజమండ్రిలో మాట్లాడవలసిన అవసరం వచ్చింది. ఆయన మాట్లాడటం, నేను ట్రాన్స్‌లేట్ చేయడం జరుగుతోంది. అది 1984 వ సంవత్సరంలో. నేను ట్రాన్స్‌లేట్ చేసే పరిస్థితి లేకుండా వున్నప్పుడు, రాజీవ్ గాంధీ గారు అప్పుడు నాకు హాల్స్ టాబ్లెట్లు ఇచ్చారు. హాల్స్ టాబ్లెట్లు వేసుకొని ప్రయత్నం చేయమని చెప్పి ఇచ్చారు, అయినా నా గొంతు బాగుకాలేదు. అప్పుడు అందుబాటులో వున్న అరుణ్ కుమార్‌ను పిలిచి ట్రాన్స్‌లేషన్ అప్పజెప్పాము. ఆ రోజు నుంచి అరుణ్ కుమార్ తప్ప ట్రాన్స్‌లేషన్ ఏ ఒక్కరు చేసినా కూడా అంత నచ్చేది కాదు. ఇవాళ, సోనియా గాంధీ గారికి కూడా, ఎప్పుడు వారు ఈ రాష్ట్రానికి వచ్చినా కూడా ట్రాన్స్‌లేటర్ కావాలంటే, అరుణ్ కుమార్‌ను తప్ప మరొక ట్రాన్స్‌లేటర్‌ను ఉపయోగించుకునే ఆలోచన కూడా చెయ్యం మేము. అంత మంచి వాక్శుద్ధి, వాక్చాతుర్యం వున్న వారు. అటువంటి అరుణ్ కుమార్, ఆల్‌రెడీ దీనికి సంబంధించిన క్లారిఫికేషన్ కూడా ఇచ్చారు.

ఉ. 11.40

క్లారిఫికేషన్‌లో ఏమన్నారంటే ఆంధ్రభూమిలో కోట్ చేసింది చదువుతున్నాను: " చిక్కులు తెచ్చిన ఉండవల్లి చమత్కారం" – 'రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ అంటే తనకు, తన పార్టీకి అపారమైన గౌరవమని తానెప్పుడు అంబేద్కర్‌ను తక్కువ చేసి మాట్లాడలేదని రాజమండ్రి ఎమ్.పి . శ్రీ ఉండవల్లి

అరుణ్‌కుమార్ చెప్పారు. శనివారం రాజమండ్రి నగర పాలక సంస్థ ఇందిరమ్మ మానిటరింగ్ కమిటీలో నియామకాలు జరిపే అధికారాన్ని కమీషనర్‌కు ఎవరిచ్చారంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుడు వర్రే శ్రీనివాసరావు గట్టిగా అరుస్తున్నప్పుడు, దురదృష్టం అంబేద్కర్ రాజ్యాంగం వల్లే చట్టాలు వచ్చాయి, చట్టాలకనుగుణంగానే జి.వోలు వచ్చాయి. దాని ప్రకారమే అధికారులు నడుచుకొంటారు' అని అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలకు కొంతమంది విపరీతార్థాలు తీయడం దురదృష్టమన్నారు. దురదృష్టమని తాను ఉపయోగించిన సందర్భానికి అంబేద్కర్ వంటి మహనీయుడు రాజ్యాంగాన్ని వ్రాయటం దురదృష్టం కాదన్నారు. తాను ఉపయోగించిన దురదృష్టమనేటువంటి పదాన్ని అలా పెడర్థాలు తీయడం సరి కాదన్నారు. అంబేద్కర్ పట్ల తమతో సమానంగా ఎవరికైనా గౌరవం ఉండవచ్చు గానీ, తమకంటే ఎక్కువ గౌరవం మరెవరికీ లేదన్నారు. ఇంతకు ముందు అనేక సందర్భాలలో అంబేద్కర్ గురించి తానేమన్నారో సి.డిలు చూడవచ్చన్నారు. ఈ విధంగా తాను క్లారిఫికేషన్ ఇచ్చి ఏ ఒక్కరి మనసైనా, ఏ కొంచెమైనా నొప్పించి ఉంటే నేను క్షంతవ్యుడను అని చెప్పిన తరువాత కూడా **he has already made himself very clear** దానిని ఈ విధంగా రాజకీయం చెయ్యడం తెలుగుదేశం పార్టీకే చెల్లింది. ఏ భాషలో ఐనా వాచ్యార్థము, వ్యంగ్యార్థము అనేటువంటివి రెండు ఉంటాయి. కార్పొరేటర్‌పై వ్యంగ్యంగా మాట్లాడారు గానీ, డా. అంబేద్కర్‌పైన కాదు. ఎమ్.పి . తన వాక్యాలని ఉపసంహరించుకొన్నారు. నిందాస్తుతి అనేది భాషలో ఒక అలంకారం . దీనిని పెడర్థాలు తీయడం దురదృష్టకరం . రాజకీయ కారణాల వల్ల ఆందోళన చేపట్టారనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ అవగతమైనది. వార్తా పత్రికలలో వచ్చిన విషయాన్ని చూసి మా పార్టీకి చెందిన కొందరు దళిత శాసనసభ్యులు కూడా చాలా ఆందోళన చెందారు. ఆ విధంగా మా పార్టీకి చెందిన దళిత శాసన సభ్యులు దారా సాంబయ్యగారు ఒక టి.వి. ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అరుణ్‌కుమార్‌గారు ఫోన్ ద్వారా సాంబయ్యగారికి క్లారిఫికేషన్ ఇచ్చారట అదేమిటంటే – " సాంబయ్యగారు నేను ఈ విధంగా అనలేదు ఎవరైనా మనసు నొచ్చుకొని ఉంటే క్షంతవ్యుడను ఇప్పటికీ మీకు దీనికి సంబంధించిన అనుమానాలు ఉంటే మీరు గానీ, గవర్నర్ నామినేట్ చేసిన ఎమ్.ఎల్.సి , మాల మహానాడు అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ గానీ, కృష్ణ మాదిగ మొదలగువారు మీ అంతట మీరు వెళ్లి ఎన్‌క్వైరీ చెయ్యండి. నేను ఉండవలసిన పనిలేదు . మళ్లీ నేను ఉంటే ఏమైనా ఇన్‌ఫ్లూయన్స్ చేయించారనుకుంటారు, నేను ఢిల్లీ వెడుతున్నాను. నేనేమైనా తప్పు చేశాను అనుకుంటే మీరు ఎటువంటి శిక్ష వేసినా కూడా నమ్రతతో స్వీకరిస్తాను. పార్లమెంటుకు రాజీనామా చెయ్యండి అన్నా కూడా నేను సిద్ధంగా ఉన్నాను అన్నారు. ఒక మంచి మనిషిపైన నిజంగా ఇటువంటి నీలాపనిందలు రావడం దురదృష్టకరమైనటువంటి విషయం . నేను ఇప్పటికీ చెబుతున్నాను, ఈ సభలో ఇంకా ఎవరికైనా ఈ విషయంపై అనుమానం ఉంటే ఎటువంటి ఎన్‌క్వైరీ చేయించడానికైనా సిద్ధంగా ఉన్నాం . రాష్ట్రంలో ప్రముఖ దళిత నాయకులను పంపించి ఎన్‌క్వైరీ చేయించమన్నా సిద్ధమే. లేదంటారా ఒక జ్యుడీషియల్ ఎన్‌క్వైరీకైనా సిద్ధమే. లేదా **already known Organisations like S.C. Commission, State Human Rights Commission** లాంటివి ఉన్నాయి. వాటి చేత ఐనా ఎన్‌క్వైరీ చేయించడానికైనా సిద్ధమే. ఏ విధంగా ఈ హౌస్ ఆదేశిస్తే ప్రభుత్వం ఆ విధంగా చెయ్యడానికి సిద్ధంగా ఉందనే విషయాన్ని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి.)

శ్రీ ఎమ్. ఎ. గఫూర్ (కర్నూల్)ః సర్, ఇది చాలా దురదృష్టకరమైనటువంటి విషయం . ఒక వ్యక్తి ఆయన చాలా గొప్పవాడు కావచ్చు, గౌరవ ముఖ్యమంత్రిగారికి చాలా సన్నిహితుడు కావచ్చు, తన వాక్చాతుర్యంతో ఇతరులను ఇరకాటంలోపెట్టి బోల్తాకొట్టించేవాడు కావచ్చు. కానీ తనలో దాగి ఉన్న అగ్రవర్ణ దురహంకారాన్ని ........

(ట్రెజరీ బెంచెస్ నుండి తీవ్ర అంతరాయం)

డా. వై.యస్.రాజశేఖరరెడ్డిః గఫూర్, ఇది చాలా తప్పు . ఇంత వివరంగా అరుణ్ కుమార్ ఎక్స్‌ప్లైన్ చేసిన తరువాత, గవర్నమెంట్ ఎక్స్‌ప్లైన్ చేసిన తరువాత అగ్రవర్ణాలు, జాతి దురహంకారం అనే ఇటువంటి మాటలు మాట్లాడటం తప్పు. క్లారిఫికేషన్స్ కావాలంటే దయచేసి అడగండి. ఇంత చెప్పిన తరువాత కూడా ఇట్లా మాట్లాడితే ఎలా? నేను అర్థం చేసుకుంటాను మీ రాఘవులుగారికి మేమంటే ఏదో కోపం ఉండచ్చు, కానీ మీకెందుకు అంత కోపం అంటున్నా.

( సభలో నవ్వులు )

అరుణ్‌కుమార్ అగ్రవర్ణానికి చెందినవాడైనా కూడా తన మేనకోడలు ఎస్.సి.ని చేసుకుంటే పూర్తిగా సహకరించినవాడు ఇంతకంటే ఏం చెబుతామయ్యా. 40, 50 సంవత్సరాల క్రితం మా కుటుంబానికి చెందిన మా మేనత్తలు గానీ, ఇంకొకరు గానీ దళితులను పెళ్లి చేసుకున్నారనే విషయాన్ని ఇదే హౌస్‌లో చెప్పాను. ఇక నాకు జాతి దురహంకారముంది, ఉండవల్లి అరుణ్‌కుమార్‌కు జాతి దురహంకారముంది అని ఇలా మాటలు మాట్లాడితే ఏమన్నా అర్థముందా? చిన్నప్పటి నుండీ ఏ విధమైన పద్ధతులలో పెరిగామో ఇంత వివరంగా చెబుతుంటే కొంత కాకపోతే కొంతైనా మా మీద దయ అక్కర్లేదు గానీ ప్రజాస్వామ్యంలో ప్రజలేమనుకుంటున్నారో అనేదైనా ఉండాలి కదా. మేమొచ్చి నాలుగు సంవత్సరాలైపోయింది. మీకు మామీద ఏమైనా కోపం ఉండచ్చు కానీ అగ్రవర్ణము, జాతి దురహంకారము ఇలాంటి మాటలు వద్దు స్వామీ.

(సభలో నవ్వులు)

MR. SPEAKER : Gaffoor Saab, before you begin, ఇప్పుడు సి.ఎం గారు మాట్లాడుతూ వారు ఒక సూచన ఇచ్చారు. If you feel that you want to have any type of enquiry దానికి వారు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

శ్రీ ఎమ్. ఎ. గఫూర్ ః ఇప్పుడు పాయింట్ ఏమంటే సార్, అక్కడ గౌరవ ముఖ్యమంత్రిగారు లేరు, ఆయన సమక్షంలో జరిగింది, నేను ప్రత్యక్ష సాక్షిని అంటే we have to believe him ఇప్పుడు ఇక్కడ బయట దళిత సంఘాలన్నీ ఆందోళన చేస్తున్నాయి. దిష్టి బొమ్మలు దహనం చేస్తున్నారు. దారా సాంబయ్య గారు రాజీనామా డిమాండ్ చేశారు. గొల్లపల్లి సూర్యారావు గారు నేను తప్పనిసరిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతానని చెప్పారు. వెంకటస్వామి గారు కూడా ఈ విషయమైన మాట్లాడారు.

ఉ11.50

అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారిని సవినయంగా కోరేది ఏమంటే ఇక్కడ ఒక సెంటుమెంటు హర్టు అయినది. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు చదివిన దాంట్లో కూడా దురదృష్టం, అంబేద్కర్‌గారి రాజ్యాంగం ప్రకారం చట్టాలు వచ్చాయి, చట్టాలు ప్రకారం అధికారులకు అధికారం వచ్చిందని, దురదృష్టం ఏమిటి? ఆ హా, వాళ్లు ఉండడమే దురదృష్టకరమా, ప్రతిపక్షాలు ఉండడం దురదృష్టమా, అక్కడ మేయర్ ఎవరు ఉన్నారు?

MR.SPEAKER: The matter has been clarified. Now anything on this?

శ్రీ ఎం .ఎ. గఫూర్: అధ్యక్షా, మాకు ఏమి బాధలేదు, నా పాయింటు అంతా ఏమంటే ఎవరైనా కాని ఒక గౌరవనీయమైన హోదాలో వుండే టటువంటి వ్యక్తులు, ప్రజాప్రతినిధులుగా వుండేటటువంటి వ్యక్తులు మాట్లాడే సందర్భంలో ఈ రకమైన పద్ధతుల్లో బిహేవ్ చేయడంవల్ల ఒక రాంగ్ మెసేజ్ పోతుంది. అంబేద్కర్‌గారిని వారు గౌరవిస్తున్నారు, ఆయన గౌరవిస్తున్నట్టు లేదా అనేటటువంటి చాలా వివరంగా ముఖ్యమంత్రిగారు చెప్పారు. నా పాయింటు అదికాదు ఇప్పుడు ముఖ్యమంత్రిగారు చదివిన దాంట్లోనే నేను చెబుతున్నాను.

MR.SPEAKER: Let us not further complicate it. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ వివరణ ఇచ్చారు. He went by the spirit of the whole thing and he has given suggestions also. దానిపైన ఇంకా ఏమైనా అనుమానాలు వుంటే any type of enquiry వేస్తానని ఒక మాట చెప్పారు.

శ్రీ ఎం .ఎ. గఫూర్: అధ్యక్షా, జ్యుడిషి యల్ ఎంక్వైరీకి పోదాము అంటారు ఏమి లేకపోతే సిబిఐ ఎంక్వైరీ వేస్తారా, ఏమి సర్, ఉండవల్లి అరుణకుమార్,జూపూడి ప్రభాకర్, గొల్లపూడి సూర్యారావు, దారా సాంబయ్య, వెంకటస్వామి, ఎం .పి. ఏపార్టీ వాళ్లో అందరికి తెలుసు. ఒక వేళ ముఖ్యమంత్రిగారు పిల్చి మాట్లాడిన తరువాత వాళ్లకి మాట్లాడే ధైర్యం లేకపోవచ్చు, లేకపోతే ఇంకో పద్ధతి చెప్పవచ్చు. Sentiments are being hurt. నా పాయింటు ప్రధానంగా ఏమంటే ఇక్కడ సెంటుమెంట్సు ఉన్నాయి. ఇది ఒక వ్యక్తిని గురించిన మాట కాదు. ఒక జాతిని గురించి సెంటుమెంట్సు హర్టు అయి ఉన్నాయి. కాబట్టి క్షమాపణ చెప్పి నేను భవిష్యత్తులో సరిదిద్దుకుంటాను అనేటటువంటి పద్ధతిలో ఆయన క్షమాపణ చెబితే మంచిది. కాబట్టి క్షమాపణ చెప్పడానికి నేను సిద్ధంగా వున్నాను అని అతను అంటే బాగుండేది. నేను ఉపసంహరించుకున్నాను అన్నాడు, లక్ష్మీనారాయణగారు, ఉపసంహరించుకోడానికి క్షమాపణకు తేడా వుంది. అంబేద్కర్‌గారిని గౌరవిస్తున్నప్పుడు పొరపాటుగా అర్ధం చేసుకున్నట్లు వుంది నేను క్షమాపణ చెబుతాను అంటే అయిపోయేది కదా నా బాధ ఏమంటే ముఖ్యమంత్రిగారు ఉండవల్లి అరుణకుమార్‌గారిని అంత సమర్ధించవలసిన పనిలేదు. అక్కడ ఏమి జరిగింది ముఖ్యమంత్రిగారు అక్కడ లేరు, అక్కడ కమీషనర్‌గారి రిపోర్టు ఏమైనా ఇచ్చివుంటే నాకు బాధలేదు. ఈ రిపోర్టు కమీషనర్‌గారు ఇచ్చినారు అంటే కమీషనర్‌గారు సర్టిఫై చేసినాడని చెప్పడానికి అది కూడా లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు మీద వేసుకొని సమర్ధిస్తున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, కమీషనర్‌గారి రిపోర్టు కావాలంటే కూడా చదువుతాను. కమీషనర్‌గారి రిపోర్టు ప్రొద్దున్నే తెప్పించుకున్నాము. కమీషనర్‌గారి రిపోర్టు, కలక్టరుగారు ఇన్‌కార్పొరేటు చేసి మళ్లీ గంట తరువాత మాకు పంపించారు. అది,ఇది రెండు వేర్పాటుంగా వుంది. కావాలంటే మీకు పంపిస్తాను. నాకు ఏమి అభ్యంతరం లేదు.

శ్రీ ఎం .ఎ. గఫూర్: అధ్యక్షా, దళితులు అర్ధం చేసుకున్నారు, అర్ధం చేసుకోలేదు. Their sentiment is being hurt. ఇప్పుడు ప్రజలు కూడా అంధోళనలో ఉన్నప్పుడు సాంత్వన ఇవ్వాలి. We are with you. అంబేద్కర్‌కు ఒకవేళ అవమానం జరిగితే మేము క్షమించే ప్రశ్న లేదు. దళిత జాతిని మేము గౌరవిస్తున్నాము, గుర్తిస్తున్నా ము ప్రభుత్వం నుంచి ఇంకా వాళ్లకి స్వాంతన చేకూర్చే పద్ధతిలో పోవాలి. కాని ఆ వ్యక్తిని సమర్ధించే పద్ధతిలో కొంచెము రాంగ్ మెసేజి వెళ్లే పద్ధతి మాత్రం ముఖ్యమంత్రిగారు చెబితే, నేను అనేది ఏమంటే

ఆయన క్షమాపణ చెబితే there ends the matter. Otherwise, వాళ్లు కేసుపెడితే రిజిష్టర్ చేసి ఎంక్వైరీ చేయండి, మళ్లీ దాని మీద జూడిషియల్ ఎంక్వైరీ ఎందుకండీ, సిబిఐ ఎంక్వైరీ ఎందుకండీ?

MR.SPEAKER: Yes, Gaffoor Sab, you have made your point.Now, Chada Venkat Reddy Garu.

శ్రీ చాడా వెంకటరెడ్డి: గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా స్టేటుమెంటు ఇవ్వడమే కాకుండా వివరణ కూడా ఇచ్చారు. వివరణకు సంబంధించి వారు వాడిన పదాలు పొందపర్చబడ్డాయి. ఇక్కడ సమస్య ఏమంటే, అది మీ దురదృష్టం అంబేద్కర్‌గారు రాసిన రాజ్యాంగం ప్రకారం ఆయనకు అధికారం సంక్రమించింది అని స్టేట్‌మెంటులో వున్నది. అసలు నిజంగా చెప్పాలంటే రాజ్యాంగం ప్రకారంగా అనేక అధికారాలు సంక్రమించినాయి, ప్రజాప్రతినిధులకు కావచ్చు లేకపోతే అధికారులకు కావచ్చు, అక్కడ సబ్జెక్టు ఒక రకంగా జరుగుతోంది. అసలు అంబేద్కర్ పేరును అక్కడ ప్రస్తావించవలసిన అంశం, సందర్భం కాదని నేను అభిప్రాయపడుతున్నాను. దానికి సంబంధించినటువంటి విషయాలు వారికి ఆ ఉద్దేశ్యంలేదు. అంబేద్కర్‌గారిని కించపర్చాలని లేకుంటే ఆయన మీద మంచి గౌరవం వుందని చెప్పి ముఖ్యమంత్రిగారు అనేక ఉదాహరణలు విశిదంగా చెప్పారు. దళితుల పట్ల అపారమైన విశ్వాసం లేకుంటే గౌరవం ఉందంటే దాని పట్ల మాకు వేరే అభిప్రాయం లేదు. ఇది ఒక సెంటిమెంటుకు సంబంధించిన ఇష్యూ. దళితులు తీవ్రమైనటువంటి ఆవేదనలో అంబేద్కర్‌గారు రాజ్యాంగం రాస్తే అందులో బడుగుబలహీనవర్గాల సంబంధించి కొన్ని హక్కులు అందులో ప్రస్తావించబడ్డాయి, అది ప్రశ్నిస్తారు. అంబేద్కర్ పేరు ప్రస్తావించిన ఒక హర్టు అటువంటి పరిస్థితి ఏర్పడింది. అందువల్ల వారి స్టేట్‌మెంటు ద్వారా క్షమాపణ చెప్పినారా, చెబుతున్నారా అది స్పష్టంగా లేదు. ఇక్కడ ఉన్నటువంటి గౌరవసభ్యులు, మంత్రులుగా ఉన్నటువంటి వారు చెప్పినారు. అంతేకాకుండా దారా సాంబయ్యగారు, వెంకటస్వామి, ఎం .పి.గారు, సూర్యారావుగారు, జూపూడి ప్రభాకరరావుగారు, అందరు చెప్పినారు. అనేక దళిత సంఘాలు దిష్టిబొమ్మను దగ్ధం చేస్తావున్నాయి. రాష్ట్రం అంతా కూడా ఇట్లాగే ఆందోళన జరుగుతున్నటువంటి పరిస్థితి వుంది. అందువల్ల ఉండవల్లి అరుణ్‌కుమార్‌గారికి అంబేద్కర్ మీద ఎలాంటి దురుదేశ్యం లేదు, దురభిప్రాయంలేదు. అపారమైన గౌరవం వుంది, నమ్మకం వుంది, రాజ్యాంగం ప్రకారంగా ఆయన పార్లమెంటు సభ్యుడిగా రాజ్యాంగంపైన ప్రమాణం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. కాబట్టి నాకు ఎలాంటి దురుద్దేశంలేదని క్షమాపణ చెబితే సరిపోతుందని నేను అభిప్రాయపడుతున్నాను. సిబిసిఐడి, జ్యుడిషియల్ ఎంక్వైరి, సిబిఐ ఎంక్వైరీ ఇవి అన్నీ అవసరం లేదు. పెద్ద ఎత్తున చర్చనియాంశం అవసరం లేదు. నా పైన ఇట్లాంటి చర్చ రావడం, నేను చింతిస్తున్నాను, అ రకమైన పద్ధతుల్లో మంచి స్టేట్‌మెంటు రిలీజ్ చేస్తే మంచిదని చెప్పి నేను అభిప్రాయపడుతున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, నేను కూడా తూర్పు గోదావరి జిల్లా వాస్తవ్యుడిని. అసలు ఈ సమావేశం బడ్జెటు మీద రాజమండ్రి కార్పొరేషన్‌లో సమావేశం జరుగుతోంది. అది జరిగే సందర్భంలో అక్కడ ఉన్న మేయర్ బడ్జెటులో ఉన్న సమాచారాన్ని చక్కగా వివరించాలి చదవలేని పరిస్థితులు వచ్చాయి. ఆ సమావేశంలో మేయర్‌గారు బడ్జెటు దానికి సంబంధించిన అంశాలు అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్‌గారు వివరించాలి. ఆమెకు అనుభవం లేక ఇతరత్రా కారణావల్ల కమీషనర్‌గారిని చదవమని ఆమె కోరింది. కమీషనర్‌గారు మీరు చదవండి అని అన్నారు. ఆ మేయర్ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యురాలు .

మ.1200

ఎప్పుడైతే కమీషనర్ గారిని చదువమన్నారో, తెలుగు దేశం పార్టీ వారందరు మూకుమ్మడిగా లేచి ఆ కమీషనర్‌ను కొట్టినంత పని చేశారు. కనీసం అతనిని మాట్లాడానికి కూడా వీలు లేనటువంటి పరిస్థితులను క్రియేట్ చేశారు. ఆ సందర్భంలో స్థానిక రాజ మండ్రీ శాసన సభ్యులు సభను సజావుగా జరపడానికి చాలా ప్రయత్నించారు. సభను సజావుగా జరిపించడానికి, తెలుగు దేశం పార్టీ వారు ఏవి అయితే కొన్ని కొన్ని అభ్యంతకరమైన అంశాలు లేవనెత్తారో, వాటిని అన్నింటిని యం.యల్.ఏ., గారు వివరిస్తూ, ఆ సభను సజావుగా జరిపడానికి చాలా కృషి చేశారు. అలాంటి సందర్భం మధ్యలో ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అక్కడికి వెళ్లారు. ఏదైతే గౌరవ ముఖ్య మంత్రి గారు ఈ స్టేట్‌మెంట్‌లో, ఏ విధంగా వివరించారో ఆ మాదిరిగా సమావేశం జరుగుతున్నప్పుడు ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గారు ఏదైతే పదే పదే కమీషనర్ గారిని చదివనీయకుండాగా, కమీషనర్ గారు చెప్పే మాటను వినడానికి ఇష్టం లేనిటువంటి ఆ తెలుగు దేశం పార్టీ సభ్యులందరూ అడ్డు వస్తున్నప్పుడు ఎంపీ గారు అన్నటువంటి మాట ఇది అధ్యక్షా, మీ దురదృష్టం మరి అంబేద్కర్ రాజ్యాంగంలో అధికారికి ఇచ్చినటువంటి ఆ అర్హతను బట్టి , ఆ అధికృతను బట్టి ఆయన వివరణ ఇస్తున్నారు. దయచేసి మీరు వినండనే మాట అన్నారు. వీరికి దురదృష్ట వశాత్తూ తెలుగు దేశం పార్టీ ఇక్కడ ఈ యార్లగడ్డ శేఖర్ అతను కూడా తెలుగు దేశం పార్టీ కార్పొరేటర్. మేము నిన్న తూర్పు గోదావరి జిల్లాకు వెళ్లే సరికి జిల్లాలో కేవలం తెలుగు దేశం పారీకి చెందినటువంటి వారు ఎక్కడికక్కడ దీనిని ఒక ప్రత్యేకమైనటువంటి issueగా రాజకీయం చేయడమే కాకుండ, చాలా సందర్భాల్లో మాకు కూడా అడ్డు వచ్చారు. నాకు తెలుగు దేశం పార్టీకి చెందినటువంటి యం.పి.టి.సి.,లు ఒక వినతి పత్రం ఇచ్చారు. అది చూసి తప్పకుండ ఈ విషయాన్ని నేను ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకొని వెళ్తా. ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గారు, కాంగ్రెస్ పార్టీకే కాదు. మీ తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించినటువంటి ప్రతి రాజకీయవేత్తకు తెలుసు. మీకు కూడా తెలుసు. అతను ఎటువంటి character వున్న వ్యక్తో, సహజంగా ఎక్కడ , ఎప్పుడు ఆయన జీవితంలో controversy కు వెళ్లిన పరిస్థితు లేవు. ఈ మధ్య కాలంలో ఈనాడు పేపరు అదిపతి మీద వారికి కొన్ని బేధాభిప్రాయాలు కలిగాయి అనే విషయాన్ని నేను తెలుగు దేశం పార్టీ వారికి చెప్పే ప్రయత్నం చేశాను.

మిస్టర్ స్పీకర్‌ః ముఖ్య మంత్రి గారు దీని మీద వివరణ ఇచ్చారు. Yes, we will leave it here..

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: ఇది కేవలం రాజకీయం చేయాలనే ఉద్దేశమే తప్ప ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గారిని గురించి కాని, ఆయనతో సంబంధమున్నప్పటి ఏ రాజకీయ నాయకులను గురించి గాని, ఏ పార్టీ వారు కనీసం రాజ మండ్రికి చెందినటువంటి ఏ వర్గానికి చెందినటువంటి వారు కూడా చాలా విస్మయం పొందుతున్నారు. రాజ మండ్రి పట్టణంలో కొంత మందికి రాజకీయ పార్టీకి చెందిన కొన్ని లోకల్ చానెళ్లు వున్నాయి. వాటి ద్వారా కూడా దీనిని వక్రీకరించి టి.వి.,లోను మరి ముఖ్యంగా అక్కడ వున్నటువంటి లోకల్ చానెళ్లలోను దీనిని ప్రచారం చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఇది తప్పకుండా ముఖ్య మంత్రి గారు చెప్పినట్లుగా బహుశ ఈ మధ్య కాలంలో ఇలాంటి అభియోగాలు వచ్చినప్పుడు, ఇలాంటి దురదృష్ట సంఘటనలు వచ్చినప్పుడు, ఇంత విశాలమైనటువంటి దృక్పథంతో ఏ రకమైనటువంటి ఎంక్వైరీ కావాలి అన్నా ప్రభుత్వం సిద్ధంగా వుందనేటువంటి ఒక మహత్తరమైనటువంటి మాట ముఖ్య మంత్రి గారు చెప్పారు. దానిని మనం గ్రహించాలి. ఈ విషయంలో ఒక వేళ అవసరమైతే ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గారిని గాని,

వారిచ్చినటువంటి ప్రసంగంలో ఎక్కడ unparliamentary word గాని, మరీ ముఖ్యంగా మా దళిత వర్గానికి ఆరాధ్య దైవం అయినటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని గాని, ఆయన జాతిని గాని, ఆయనకు వున్నటువంటి ఔన్నత్యాన్ని, ఏ చిన్న స్థాయిలో కూడా ఆయన దానికి భిన్నమైన రీతిలో మాట్లాడినటువంటి మాటలు కావు. దయచేసి దీనిని తమరు, సభ అంత కూడా అర్థము చేసుకోవాలని, అటువంటి సందర్భాలలో ఏ రకమైనటువంటి రాజకీయాలు, ఏ విషయంలో చేస్తున్నారో, ఇప్పటికే ఈ నాలుగు సంవత్సరాలలో మనమందరము గ్రహించాము. దయచేసి ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గారి విషయంలో మాత్రము దీనిని దురదృష్ట కరమైన సంఘటనగా ఈ సభ ఇంత సేపు చర్చించి దీని మీద ఏ రకమైనటువంటి నిర్ణయం తీసుకోవలసిన అవసరము లేదు. ఆయన ఒక పెద్ద మాట అన్నారు. ఒక వేళ ఏదైన దురదృష్ట వశాత్తూ నా మాట మీకు ఏదైనా బాధ కల్గించి వుంటే క్షంతవ్యుడను అనేటటువంటి మాట ఒక పార్లమెంటేరియన్ మాట కూడా ఈ సందర్భంగా మనం జ్ఞాపకం చేసుకొని తద్వారా సభకు ఆయనకు గౌరవము ఇవ్వవలసిందని నేను మీ అందరిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః గౌరవ ముఖ్య మంత్రి గారు చదివినటువంటి ఈ పేపరులో వున్నది వున్నట్లుగా స్పష్టంగానే వ్రాసి చదివారని నేను అనుకుంటున్నాను. అయన మాట్లాడిన మాట. డా. బి.ఆర్. అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగము ప్రకారమే అధికారులకు కూడా అధికారాలు వచ్చాయి. వారు కూడా ఈ రాజ్యాంగంలోనే, మన రాజ్యాంగంలోనే మనకు వున్న హక్కుల ప్రకారమే అధికారులకు కూడా అధికారాలు వచ్చాయి. మీ దురదృష్ట వశాత్తూ ఈ విషయంలో మీకు కాకుండా కమీషనర్‌కే అధికారాలు వున్నాయి. Commissioner belongs to the Scheduled Caste. ఆ షెడ్యూల్డు క్యాస్టు కమీషనర్‌ను మేము అక్కడ వేసి ఆరు మాసాలు అయింది. ఆరు మాసాల నుంచి ఈ తెలుగు దేశం పార్టీ వారు ఎంత వేధిస్తున్నారో, ఎంత బాధిస్తున్నారో మాకు తెలుసు అధ్యక్షా. ఆయన షెడ్యుల్డు కాస్టు వ్యక్తి. డా. బి.ఆర్. అంబేద్కర్ మీద మీకు అంత ప్రేమ వుంటే, ఒక షెడ్యూల్డు కాస్టు అధికారి వెళ్లుతే కనీస ధర్మం కూడా చూపించడం లేదు. శ్రీ యం.ఏ. గఫూర్ గారు నాకు చాలా ఇష్టమైన నాయకుడు. ఆయన అన్నారు అగ్ర కులాల అహంకారము అన్నారు. అధ్యక్షా, నేను గుర్తు చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో చాలా ఉన్నతమైనటువంటి పదవులు, పదవులు అంటే మాలాంటి పదవులు కాదు. చీఫ్ సెక్రటరీ వాళ్లు, ఐఏయస్ వాళ్లు, మరియు ఐపియస్‌లు , వారు కూడా అగ్ర కులాలు చదివించినటువంటి వారు. ఈ రాష్ట్రములోని వారే, వేరే రాష్ట్రములోని వాళ్లు కాదు. కాని, మా జిల్లాలో అగ్ర కులాల దురహంకారం లేక అహంకారముతో అరుణ్ కుమార్ గారు మాట్లాడారని నేను అనుకోలేను. ఆయన తక్కువ కులాల వారితో కలిసి మెలసి మంచిగా, ప్రేమగా, అభిమానంగా జీవించేటటువంటి నాకు తెలిసినటువంటి ఒక మంచి రాజకీయ కార్యకర్త కాంగ్రెసు నాయకుడు. అందుచేత అంతమాత్రము చేతనే అగ్ర కులాల అహంకారం లేక దురహంకారం అనడం మంచిది కాదు. అది కూడా మా శ్రీ యం.ఏ. గఫూర్ గారు ఉపసంహరించుకోవాలి. నాకు తెలుసు మేమందరము కూడా ఈ రాష్ట్రములో అత్యున్నతమైనటువంటి పదవులు అనుభవించిన వాళ్లమే బ్రాహ్మణులు చదివించినారు. మా డా. బి.ఆర్. అంబేద్కర్‌ను కూడా బ్రాహ్మణులు చదివించారు. అలాంటి వున్నతమైన చరిత్ర వుంది. అందుచేత నేను అనుకుంటున్నాను. I am confident. ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ఆ విధంగా దురుద్దేశముతో ఆయన అని వుండరని, అధ్యక్షా ఒక విషయం నేను మీకు చెబుతాను. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారు కాని, శ్రీమతి సోనియా గాంధీ గారు గాని, స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారు గాని ఎప్పుడైన ఉపన్యాసంలో డా. బి.ఆర్. అంబేద్కర్ గారిని గురించి చెప్పుతుంటే దానికి ఇంకా పది రెట్లు ప్రజలకు తెలిసే విధంగా చెప్పే మంచి ట్రాన్స్‌లేటర్ అధ్యక్షా, మనకందరికీ తెలుసు. కాని, ఏదో సముద్రములో పడ్డ వారు గడ్డి పోచను పట్టుకొని

ఒడ్డుకు చేరాలని భ్రమ పడినట్లుగా ప్రతి విషయాన్ని భుజాన వేసుకోని పాపం ఏదో ఓడ్డుకు వద్దాం అని చూస్తున్నారు. తెలుగు దేశం పార్టీ నాయకులు. అది మంచిది కాదు. వాస్తవాలు గుర్తించమని తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డిః ఈ రోజు చాలా దురదృష్టం అధ్యక్షా. కులాల గురించి ఈ యొక్క పవిత్రమైనటువంటి సభలో మాట్లాడుకోవడం. ఇక్కడ గౌరవ పార్లమెంట్ సభ్యులు ఏ కులం అనేటువంటిది చర్చకు రాలేదు. అదే విధంగా గౌరవ పార్లమెంట్ సభ్యుడు ఏ కులం అనేది ఇక్కడ చర్చకు రావడం, ఆ కులం గురించి మంచా, గొప్పా అని బేరిజ్ వేయడం కోసం ఈ సభ లేదు.
మ.12.10

గౌరవ పార్లమెంటు సభ్యులు ఏమి మాట్లాడారనే విషయానికి పరిమితం కావాలి. కానీ దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులు మాట్లాడటంలో, ఈనాడుకు, ఈటీవికి, రామోజీరావుకు, రాఘవులుకు, బ్రాహ్మణ కులానికి ముడి పెట్టి మాట్లాడటం ఏమిటి? ఇది ఒక వ్యక్తికి సంబంధించిన విషయము. కులానికి, వ్యక్తికి సంబంధం లేదు. కులం గురించి ఈ రోజు ఇక్కడ చాలా మంది మంత్రులు మాట్లాడారు. వీరందరు ఈటీవికి, ఈనాడు కు సంబంధించిన వారు కాదు. "ఎమ్‌పి గా ఉండటం దురదృష్టకరం – కాకా ", "నిజంగా అని వుంటే క్షమాపణ చెప్పాలి – గీతారెడ్డి ", "ఏ పదవిలో కొనసాగేందుకు అనర్హుడు" జూపూడి ప్రభాకరరావు, ఎమ్ఎల్‌సీ, మలమహానాడు, " 24 గంటలలో క్షమాపణ చెప్పాలి "మంద కృష్ణ, "ఉండవల్లి వాక్యాలు బాధాకరము " గొల్లపల్లి సూర్యారావు, "ఉండవల్లి వెంటనే రాజీనామా చేయాలి" కాంగ్రెస్ ఎమ్ఎల్‌ఏ, దారా సాంబయ్య వీరందరికి ఈటీవీ, ఈనాడు కు ఎటువంటి సంబంధం లేదు.

అత్త మీద కోపం దుత్త మీద చూపించినట్లు పత్రికా స్వేచ్ఛను బ్లాక్‌మెయిల్ చేయడానికి ఈ సభలో కాని, ఆంధ్రప్రదేశ్‌లో కాని ప్రయత్నాలు జరగడం సమంజసం కాదు. అద్యక్షా, పత్రికల మీద ఎదురు దాడి చేసేటువంటి ఆలోచనను నేను ఖండిస్తున్నాను. ఇది చాలా విచారకరం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన పథకాన్ని రద్దు చేసింది. దయచేసి సిబిఐ ఎంక్వయిరీ మాత్రం దీని మీద వేయకండి. ఉండవల్లి నోరు జారిన విషయంలో క్షమాపణ చెపితే సమస్య సమసిపోతుంది. అలా చేయకుండా అసలు విషయాన్ని పక్క దోవ పట్టించడం ఏ మాత్రం న్యాయం కాదు.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు(రాజమండ్రి)ః అధ్యక్షా, రాజమండ్రి నియోజకవర్గ శాసన సభ్యుడిగా, కార్పోరేషన్ ఎక్స్ అఫిసియో సభ్యుడిగా ఉన్నటువంటి వ్యక్తిని నేను. వారు కూడా వచ్చి, నా ప్రక్కనే కూర్చున్నారు. ఉదయం నుంచి కూడా ఇందిరమ్మ వార్డు కమిటీల గురించి, తెలుగుదేశానికి సంబంధించినటువంటి కార్పొరేటర్లు అసలు సభను నడవనీయకుండా, బడ్జెట్‌ను ప్రవేశపెట్టకుండా, వాళ్లు మెజారిటీలో ఉండి , వాళ్ల మేయర్ ఉన్నా కూడా ఉదయం నుంచి ఇందిరమ్మ కమిటీల గురించి గొడవ జరుగుతుంటే ఆ సమయంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు ఉండవల్లి అరుణ్ కుమార్‌గారు సభలో ప్రవేశించి ఏమిటి ఈ గందరగోళం? అని అడిగితే గౌరవ ముఖ్యమంత్రిగారు అంతా వివరించారు. దానికి సంబందించి రాజ్యాంగానికి సంబంధించిన అధికారాలు గౌరవ కమీషనర్ గారికి లభ్యమయ్యాయి. మీ దురదృష్టం ఆయనకి అధికారం ఉంది కదా అని చెప్పటంతో మెజారిటీ మేము ఉన్నాము కదా అని గొడవ చేసిన దానికి ఆయన వివరణ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భములో నేను ఒక విషయాన్ని ప్రస్తావించదలిచాను. సభ్యులు ఒక వ్యక్తి మీద ఆరోపణ చేసినప్పుడు, ఆయన యొక్క బ్యాక్‌గ్రౌండ్ గురించి కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఒక ఎస్‌సి యే కాదు వారి కుటుంబంలోని అమ్మాయి కూడా బలహీనవర్గాలకు చెందిన అబ్బాయిని కోరుకుంటే వారు చాలా హుందాగా అందరిని పిలిచి వివాహములు చేయడం కూడా జరిగింది. హుందాతనం, నైతిక విలువలు గల వ్యక్తి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం కమీషనర్ గారికి హక్కులు వున్నాయి అని చెప్పి అన్న మాటని పూర్తిగా అపహాస్యం చేసి, ఒక పథకం ప్రకారం దుష్ప్రచారం చేయటం సరయినటువంటి చర్య కాదు. దయవుంచి, న్యాయశాస్త్రం చదివిన వ్యక్తి మీద ఇటువంటి అపనిందలు వేయడం సభకు గౌరవం కాదని తెలియపరుస్తున్నాను. ఒక సామాన్యుడిలా ఈ రోజుకీ మోటర్‌సైకిల్ మీద ఆయన తిరుగుతారు. ప్రజల యొక్క కన్నీరు తుడవడానికి రాజకీయాల్లోకి వచ్చాము, ప్రజలు మనని చూసి గౌరవించే సభ్యత ఉండాలి అని చెప్పేటువంటి సభ్యుడిమీద ఇటువంటి ఆరోపణలు చేస్తూ అసలు విషయాన్ని ప్రక్క దారి పట్టించటం అనేది ఈ సభకు కూడా సరియైనటువంటి గౌరవం కాదని తమకి తెలియపరుస్తున్నాను.

శ్రీ దారా సాంబయ్య(సంతనూతలపాడు): ఇటువంటి సంఘటనలు జరగడం చాలా దురదృష్టకరం . గత రెండు రోజుల నుండి ఈ సంఘటన మీద అణగారిన వర్గాలు అందరూ కూడాను బాధ్యతాయుతమైన పదవులలో ఉన్న మా మీద ఒత్తిడి తేవడం జరిగింది. ఎక్కడ బలహీన వర్గాల మీద ఏమి జరిగినా గుంపులు, గుంపులుగా వచ్చి మా ఇళ్ల మీద పడటం ఆనవాయితీ. ఎవరినైనా పోలీసులు తీసుకువెళ్లినా, చిన్న గొడవ జరిగినా ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో 13 మంది ఎమ్ఎల్ఏలుంటే దళిత ఎమ్ఎల్ఏ నేను ఒక్కడినే ఉన్నాను. దళితులకి ఏ మూల ఏమి జరిగినా నా మీదకి వచ్చి పడతారు. అవతలి వ్యక్తులు సంఘ విద్రోహకర శక్తులు అయి ఉన్నప్పటికి కూడా, జనాలు వచ్చి పైన పడ్డప్పుడు మేము రియాక్ట్ అవ్వడం యాదృచ్చికంగా జరుగుతూ ఉంటుంది. ఈ విషయంలో ఉండవల్లి అరుణకుమార్ గారు ఒక విజ్ఞుడు, ప్రాజ్ఞుడు, ఉన్నత విద్యను అభ్యసించినవాడు, నాకు చాలా కాలం నుంచి తెలిసినటువంటి వాడు, ఇలాంటి వ్యాఖ్యలు చేశాడంటే నేను నమ్మలేకపోయాను. దళిత సంఘాల వారందరూ వచ్చిన తరువాత ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి అని టీవీల వారి ముందు నేను చెప్పినటువంటి మాట వాస్తవమే. ఆయన మీద పార్టీ కూడా క్రమశిక్షణ చర్య తీసుకోవాలి అని మాట్లాడిన మాట కూడా వాస్తవమే. అయితే తరువాత సాయంత్రం నాలుగు గంటలకి, టివి 9 ద్వారా అరుణ్‌కుమార్ గారు టీవీ స్టూడియో నుండి నాతో మాట్లాడారు.

ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా ఏ నాయకులైనా వచ్చి ఎంక్వయిరీ చేయండి. అందులో ఏమి అయినా నిజం ఉంటే మీరు ఏ శిక్ష విధించినా నేను పడతాను అని వారు చెప్పడం జరిగింది. నేను వారికి చెప్పాను, మీలాంటి విజ్ఞులు ఇలా మాట్లాడి ఉండరు. కాని ఇది ఎందుకు వచ్చిందో? డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి, రాజ్యాంగం ప్రపంచంలో ఈ రాజకీయ వేత్తలు అందరూ కూడా, సామాజిక వేత్తలందరూ కూడా కొనియాడిన రాజ్యంగం. ఈ రాజ్యాంగంలో ఏ పదం తీయడానికి గాని, క్రొత్త పదం చేర్చడానికి కూడా అవకాశం లేనంతగా రాజ్యాంగాన్ని రచించారు.

ఒకసారి బిజెపి వారు కమిటీ వేసి రాజ్యాంగం మార్చాలి అని మార్చలేకపోయారు, వారు ఆ అంశాన్ని ఉపసంహరించుకున్నారు. కాబట్టి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజిక న్యాయం, రాజకీయ న్యాయం,

ఆర్థికన్యాయం కావాలని ఆయన ప్రియాంబుల్ లోనే డిక్లేర్ చేశారు. We the people of India having solemnly resolved to constitute India a Sovereign, Socialist, Secular, Democratic and Republic and to secure to all its citizens justice, social, economic and political, liberty of thought, expression, belief, faith and worship, equality of status and opportunity and assuring the dignity of the individual and unity of the nation on this day of $26^{th}$ November, 1949. We hereby adopt, enact and give to ourselves this Constitution. మ.12.20

అని Constitution preamble లోనే చెప్పడం జరిగింది. అంటే అందరికీ సామాజిక న్యాయం రావాలని, ఆర్థిక న్యాయం రావాలని చెప్పడం జరిగింది. అలాగే బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని 46 వ అధికరణ ఏమి చేపుతున్నది అంటే ....

MR. SPEAKER : With due respect to you, I do not want to interrupt you. దాంట్లో డిస్‌ప్యూట్ ఏమీ లేదు. No body is disputing that.

శ్రీ దారా సాంబయ్య : ఇది రిలవెంటే సార్. ఎందుకంటే పేదల పట్ల ఆయనకు ఉన్నటువంటి గౌరవం, వారిని ఎలా పైకి తీసుకుని రావాలో రాజ్యాంగంలో చెప్పిన రెండు విషయాలను ఇక్కడ ప్రస్తావించి, ఈ విషయాన్ని ముగిస్తాను. " The State shall promote with special care the economic and educational interests to weaker sections of the people, in particular Scheduled Castes and Scheduled Tribes and, protect them from injustice and all sorts of exploitation. " సార్, ఇంత క్లియర్‌కట్‌గా చెప్పినప్పటికీ, 60 సంవత్సరాలు అయినప్పటికీ కూడా, సామాజికంగా దళితులు, ఆదివాసుల పరిస్థితి ఎలా ఉందో విజ్ఞులైన అందరికీ కూడా తెలుసు. ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కడైనా, ఏ మూల అయినా జరగరాని సంగతి జరిగితే, దాంట్లోని ఉచితానుచితాలు మేము తెలుసుకోకముందే, ఒత్తిడి పైన పడినప్పుడు, ఒత్తిడి తీసుకుని వచ్చినపుడు రియాక్ట్ కావడం అనేది చాలా సహజం. ఉండవల్లి అరుణ్‌కుమార్‌గారు మా పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు. ఆయన మీద మాకు ఎలాంటి ద్వేషం లేదు. మేము స్నేహంగా ఉంటాము. మేము కలుసుకున్నప్పుడల్లా సాహిత్యపరమైన చర్చలు కూడా జరుపుకున్న సందర్భాలున్నాయి. నిన్ననే టివి-9 లో ఆయన చెప్పారు. అదే విధంగా ఈరోజు ముఖ్యమంత్రిగారు ఈ అంశంపై ఈ సభకు ఇచ్చిన సవివరమైన నివేదిక మాకు చాల సంతృప్తినిచ్చింది. వారు పెద్ద మనస్సుతో నా తప్పు ఉంటే క్షంతవ్యుడిని అని చెప్పిన తర్వాత ఈ విషయాన్ని మళ్లీ రాద్ధాంతం చేయదలచుకోలేదు. దళితులంటే ఆయనకు ద్వేషం ఉందని మేము అనుకోవడం లేదని ఈ వివరణ మాకు తెలియచేస్తున్నది కాబట్టి ఈ విషయాన్ని ఇక ఇంతటితో క్లోజ్ చేయాలని చెప్పి గౌరవ అధ్యక్షుల వారిని కోరుతున్నాను.

MR. SPEAKER : Now we will get on to the Budget.

శ్రీ నోముల నర్సింహయ్య : ఒక్క చిన్న మాట చెప్పి కూర్చొంటాను సార్.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : ఇంకా ఎందుకు సార్?

మిస్టర్ స్పీకర్ : ఏదో చెప్పాలనుకుంటున్నారు. చెప్పండి నర్సింహయ్యగారూ.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మా పార్టీ వైపు నుండి మేము క్లియర్ కట్‌గా డిమాండ్ పెట్టాము. అంబేద్కర్ పేరును అక్కడ ప్రస్థావించదగ్గ సందర్భం ఏదీ లేదు. ఆ అవసరం అప్పుడు అక్కడ లేదు. అయినా సరే ఆయన వాక్చాతుర్యంతో వచ్చింది. అలా వచ్చినందుకు మా పార్టీ తరఫున అడిగాము ఆయన unconditional గా క్షమాపణ చెప్పాలని. ఈ రకంగా ఇంత మంది ఇలా భావించి, పత్రికలకు, మీడియాకు స్టేట్‌మెంట్లు ఇచ్చారు, ఈ విధంగా మనోభావాలు ఖచ్చితంగా దెబ్బతింటున్నందుకు నన్ను క్షమించండి అని ఒక్క మాట అంటే పంచాయితీ అయిపోతుండేది....

(క్షమాపణ చెప్పారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు అనసాగారు)

ఇంకొకటి ఏమిటంటే,

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : నర్సింహయ్యగారూ, ఆయన భావం ఈ విధంగా పూర్తిగా వక్రీకరించబడింది, నా ఉద్దేశ్యం అది కాదు, అయినా కూడా ఏ ఒక్కరైనా ఆ విధంగా పొరపాటుగా అర్థం చేసుకుంటే, క్షంతవ్యుడిని, ఉపసంహరించుకుంటున్నాను అని చెప్పారు. అయితే అది చాల్లేదు, ఇంకొకసారి చెప్పాలని మీరంటే, మళ్లీ కూడా చెప్పమని చెపుతాను. ఒ.కే. ఇంకేం చేయాలి?

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఆయన డైరక్టుగా క్షమాపణ చెప్పడం మంచిదే. ఇదంతా ఆయన కూడా వింటున్నారు కదా ! మళ్లీ ముఖ్యమంత్రిగారి ద్వారా మెసేజ్ పోవలసిన అవసరమే లేదు. ఆయన అన్ని రకాలుగా విజ్ఞత కల్గిన వాడు. కాబట్టి ఆయన ఆ మాట చెప్పొచ్చు. కాని ఒక్క అంశం మాత్రం ఇక్కడ ఉంది. అంబేద్కర్ గారి రాజ్యాంగాన్ని ఆధారంగా చేసుకుని 73, 74 రాజ్యాంగ సవరణలు తీసుకుని వచ్చారు. ఆ కమీషనర్లకు అధికారాలు లేకుండా చేసి, మళ్లీ మీరు ఇన్‌ఛార్జ్ మినిస్టర్లకే ఇస్తిరి. అంబేద్కర్‌గారిని వెక్కిరించినట్లుగా ఉంది. ఇదేదో మాకు రాఘవుల మీద కోపమో, రామోజీరావు మీద కోపమే......

మిస్టర్ స్పీకర్ : ఎస్.......నర్సింహయ్యగారూ వదిలివేయండి. ఇందులో చాలా క్లారిటీ వచ్చింది. Now we will leave it here.

శ్రీ నోముల నర్సింహయ్య : ఇది అత్యంత బాధాకరము అధ్యక్షా. ....

(మైక్ కట్ చేయబడింది)

MR. SPEAKER : Now, on to the Budget.

# 2008-2009 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ
## (నాల్గవ రోజు)

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్) : అధ్యక్షా, 2008-09 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశంలోనే అతి పెద్ద బడ్జెట్ అయిన రూ. 1కోటి, 436 లక్షల, 55 వేల రూ.లతో ప్రతిపాదించిన రాష్ట్ర బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు సంతోషిస్తున్నాను.

అధ్యక్షా, అలాగే రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీసుకుని వెళ్లడానికి అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి నిత్య కృషీవలుడు, మానవతా వాది మన ప్రియతమ

(అధ్యక్షస్థానంలో గౌరవ ఉపసభాపతి ఉన్నారు)

ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారి ఆలోచనా విధానాలకనుగుణంగా ఎటువంటి పన్ను పోటు లేని జనరంజక బడ్జెట్‌గా మెరుగులు దిద్దిన ఆర్థిక మంత్రి శ్రీ రోశయ్యగారికి ఈ సందర్భంగా కృతజ్ఞతాభివందనాలు తెలియచేస్తున్నాను.

నిజంగా ఇది జనరంజక బడ్జెట్. జనాభాలోని దాదాపు 90 శాతం మందికి అనుకూలమైన బడ్జెట్. అందుకే జనం జేజేలు పలికే బడ్జెట్ ఇది అని కూడా నేను అంటున్నాను. అందుకే ఈ బడ్జెట్‌ను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. ఇలాంటి బడ్జెట్‌తో రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు దేశంలో ఇనుమడింప చేస్తున్న మన ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ జనరంజక బడ్జెట్ దేశంలోనే అతి పెద్ద బడ్జెట్ అన్న విషయం అందరికీ తెలిసిందే. అంతకంటే పెద్ద విషయం ఏమిటంటే, ప్రపంచంలోని 50 *న్న దేశాల బడ్జెట్ కంటే కూడా పెద్ద బడ్జెట్ అని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. బడ్జెట్‌లో ఒక్కొక్క ప్రాధాన్యతా అంశాలకు కేటాయించి* న నిధులు చూస్తే , రాష్ట్ర సమైక్యాభివృద్ధి కోసం, పేదల అభ్యున్నతి కోసం, రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా అవతరించడం కోసం ముఖ్యమంత్రిగారు పడుతున్న తపన, అకుంఠిత దీక్ష కనిపిస్తోంది. ప్రపంచంలోనే ప్రగతిపథాన తమ దేశ రథాల్ని ముందుకు తీసుకునిపోతున్న అమెరికా, చైనా, జపాన్ తదితర దేశాలు తమ జనాభాలో అత్యధికులు చేపడుతున్న వృత్తులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రగతిపథంలోకి తీసుకునిపోతున్నారు. ప్రజల కనీస అవసరాలైన కూడు, గుడ్డ, నీడ ఈ మూడు అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజల్ని ఆర్థికంగా బలోపేతం చేకూరుస్తున్నారు. మరి, అదే విధంగా మన రాష్ట్ర రథసారధి, మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు కూడా రాష్ట్రంలో నూటికి డెభై శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి సర్ ఆర్డర్ కాటన్‌లాగా వ్యవహరిస్తున్నారు, శ్రమిస్తున్నారు అని తెలియచేస్తున్నాను.

అలాగే అధ్యక్షా, జాతిపిత మహాత్మాగాంధీగారు, రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్‌గారు, మహాత్మా జ్యోతిరావు పూలే తదితర సామాజిక విప్లవకారుల బాటలో రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి ముందుకు తీసుకునిపోవడానికి కృషి చేస్తున్నారు.

విద్య, వైద్యం, సంక్షేమంపైన దృష్టిసారించి, ప్రజల సమగ్రాభివృద్ధి కోసం సామాజిక విప్లవకారులు నడిచిన బాటలో పయనిస్తున్నారు . అంతేకాక డా . బిఆర్ అంబేద్కర్ ప్రబోధించినట్లు, సంపద సృష్టికర్తలైన శ్రామికుల చేతులలో సంపద ఉండడానికి తపిస్తున్నారు . అందుకే వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడానికి సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి హరితాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి విపక్షాల ఆటంకాలు అధిగమించి ముందుకు సాగుతున్నారు . గూడు లేనివారందరికీ పక్కా ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ పథకం, పేదలు, వృద్ధులు, వికలాంగులులకు పింఛను, మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా పావలా వడ్డీకి రుణాలు, కలలో కూడా కార్పొరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం పొందుతామని వూహించని నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ ఉద్యోగశ్రీ, పేదవర్గాలకు ఆత్మవిశ్వాసం నింపడానికి భూపంపిణీ, హిందూ, ముస్లిం, క్రిస్టియన్స్‌లోని పేదలకు కళ్యాణమస్తు కార్యక్రమాలు, ఎస్‌సి, ఎస్‌టిల అభ్యున్నతికోసం ప్రత్యేక నోడల్ ఏజెన్సీలు ఏర్పాటుచేసిన ఘనత రాష్ట్రప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేస్తున్నాను . అలాగే ఆత్మహత్యల నివారణకు రైతులు, చేనేత కార్మికులు, గిరిజనులకు సైతం పావలా వడ్డీకి రుణాలు పంపిణీ చేయాలని బడ్జెట్‌లో ప్రతిపాదించడం కొత్త రికార్డుగా చెప్పవచ్చు . దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ వర్గాలకు పావలా వడ్డీకి రుణాలు ఇస్తున్న దాఖలాలు లేవు . వచ్చే ఉగాదిపండుగ రోజున 1 కోటి 80 లక్షల కుటుంబాలకు కేవలం రు . 2 లకే కిలో బియ్యం పంపిణీ పథకం ప్రారంభించాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించడం విప్లవాత్మకమైన చర్యగా చెబుతూ, నేనే కాదు, రాష్ట్రప్రజలందరూ ఇదేభావిస్తున్నారని తెలియజేస్తున్నాను . ఎందుకంటే ఈ పథకం క్రింద , దీనిని ప్రభుత్వం చేయడం వలన జనాభాలో 5 కోట్ల మందికి పైగా ఉపయోగపడుతుంది . ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలంటే, ముందుగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉండాల్సిన అవసరం ఉంది . అంతేకాక ముందుచూపు, మానవీయ కోణంలో ఆలోచించే విజన్ ఉండాలి . మన విజన్ 2020 పేరున 420 కాదని నా అభిప్రాయం . కోట్లాదిమందికి ఉపయోగపడే విధంగా లక్షకుపైగా కోట్ల రూపాయలతో ప్రతిపాదించిన బడ్జెట్‌ను స్వాగతించాల్సింది పోయి, విమర్శించడానికి ప్రతిపక్షాలు ముందుకురావడం విచారించదగిన విషయం . తొమ్మిది సంవత్సరాలలో తాము అధికారంలో చేయలేకపోయిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలు , ముఖ్యమంత్రి డా . వైఎస్ రాజశేఖర రెడ్డిగారు ప్రారంభించినపుడు అభినందించాలని కోరుతున్నాను . రాజకీయాలలో సైద్ధాంతిక విభేదాలు సహజం . కానీ ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వాన్ని విపక్షాలు సమర్థించి సహకరించాలి . ఎన్నికల్లో మాత్రం రాజకీయాలు తప్పవు . ఆ తరువాత అన్నిపార్టీలు రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర అభివృద్ధికోసం కృషిచేయాల్సిన అవసరం ఉంది . తమిళనాడు గానీ, మహారాష్ట్ర గానీ తదితర రాష్ట్రాలలో విభేదాలు ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో సహకరించుకుంటారు . మన రాష్ట్రంలో కూడా అటువంటి వాతావరణం ఏర్పడాలని నేను కోరుకుంటున్నాను . రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని గమనించితే పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో రాష్ట్ర తలసరి వృద్ధి రేటు జాతీయస్థాయి రేటును అధిగమించింది . జాతీయ స్థాయిలో సగటువృద్ధి రేటు 8 . 73 ఉండగా, మన రాష్ట్రంలో 10 .37 శాతం ఉంది . అదేవిధంగా తలసరి ఆదాయం జాతీయస్థాయిలో 11 .77 శాతం ఉంటే, మన రాష్ట్రంలో 14 .83 శాతం పెరగడం ఆర్థిక నిపుణులకే ఆశ్చర్యం కలిగిస్తున్నది . తలసరి ఆదాయం ఏదైతే సాధించామో అది రికార్డుగా చెబుతున్నాను . ప్రభుత్వం యొక్క ప్రాథమిక ప్రాధాన్యతా కార్యక్రమం జలయజ్ఞం . మన ప్రియతమ

ముఖ్యమంత్రి డా. వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు రాష్ట్ర గ్రామీణ ఆర్థికవ్యవస్థను రూపురేఖలు మార్చడానికి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దేశంలోనే ఎక్కడాలేని విధంగా చేపట్టిన కార్యక్రమం. రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా ఆకలికి అలమటించని సమాజంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రిగారు 2004 లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంకోసం జలయజ్ఞం పేరుతో శ్రీకారం చుట్టారు. ప్రారంభంలో వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు ఎట్లా ప్రారంభం చేస్తారు ? డబ్బులు ఎక్కడనుండి వస్తాయి ? నీళ్లు ఎక్కడనుండి వస్తాయి ? అనుమతులు ఎలా సాధ్యం తదితర ప్రశ్నలు విపక్షాల నుండే కాక స్వపక్షాల నుండి కూడా వచ్చాయి. కానీ ఎవరు ఏమన్నా అనుకున్న లక్ష్యం చేరడానికి ముఖ్యమంత్రిగారు జలయజ్ఞం ప్రారంభించారు. మొదట రెండుమూడు ప్రాజెక్టులు చేపట్టాలని అనుకున్నా ప్రస్తుతం చిన్న, పెద్ద ప్రాజెక్టులు కలిపి 70 పైన ప్రారంభించడం జరిగింది. టిడిపి అధికారంలో ఉన్నపుడు చివరి సంవత్సరం సాగునీటి రంగానికి బడ్జెట్‌లో రు. 1600 కోట్లు మాత్రమే కేటాయించారు. కానీ ప్రస్తుత బడ్జెట్‌లో ఈ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ రు. 16500 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. కేవలం నాలుగు సంవత్సరాల లోపల రు. 3500 కోట్ల నుండి రు. 16500 కోట్లకు పెంచడం ఇది మామూలు విషయం కాదు. ఇది ముఖ్యమంత్రిగారి చిత్తశుద్ధికి నిదర్శనం. 2003 చివరలో అప్పటి ముఖ్యమంత్రిగారు, నేటి ప్రతిపక్ష నాయకుడుగారు మీడియా మిత్రుల నుండి ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన ప్రశ్న వస్తే వేల కోట్ల రూపాయలు ఎక్కడినుండి తెస్తామని ఎదురుప్రశ్న వేశారు. కానీ మరొక సంవత్సరంలోనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ, మన ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డిగారు ఎన్నికోట్లయినా ప్రాజెక్టులు చేపడతామని ప్రారంభించి, ఇచ్చినమాట నిలబెట్టుకుని, ఈ రోజు ప్రాజెక్టులను ముందుకు తీసుకుని పోతున్నారు. దానికి చిత్తశుద్ధి, మనోధైర్యం ఉండడమే ప్రధానమని నా అభిప్రాయం. వాళ్లు ప్రాజెక్టులు కట్టలేమని చేతులు ఎత్తివేస్తూ, ప్రాజెక్టులు చేపడుతున్న ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నాను. ఒక లక్ష కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులలో అక్కడక్కడ జరిగే పొరబాట్ల వలన ప్రాజెక్టుల లక్ష్యాన్ని దెబ్బతీసే చర్యలకు ప్రధాన ప్రతిపక్షం పాల్పడడం విచారకరం. వాళ్లు ఎన్ని విమర్శలు చేసినా జలయజ్ఞం ఆగదు, ఆగబోదు. ఆనాడు ప్రకాశం బ్యారేజ్ నిర్మించి, కోస్తాప్రాంతానికి సర్ ఆర్థర్ కాటన్ నీళ్లు అందించితే, ముఖ్యమంత్రిగారు మరో సర్ ఆర్థర్ కాటన్ గా చరిత్రలో నిలిచిపోతున్నారు. 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలు స్వయంగా చూచి ఈ బ్రహ్మాండమైన యజ్ఞానికి ముఖ్యమంత్రిగారు శ్రీకారం చుట్టారు. బియ్యంలో రాళ్లు ఉన్నాయని బియ్యం పారబోయము. అలాగే 70కి పైగా ప్రాజెక్టులు కడుతుంటే ఎక్కడో ఒకచోట ఏదన్నా పొరబాటు జరిగితే, దానిని పెద్ద బూచిగా చూపించి, విలువైన సభాసమయాన్ని వృధాచేయడం సరైన పద్ధతి కాదు. ఎప్పుడు ఈ సెషన్ జరిగినా ప్రాజెక్టుల గురించి సభాసమయం వృధా చేయడం జరుగుతోంది. ఒక విషయం మీ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను. మన దేశంలో అత్యధికంగా వెనుకబడిన మూడు జిల్లాల్లో మా మహబూబ్ నగర్ జిల్లా ఒకటి. ఒరిస్సాలో కాలహండి, బీహార్‌లో మరొక జిల్లా ఉంది. పేరు గుర్తుకు రావడంలేదు. రాష్ట్రంలో మా మహబూబ నగర్ జిల్లాను పూర్తిగా వెనుకబడిన జిల్లాగా కేంద్రప్రభుత్వం గుర్తించింది. అంతేకాక మా జిల్లాలో గట్టు, వంగూరు మండలాలు ఎడారిగా మారబోయే ప్రాంతాలుగా ఇన్‌శాట్ వన్-బి గుర్తించడం జరిగింది. అలాంటి జిల్లాపై ఈ రోజు పెద్దఎత్తున ముఖ్యమంత్రిగారు రు. 8 వేల కోట్లతో భారీ నీటిపారుదల ప్రాజెక్టులను ప్రారంభించడం జరిగింది.

ఈ రోజున జిల్లాలో అన్ని సాగునీటి ప్రాజక్టుల పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. అందులో నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాలు పూర్తయితే మా జిల్లాలో సుమారు 8 లక్షల ఎకరాలకు నీరందే అవకాశం వుంది. నిత్య కరువుతో, నిరంతర వలసలతో వుండే జిల్లా మా మహబూబ్‌నగర్ జిల్లా. మన ముఖ్యమంత్రి గారి ఆశీస్సులతో సస్యశ్యామల జిల్లాగా చరిత్ర పుటలలోకి ఎక్కబోతోంది మా పాలమూరు జిల్లా. ఆ విషయాన్ని నిరూపించబోతోంది మా మహబూబ్‌నగర్ జిల్లా.

అట్లాగే రాష్ట్రంలోని వెనుకబడిన తెలంగాణా జిల్లాలతోపాటు కోస్తా, రాయలసీమ ప్రాంతాలు కూడా జలంతో కళకళలాడబోతున్నాయి. మన ప్రతిపక్ష పార్టీలు ఈ ప్రాజక్టులను అడ్డుకోవడానికి చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో, ఈ ప్రాజక్టులు పూర్తయితే వారికి మనుగడ వుండదనే ఉద్దేశ్యంతో ధన యజ్ఞం, ధన యజ్ఞం అని గొంతు చించుకుంటున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, అరుణ అంటే మా సోదరి . ఆమెకు నా విజ్ఞప్తి ఏమిటంటే, ప్రధాన ప్రతిపక్షం ఆ రోజున యాజిటేట్ చేస్తుంటే, బడ్జెట్ మీద చర్చను ఇనీసియేట్ చేసే అవకాశం ఆమెకు ఇచ్చారు. ఆమె ఒక వేలు మా వైపు చూపిస్తే, మూడు వేళ్ళు ఆమె వైపు చూపుతాయి. మరీ ఎక్కువగా పొగడక, వున్న వాస్తవాలను మాట్లాడితే బాగుంటుంది. ఎందుకంటే ఆమె కూడా ప్రతిపక్షంలో వున్నారు.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, నేను వాస్తవాలే చెబుతున్నాను. కొంచం సేపు అయిన తరువాత వారి విషయాలు కూడా చెబుతాను. ప్రతిపక్షాల వారు ప్రాజక్టులను అడ్డుకోడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా అడ్డుకునే శక్తి వారికి లేదు. ఈ రోజు ధన యజ్ఞం, ధన యజ్ఞం అని జపం చేస్తున్నారు. అవినీతి, అవినీతి అని గొంతు చించుకుంటున్నారు. వారి హయాంలో వేల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి, ఏ ఉత్పాదక రంగంలోను ఖర్చు పెట్టకపోయినా, ప్రజలపైన భారం మోపి, వారి కార్యకర్తలు, నాయకుల పాలిట ధన యజ్ఞంగా మార్చుకున్న విషయం ప్రజలందరికీ కూడా తెలుసునని నేను మనవి చేస్తున్నాను.

ఎంతసేపూ హైటెక్, హైటెక్ అని హైటెక్ తరహాలో ప్రచారం చేసుకోవడం తప్ప బీదవారి ఆకలి వారికి తెలియదు. మన ముఖ్యమంత్రిగారు చేపట్టిన జలయజ్ఞం రేపు రాబోయే రోజులలో రైతుల పాలిట ధనయజ్ఞంగా మారబోతున్న మాట నిజమని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. వారు ఇప్పటికైనా ఆరోపణలను మాని, ప్రాజక్టుల నిర్మాణానికి కలసి వస్తే లక్షలాది మంది రైతులు హర్షిస్తారు. వీరు అవినీతి అవినీతని ఎంత గొంతు చించుకుంటున్నా, ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరు. హఠాత్తుగా వారికి ఈ రోజు వ్యవసాయం మీద ప్రేమ వచ్చింది. ఆ రోజు వ్యవసాయం దండగ అన్న వారికి ఈ రోజు రైతుల మీద ప్రేమ వచ్చింది.

ఈ కపట ప్రేమను ప్రజలు, రైతులు గమనిస్తున్నారని, మనం ఏమి చెప్పినా ప్రజలు నమ్ముతారని అనుకోవడం పొరపాటని తెలియజేస్తున్నాను. అందుకని, ప్రతిపక్షాలను ప్రాజక్టుల నిర్మాణానికి సహకరించి చరిత్రలో భాగస్వాములు కావాలని కోరుతున్నాను. లేనట్లయితే ప్రజక్టులను అడ్డుకున్నారనే నీచ చరిత్రను మూట గట్టుకుంటారని హెచ్చరిస్తున్నాను.

ప్రభుత్వంలో రెండవ ప్రాధాన్యతా అంశమైన ఇందిరమ్మ కార్యక్రమం. ఇందిరమ్మ గ్రామాలలో ఇండ్ల నిర్మాణం భారీఎత్తున చేపడుతున్నారు. ఈ రాష్ట్రంలో గుడిసెలు లేని గ్రామాలను చూడాలని, ప్రతి కుటుంబానికి ఒక పక్కా ఇల్లు నిర్మించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో సామాజిక విప్లవ నాయకురాలు దివంగత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పేరు మీద గృహ నిర్మాణ కార్యక్రమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతోంది.

2008-09 బడ్జెట్‌లో 30 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకుని ఈ రంగానికి రు.5,850 కోట్లను కేటాయించడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సంవత్సరానికి కేవలం మూడున్నర లక్షల ఇళ్లు కేటాయిస్తే, దాంట్లో సగం ఇళ్లు మాత్రమే నిర్మాణమయ్యేవి. అవి కూడా వారి కార్యకర్తలకు మాత్రమే పరిమితమయ్యేవి. డబ్బు లేని వారు, పేద వారు ఇళ్లు కట్టుకునే అవకాశం రాలేదు. అందుకే ఈనాడు లక్షలాది ఇళ్లను ఈ ప్రభుత్వం కట్టే పరిస్థితి వచ్చింది.

అందుకే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి పేద వ్యక్తికీ, ఇళ్లు లేని వాళ్లకు ఇళ్లు, అవకాశం వున్న చోట్ల ఇండ్ల స్థలాలు, పార్టీలకు అతీతంగా కట్టే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి సంబంధించి విపక్షాలు చాలా రభస సృష్టిస్తున్నాయి. గౌరవ ప్రతిపక్ష సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాలలో కూడా ఈ ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పేరిట ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. పార్టీలకు అతీతంగా ఇళ్లు ఇస్తున్నారు. వేలాది మంది ఇళ్లు కట్టుకుంటున్నారు. 45,45,749 ఇళ్ల నిర్మాణం లక్ష్యం కాగా, దాదాపుగా 20 లక్షల ఇళ్లు పూర్తవుతున్నాయి. మిగిలిన ఇళ్లు వివిధ దశలలో నిర్మాణంలో వున్నాయి.

మొన్ననే ఒక కమిటీ టూర్‌లో కొద్ది రోజుల క్రితం మేము కలకత్తా వెళ్లాము. వెస్ట్ బెంగాల్‌లో చాలా కుటుంబాలు రోడ్ల మీద కాపురాలు వుంటున్నాయి. మేము శాసన సభ్యుల హాస్టల్లో వుండడం జరిగింది, ఆ సంఘటనను కళ్లారా చూడడం జరిగింది. ఆ హాస్టల్ నుంచి బయటకు వస్తే అక్కడ బాల కార్మికులు కూడా దర్శనం ఇచ్చారు. వారికి కావాలంటే నా కెమేరాలో ఫోటోలు తీసి సాక్ష్యంగా తీసుకొచ్చాను.

శ్రీ ఎం.ఎ గఫూర్ : మేడమ్, మనం మాట్లాడేది ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించింది. ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి మాట్లాడడానికి ఆమె దగ్గర మెటీరియల్ ఏమీ వున్నట్లుగా కనిపించడం లేదు. మరి ఆమెకు టైమ్ ఎందుకు ఇచ్చారో అర్థం కావడం లేదు. దయచేసి మన రాష్ట్రానికి పరిమితమై మాట్లాడమని వారికి చెప్పండి.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, అంత పెద్ద ఎత్తున కార్యక్రమాలను చేపట్టినపుడు అక్కడక్కడ చిన్న చిన్న లోపాలు వుండడం సహజం . ఆ తప్పులను భూతద్దంలో ఎత్తి చూపి ప్రతిపక్షాలన్నీ ఇళ్ల నిర్మాణమే తప్పని ఏవేవో మాట్లాడుతున్నాయి. వారు కనుక గ్రామాలకు వెళ్లి చూస్తే ఏ విధంగా జరుగుతోందో, ఎంత గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్నారనేది తెలుస్తుంది. ఈ పథకం కనుక విజయవంతమైతే వారి ఉనికికే ప్రమాదమనే భయంతో వారు ఆ విధంగా మాట్లాడుతున్నారని అనిపిస్తుంది.

ఇందిరమ్మ గ్రామాలలో వృద్ధులకు, వితంతువులకు పెన్షన్లు ఇవ్వడం ఒక మంచి కార్యక్రమం . గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించేవారు. ఆ జన్మభూమి కార్యక్రమంలో అధికారులు

జీప్‌లో ఒక గ్రామానికి వెళితే, ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పెన్షన్ల కోసం మూగేవారు. 6 నెలలకు ఒకసారి ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లను తీసుకునేందుకు గాను అధికారుల జీప్ కొరకు ఎదురు చూసేవారు. పెన్షన్ లేని వారు దరఖాస్తులను పెట్టుకుని ఆ జీప్‌లో వచ్చే వారికి కట్టలు కట్టలుగా దరఖాస్తులు ఇచ్చేవారు. 6 నెలలకు ఒకసారి తమ గ్రామానికి వచ్చే జీప్ కోసం వారు కాపలా కాసేవారు.

మ.12.50

ఈ రోజు ప్రతీ గ్రామంలో, ఇందిరమ్మ గ్రామాల్లో అర్హులైన వృద్ధులకు, వితంతువులకు, ఫించను కార్యక్రమం జరుగుతోంది. ఈ రోజు మానవతావాది అయిన రాజశేఖరరెడ్డిగారు ఫించను విషయంలో చాలా ఉదారంగా తీసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వహయాంలో పింఛను రు.75 ఉండింది. అది కూడా ఆరు నెలలకు ఒకసారి ఉండింది. ఈరోజు రు.200లకు పెంచి నెల, నెల వారికి ఇస్తున్నారు. వారంతా దానిని ఫించను అనరు. మా నెల జీతమని అంటున్నారు. అది వారి హక్కుగా భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో 17 లక్షల మందికి మాత్రమే ఫించను ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 45 లక్షల మందికి ఫించనులు ఇవ్వడం జరుగుతోంది. వచ్చే సంవత్సరం మార్చ్ లోపల 60 లక్షల మందికి ఫించను ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని తెలియచేసినందుకు సంతోషంగా ఉంది. దీనికిగాను బడ్జట్‌లో రు.1,390 కోట్లు కేటాయించారు. మహిళా సాధికారత మొదలు పెట్టారు. మహిళా స్వయం సహాయక సంఘాల గురించి ఒక్కమాట చెప్పదలచాను. దేశంలో మొట్టమొదట ప్రారంభించింది దివంగత ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారి హయాంలోనే ప్రారంభించారు. అప్పుడు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నేదురుమల్లి జనార్ధనరెడ్డిగారు ఉన్నారు. వారు నెల్లురు జిల్లాలో పొదుపు లక్ష్మి పేరుతో మహిళా సంఘాలు ప్రారంభించారు. ఈ ఘనత అప్పుడు ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వానిదే. కానీ టి.డి.పి వారు తాము ప్రారంభించామని ఎప్పుడూ గొప్పలు చెబుతున్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌కి సంబంధించి వారు ప్రారంభించిన చరిత్ర చెప్పాలంటే చాలా ఉంది. వారి హయాంలో ఈ సంఘాలకు లోన్స్ ఇప్పిస్తామనీ, ఇంకేమో చేస్తామని ఆశలు చూపించి, పెద్ద పెద్దగా సభలు ఏర్పాటు చేసి బస్సులలో, లారీలలో ప్రభుత్వ డబ్బులు వినియోగించి మీటింగ్‌కి జనాన్ని రప్పించే ప్రయత్నం చేశారు. ఏ రోజూ సహాయం వారు చేయలేదని నా అభిప్రాయం. ఈ రోజు వారికి ఆ నిజాన్ని ఒప్పుకోవడంలో ఎటువంటి తప్పు లేదు. ముఖ్యమంత్రిగారు గ్రామాలలో పేదరికాన్ని నిర్మూలించడానికి, మహిళా సెల్ఫ్ సహాయక సంఘాలను లక్ష్యంగా పెట్టుకొని ప్రోత్సహిస్తున్నారు. మహిళా సంఘాల విషయంలో పెద్ద ఎత్తున బ్యాంకులు రుణాలు అందించే కార్యక్రమం ఈ రోజు జరుగుతోంది. గత ప్రభుత్వం మహిళల గురించి ఎంతో చేశామని చెప్పారు. వారి హయాంలో బ్యాంకుల ద్వారా రు.1,000 కోట్ల రుణాలు అందించే కార్యక్రమం చేస్తే ఈ రోజు మన ముఖ్యమంత్రి 2006-07కి రు.3,63,87,000, 2007-08వ సంవత్సరానికి రు.527 కోట్లు బ్యాంకులకు లక్ష్యాన్ని నిర్దేశించి అమలుచేయడం జరుగుతుంది. 2008-09 సంవత్సరంలో ఈ స్వయం సహాయక సంఘాలకు రు.10,000 కోట్లు రుణాలు పొందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈరోజు ఈ విషయానికి రాష్ట్రంలో ఉన్న మహిళలు హర్షాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ రోజు మహిళలు స్వశక్తి మీద ఆర్థికంగా బలపడాలని ముఖ్యమంత్రిగారు ముందుకుసాగుతున్నారు. మహిళలు డిపెండెంట్‌గా కాకుండా ఇండిపెండెంట్‌గా ఉండాలని ఒక గొప్ప అవకాశాన్ని మహిళలకు కల్పించారు. అదే పావలా వడ్డీకి రుణాలు. సకాలంలో రుణాలు చెల్లించి పావలా వడ్డీ పొందాలని ప్రతీ మహిళ సంఘాలలోని లేని మహిళలని ప్రోత్సహించి కొత్త సంఘాలను ఏర్పాటు చేసుకొంటున్నారు. స్వయం సహాయక సంఘాలలో ఉన్న సభ్యులకు ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటున్న

వారికి బ్రిడ్జిలోన్స్ ద్వారా రు.10,000, రు.20,000 బ్యాంకుల ద్వారా పావలా వడ్డీకి రుణాలు ఇస్తున్నారు. ఈ రోజు ఇళ్లు నిర్మించుకొన్నవారు అప్పులపాలు కావద్దనే ఉద్దేశ్యంతో మహిళా సంఘాలలోని మహిళలను పటిష్టం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం మంచిదే.చాలా సంతోషకరమైనది. పావలా వడ్డీతో మహిళా సాధికారత వస్తుందనీ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పవచ్చు. ఈ రోజు నిరుపేదలకు భూమిలేని వారికి భూమి పంపిణీ, భూమి లేని నిరుపేదలకు భూమి పంపిణీ చేయాలనేదే చారిత్రాత్మక నిర్ణయం ప్రభుత్వం చేపట్టింది. భూమి కోసం ఈ రోజు నక్సలైట్ల పోరాటం, తెలంగాణా సాయుధ పోరాటం జరిగింది. ఇప్పటికీ వామపక్షాలు, దళిత సంఘాలు పోరాటం చేస్తున్నాయి. సహజంగా అభ్యుదయవాది అయిన ముఖ్యమంత్రి పేదవారికి భూమి పంపిణీ చేయాలని నిర్ణయించి, ఇప్పటికే నాలుగు విడతలుగా, 4,33,000 మందికి భూమిని పంపిణీ చేయడం జరిగింది. దీని వల్ల సమాజంలోని పేదలకు ఇతరులతో సమానంగా హోదా వస్తోంది. ఒక ఎకరం ఉన్న రైతు కూడా లక్షాధికారినని చెప్పే అవకాశం మన ముఖ్యమంత్రి కల్పించారని ఆత్మ విశ్వాసంతో వారంతా అంటున్నారు. అందుకు భావితరాల వారు గుర్తించుకోదగిన విధంగా భూ పంపిణీ విషయంలో ముఖ్యమంత్రిగారు చరిత్రలో నిలుస్తారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగించడానికి అహర్నిశలు ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ భూమి పంపిణీ విషయంలో టిడిపి., కలలో కూడా ఊహించలేదు. మరొక ముఖ్యమైన కార్యక్రమం రాజీవ్ ఉద్యోగశ్రీ. నిరుద్యోగులు ఎవరూ కూడా ఉద్యోగాలు లేవని బాధ పడకూడదని ముఖ్యమంత్రిగారి తపన. నిరుద్యోగులలో నిరాశ, నిస్పృహలు పారద్రోలాలని ప్రభుత్వ యువత స్ఫూర్తి దాత అయిన రాజీవ్ గాంధి పేరున రాజీవ్ ఉద్యోగశ్రీ పథకం ప్రారంభించింది. నిరుద్యోగులకు వృత్తి విద్యలో శిక్షణ ఇవ్వడమేకాకుండా ఉపాధి కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశ్యం. 2008-09 సంవత్సరాన్ని ఉపాధి హామీ సంవత్సరంగా ప్రభుత్వం ప్రకటించింది. 10 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. బడ్జట్‌లో రాజీవ్ ఉద్యోగ శ్రీకి రు.130 కోట్లు కేటాయించారు. చేనేత కార్మికులను ఆదుకోవడానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. చేనేత కార్మికుల ఆత్మహత్యలు నివారించడానికి పావలా వడ్డీకి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జట్‌లో ఈ వర్గాలకు, చేనేత కార్మికుల వర్గాలకు రు.34.40 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. పావలా వడ్డీకి రు.16.90 లక్షలు కేటాయించడం జరిగింది. ప్రభుత్వం చేపట్టిన దానిలోనిదే ముఖ్యమైనది, పేదలకు ఉపయోగపడేది రాజీవ్ ఆరోగ్యశ్రీ. ఈ రోజు సంస్కరణల పేరు మీద తెలుగుదేశం పార్టీ ఆసుపత్రులను పట్టించుకోలేకపోవడంవల్ల పెద్ద జబ్బులకు వైద్యం అందని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు మెరుగుపడాలనే ప్రయత్నం చేస్తూనే, మరొక ప్రక్క పేదవారు వైద్యం అందకుండా చనిపోరాదనే ఉద్దేశ్యంతోనే రాజీవ్ ఆరోగ్య శ్రీని ప్రారంభించడం జరిగింది. దాదాపు 40కి పైగా రోగులకు కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం లభిస్తుంది. తెల్ల కార్డు ఉంటే చాలు, పైసా ఖర్చు లేకుండా గుండె ఇతర ఆపరేషన్స్ చేసుకోడానికి వారికి అవకాశం కలుగుతోంది. ఒక్కో ఆపరేషన్‌కి రు.2 లక్షల వరకూ ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఇస్తుంది. ఈ రోజు ప్రభుత్వం చేస్తున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా పథకం, గ్రామీణ ప్రాంతాల్లోని బీద ప్రజలకు ఒక వరం లాంటిది. కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యాన్ని అందించి ప్రాణాలు కాపాడతారాఅని ఎవరైనా వస్తారాఅని ఏనాడూ ఊహించనివారికి ఈ రోజు ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య భీమా పథకానికి ఈ రోజు ప్రభుత్వం అమలుచేస్తున్న దీని ద్వారా వేలాది మంది ప్రాణాలు కాపాడుకోగలుగుతున్నారు. అందులోని ప్రతి ఒక్కరి మనసులో ఈ రోజు ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నారంటే, అతిశయోక్తి కాదు.

మ.1.00

వచ్చే ఏప్రిల్ 5వ తారీఖు నుంచి రాష్ట్రమంతటా ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో వుంది. అందుకే ఈ బడ్జెట్‌లో రు. 450 కోట్లు ఈ పథకానికి ప్రభుత్వం కేటాయించింది. ఈ పథకాన్ని విమర్శించడం అత్యంత దారుణం. అంటే వైద్యం అందక పేదవారు చనిపోవాలని వారి ఉద్దేశమా అధ్యక్షా? అట్లాగే నెంబర్ 108 అంబులెన్సుల ద్వారా ఎంతోమంది వెంటనే వైద్య సేవలు పొందగలగడం అభినందనీయం. అట్లాగే నెంబర్ 104 మొబైల్ హాస్పిటల్స్‌ను కూడా ఏర్పాటు చేసి బీదవారికి వైద్యం చేరువ చేయడం హర్షణీయం. ఆరోగ్యమే మహాభాగ్యం అనేవిధంగా అర్హులైన వేలాది పేద రోగులకు ముఖ్యమంత్రి గారు ఆర్థిక సహాయాన్నందించి వారికి ప్రతి ఏటా కోట్ల రూపాయలు మంజూరు చేయడం సంతోషదాయకమైన విషయం. సిఎమ్ రిలీఫ్ ఫండ్ ద్వారా మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు గత నాలుగు సంవత్సరాల్లో రు. 296 కోట్ల ఆర్థిక సహాయంతో పేద ప్రజల ప్రాణాల్ని కాపాడితే గత ముఖ్యమంత్రి ఏం చేశారు? వారి హయాంలో కేవలం రు. 35 కోట్లు మాత్రమే అందు కోసం ఖర్చు చేశారు. దీనిని బట్టి పేద వర్గాల వారి పట్ల ఎవరికి చిత్తశుద్ధి వున్నట్లు అధ్యక్షా? వారికి పేదల గురించి మాట్లాడడానికి అర్హత కూడా లేదని తెలియజేస్తున్నాను. ఈ రోజు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం అనేది నిరుపేదలు ఆకలితో వుండకూడదన్న ముఖ్యమంత్రి గారి ఆలోచనలో నుంచి వచ్చిన మరొక అద్భుత పథకం. ఈ పథకం ద్వారా కోటి 82 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రభుత్వం ప్రారంభించనున్న ఈ పథకాన్ని తెలుగుదేశం పార్టీ వారు తాము అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని అమలు చేస్తామని చెప్పడం విడ్డూరంగాను, హాస్యాస్పదంగానూ వుంది. ఆ పథకాన్ని ఈ ప్రభుత్వం రాబోయే ఉగాది నాడు అంటే ఏప్రిల్ ఏడవ తేదీన ప్రారంభించాలని నిర్ణయించడం జరిగింది. ఈ బడ్జెట్‌లో ఆ పథకానికి రు. 1980 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ పథకం ప్రారంభమైతే తెలుగుదేశం పార్టీ అడ్రస్ గల్లంతయ్యే ప్రమాదమున్నది. ఇక ఎస్సీ సంక్షేమాన్ని గురించి పట్టించుకున్నది అప్పుడూ, ఇప్పుడూ కాంగ్రెస్ పార్టీనే. ఇంకా చెప్పాలంటే ఎస్సీల సంక్షేమం గురించి పట్టించుకున్న ఛాంపియన్ ఎవరంటే మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్. గారే అని చెప్పవచ్చు. ఈ వర్గానికి ప్రభుత్వం అన్ని రంగాల్లో పెద్ద పీట వేసింది. అందుకే ఎస్సీల సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో రు.1293 కోట్లు కేటాయించింది. ఇక గిరిజన, మైనారిటీల సంక్షేమానికి కూడా ఆది నుంచీ పట్టించుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన గిరిజన హక్కుల చట్టం ప్రకారం ఏజన్సీ ప్రాంతాల క్రింద భూమి హక్కులు ఇచ్చేందుకు కార్యాచరణను ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. ఒక్కో కుటుంబానికి పది ఎకరాల భూమిని పంపిణీ చేయాలనేది ఒక చరిత్రాత్మకమైన నిర్ణయం. అదేవిధంగా వారికి పావలా వడ్డీకే రుణాలు ఇవ్వాలని నిర్ణయించడం కూడా ఎంతో సంతోషించాల్సిన విషయం.ఈ బడ్జెట్ లో గిరిజన సంక్షేమానికి రు.440 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. అట్లాగే మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీనేరక్ష. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనారిటీల అభ్యున్నతి సాధ్యమౌతుంది. వీరి సంక్షేమానికి ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం రు. 177 కోట్లు కేటాయించడం జరిగింది. అన్ని వర్గాల సంక్షేమం లాగే బీసీల సంక్షేమం పట్ల కూడా ప్రభుత్వం సరియైన న్యాయం జరుపుతుంది. బీసీల సంక్షేమ విషయంలో ప్రభుత్వం తగిన బడ్జెట్ కేటాయించలేదనేది అవాస్తవం. జనాభాలో 50 శాతం పైగా వున్న బీసీ వర్గాలకు అన్ని పద్దులలో కూడా సగం వాటా వస్తుంది. ఆ విధంగా చూస్తే ప్రస్తుత బడ్జెట్‌లో రు. పది వేల కోట్లకు పైగా నిధులు బీసీలకు నేరుగా చేరుతాయని చెప్పవచ్చు. బీసీలకు కేటాయించిన బడ్జెట్ రు. 353 కోట్లయితే , బీసీల స్కాలర్‌షిప్పులకు రు. 100 కోట్లు, ట్యూషన్ ఫీజుల రీయింబర్స్‌మెంటు కోసం రు. 150 కోట్లు, కాలేజీ బాలికల హాస్టళ్లకు రు. 20 కోట్లు మొత్తం రు. 623 కోట్లు అవుతాయి. మహిళా సాధికారత పద్దులో బీసీల

వాటా రు.328 కోట్లు, అట్లాగే రైతులకు పావలా వడ్డీ పథకానికి రు. 160 కోట్లు, గృహనిర్మాణ పథకం వాటా రు. 2,425 కోట్లు, రాజీవ్ ఉద్యోగశ్రీ వాటా రు. 65 కోట్లు, రాజీవ్ యువశక్తి వాటా రు. 43 కోట్ల 53 లక్షలు, స్వయం సహాయ సంఘాల రుణాల వాటా రు. ఐదు వేల కోట్లు, ఆరోగ్యశ్రీ వాటా రు. 228 కోట్లు, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకంలో వాటా రు.990 కోట్లు చేనేతకారులకు ఆర్థిక సహాయం అందించడానికి రు.34 కోట్ల46 లక్షలు, అదేవిధంగా పావలా వడ్డీ క్రింద చేనేతకారులకు రు.16 కోట్ల 09 లక్షలు, ఈవిధంగా లెక్కిస్తూ పోతే బడ్జెట్‌లో బీసీలకు రు. పది వేలకు పైగా కేటాయించారని చెప్పొచ్చు. ఇక గ్రామీణపట్టణాభివృద్ధి రంగాలకు సమ ప్రాధాన్యత ఇచ్చి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రజల అవసరాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఈ బడ్డెట్‌లో పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు గతంలో కంటే 68 శాతం అధికంగా అంటే రు. 3,838 కోట్లు కేటాయించడం జరిగింది. అలాగేపట్టణాభివృద్ధికి 70 శాతం అధికంగా , అంటే రు.3,138 కోట్లు కేటాయించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో వ్యవసాయ వస్తూత్పత్తి, ఉత్పాదన పథకాలలో సముచిత కేటాయింపులు చేయడం కూడా చాలా సంతోషించదగ్గ పరిణామం. గత నాలుగు సంవత్సరాల క్రితం ఆహారధాన్యాల ఉత్పత్తిలో ఆరవ స్థానంలో వున్న మన రాష్ట్రం 2005-06లో మూడవ స్థానానికి చేరుకోవడం చాలా సంతోషించదగ్గ పరిణామం. ప్రస్తుత సంవత్సరానికి మన రాష్ట్రం యొక్క ఆహారధాన్యాల ఉత్పత్తిని 180 లక్షల మెట్రిక్ టన్నులుగా అంచనా వేయడం చూస్తే మన రాష్ట్రం రికార్డు సృష్టించిందనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రధాన ప్రతిపక్షనాయకులు అనువుగాని కాలంలో ఏరువాక చేపడితే ఏమైందో మనం చూశాం. ఆయన ఎక్కడ కాలు పెడితే అక్కడ వరదలొచ్చాయి. అలాంటి పరిస్థితిరాకుండా వుంటే దేశంలోనే అత్యధిక ఉత్పాదకత సాధించి దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానానికి చేరుకున్నా ఆశ్చర్యం లేదని నా అభిప్రాయం. ప్రభుత్వం రైతాంగానికి పావలా వడ్డీకే పంట రుణాలు ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రైతాంగానికి పెద్ద ఊరట. ఈ రోజున రైతు పంటలు పండించుకోవడానికి తెచ్చుకున్న అప్పులపై వడ్డీ భారం మోయలేక అప్పుల పాలౌతున్న రైతాంగాన్ని పావలా వడ్డీతో పంట రుణాలిచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రి గారు బడ్జెట్‌లో రు. 310 కోట్లు కేటాయిచడంరైతాంగానికి పెద్ద వరం. వ్యవసాయం, వ్యవసాయానుబంధ రంగాలలో నాలుగు శాతం అభివృద్ధిని సాధించడం కోసం ఈ రోజు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం ద్వారాకేంద్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందించి వివిధ ప్రాంతాలలోని రైతులు పండించే పంటలకు తగు ప్రాముఖ్యత ఇచ్చే విధంగా ఈ పథకానికి రు. 1400 కోట్లను కేటాయించడం జరిగింది. అట్లాగే వ్యవసాయానుబంధ రంగాలైన పశు సంవర్థక,మత్స్య, పాడి పరిశ్రమ రంగాలలో ఉపాధి, ఉత్పాదకత పెంపొందించడానికి ముఖ్యమంత్రి గారి ప్రత్యేక ప్యాకేజి క్రింద చేపట్టిన పశుక్రాంతి కార్యక్రమం ముఖ్యమైనది. ఈ పథకం క్రింద 50 శాత సబ్సిడీ క్రింద బ్యాంకు రుణాలతో మేలు జాతి గేదెలు, ఆవులు పంపిణీచేసి మేత కూడా సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుంది. ఆవిధంగా గ్రామీణ పాడి పరిశ్రమను అభివృద్ధిపరచడానికి ప్రభుత్వం ఒక ప్రక్క కృషి చేస్తూనే మరొకప్రక్క వారిని ఆర్థికంగా పటిష్టపరుస్తూ వారికి ఆర్థిక సహాయాన్నందించడం జరుగుతున్నది. ఇక విద్యుత్ విషయానికి వస్తే ముఖ్యమంత్రి గారు 2004 సంవత్సరంలో రు.1300 కోట్ల విద్యుత్ బకాయిలను మాఫీ చేయడమేకాకుండా ప్రతి సంవత్సరం వెయ్యి యూనిట్ల వరకు రైతులకు ఉచితంగా ఇవ్వడం అభినందనీయం. కరెంటు తీగలపై బట్టలు ఆరవేసుకోవటానికే తప్ప దానిలో కరెంటు వుండదన్న వారు కూడా తాము అధికారంలోకి వస్తే రైతులకు తొమ్మిది గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తామని ప్రకటించడం హాస్యాస్పదం.

నీళ్లను రైతులు నమ్మే పరిస్థితుల్లో వున్నారా? ఆరోజు తొమ్మిది సంవత్సరాలు వరుసగా ఏలిన వీళ్లు ఆనాడు రైతులు బిల్లులు చెల్లించలేకపోతే , అలమటిస్తూ కరువుతో అల్లాడిపోతూ రైతులు చెల్లించలేకపోతే పొలాలకు వెళ్లి స్టార్టర్స్ పీకేసి, వైర్లు కోసిన విషయాన్ని రైతులు మరచిపోతారా? వీళ్లు అధికారంలో ఉన్నన్ని రోజులూ కరువే, ఏ బావిలో, ఏ బోరులో నీళ్లు లేవు. ఎక్కడ చూసినా ఎండిపోయిన బావులు, ఎండిపోయిన బోర్లే . విద్యుత్ డిమాండు ఆరోజు తక్కువే వుంది. అటువంటి సమయాల్లోనే రెండు, మూడు గంటలు కూడా కరెంటు సరిగ్గా ఇవ్వలేని వీళ్లను ప్రజలు ఏవిధంగా నమ్ముతారనుకుంటున్నారు? గత నాలుగు సంవత్సరాల నుంచి మంచి వర్షాలు కురిసి, ఎండిపోయిన బోర్లు, బావుల్లోకి నీళ్లు రావడం, కొత్తగా ఎంతోమంది రైతులు బోర్లు వేసుకుని, పంటలు వేసుకోవడం వల్ల ఈనాడు విద్యుత్ డిమాండ్ అధికంగా వున్నా ఏడుగంటల పాటు రైతులకు ఉచితంగా విద్యుత్‌ను ఇస్తూ, రాజశేఖర్‌రెడ్డిగారు ఈనాడు రైతు గుండెల్లో ' రైతు బాంధవుడు ' అనే స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పటికిప్పుడు రైతు పేరు ఎత్తుకుని నమ్ముతారనుకుంటే వాళ్లు పప్పులో కాలేసినట్లే . ఇప్పటికైనా ప్రజలు నమ్మే మాటలు చెప్పండి. మళ్లీ మళ్లీ మీ చేతుల్లో మోసపోయే పరిస్థితుల్లో ప్రజలు లేరనే విషయాన్ని గ్రహిస్తే మంచిది.

ప్రస్తుతం విద్యుత్ సంస్థల సంవత్సర ఉత్పాదకతా సామర్థ్యం 12399 మెగావాట్లుంటే, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచవలసిన ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం 8945 మెగావాట్ల అదనపు ఉత్పాదకతా సామర్థ్యాన్ని పెంచే లక్ష్యాన్ని ప్రభుత్వ రంగంలోని జెన్కోకు అప్పగించడం జరిగింది. దీంట్లో భాగంగా మహబూబునగర్ జిల్లాలో గల మా గద్వాల్ నియోజకవర్గ పరిధిలో గల జూరాల హైడల్ ప్రాజెక్టు ఒకటవ స్థాయి యూనిట్ క్రింద 234 మిలియన్ యూనిట్లు, కొత్తగా లోయర్ జూరాలలో ఇంకొక 234 మిలియన్ యూనిట్ల సామర్థ్యం గల ప్రాజెక్టు ఒకటి పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధంగా వుంది. ఇంకొకటి శంకుస్థాపనకు సిద్ధంగా వుందని తెలియజేస్తున్నాను. మా ప్రాంతంలో 500 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయని తెలియజేయడానికి సంతోషం వ్యక్తం చేస్తున్నాం .

ఇక ఐ.టి. రంగానికి వస్తే – ఐటి అంటే మేము నాటిన చెట్టు అని ప్రధాన ప్రతిపక్షం వాళ్లు అంటారు. కేవలం చెట్టు నాటితే సరిపోదు . వాళ్ల హయాంలో 'క్లీన్ అండ్ గ్రీన్ ' పథకం క్రింద అనేక చెట్లు నాటారు. అవి ఈనాడు ఎక్కడున్నాయి? నీళ్లు పోయక చచ్చిపోయాయి, ఎండిపోయాయి. మీరు చేసిన ప్రాణం లేని ఐ.టి. బొమ్మకు ప్రాణం పోసింది నేటి ముఖ్యమంత్రిగారు కాదా? అని అడుగుతున్నాను. హైటెక్కును చూసి మురిసిపోయారు. కొత్తగా వస్తున్న 40 ఆర్థిక మండళ్ల ద్వారా జరిగే అభివృద్ధి, దాని ద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న పరిస్థితి ని చూసి ఓర్వలేక ఆరోపణలు చేసి తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నం చేయడం బాధాకరం . అభివృద్ధి జరుగుతున్నపుడు అభినందిస్తే ప్రజలు మిమ్ములను నమ్మే పరిస్థితి ఉంటుంది. ఈరోజు ప్రధాన ప్రతిపక్షం ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకునే ప్రయత్నం చేయకూడదని కోరుతున్నాను.

పారిశ్రామికంగా దేశంలోనే మనరాష్ట్రాన్ని పారిశ్రామిక రాష్ట్రాలలో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయం . వివిధ రంగాలలో విదేశీ పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించడం

కోసం ప్రభుత్వం రాష్ట్రంలో 71 ఆర్థిక మండళ్లు ఏర్పాటు చేయడం, వీటిల్లో ఇప్పటి వరకు 49 ఆర్థిక మండళ్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షదాయకం . ఈ ప్రత్యేక మండళ్ల ద్వారా దాదాపు 25 లక్షల మందికి ఉపాధి అవకాశాలు రావడం చాలా సంతోషకరమైన విషయం .

నిరుపేద కుటుంబాలు ఈనాడు తమ పిల్లలకు చదువు చెప్పించుకోలేని దైన్య పరిస్థితుల్లో వున్నాయి. అలాంటి విద్యార్థులు విద్యను కోల్పోకుండా దేశంలోనే మొట్టమొదటిసారిగా మన ప్రభుత్వం కుల, మత వర్గ రహితంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టడం అభినంద నీయం . ఈ బడ్జెటులో వీళ్ల స్కాలర్‌షిప్పుల కోసం రూ. 25 కోట్లు కేటాయించడం ఆనందదాయకం . యస్సీ, యస్టీలకు చెందిన అర్హులైన విద్యార్థులందరికీ ప్రభుత్వం స్కాలర్‌షిప్పులు అందజేస్తున్నట్లుగానే వెనుక బడిన తరగతులు, అల్ప సంఖ్యాక వర్గాలలో అర్హులైన విద్యార్థులందరికీ స్కాలర్‌షిప్పులు ఇవ్వడం కోసం ఈ బడ్జె టులో రూ. 423 కోట్లు కేటాయించడం జరిగింది. అలాగే ట్యూషన్ ఫీజు రీయంబర్స్‌మెంటు విషయంలో కూడా యస్సీ, యస్టీ లకు సమానంగా వెనుకబడిన తరగతులు, అల్పసంఖ్యాక వర్గాల విద్యార్థులు పొందడానికి గాను గతంలో వున్న రూ. 50 కోట్ల బడ్జెటును ఇప్పుడు రూ. 185 కోట్లకు పెంచడం ఎంతైనా ప్రశంశనీయం అధ్యక్షా . వెనుకబడిన తరగతుల హాస్టల్ విద్యారులకు ఇచ్చే డైట్ ఛార్జీలను ప్రభుత్వం గత ఒకటిన్నర సంవ త్సరం క్రితం 25 శాతం పెంచినా, తిరిగి మూడో తరగతి నుంచి ఏడో తరగతి విద్యార్థులకు 40 శాతం, అలాగే 8వ తరగతి నుంచి 10 వ తరగతి విద్యార్థులకు 30 శాతం పెంచాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకర మైన విషయం . అలాగే హాస్టల్ విద్యార్థులకు ఇప్పటి వరకు ఇస్తున్న రెండు జతల యూనిఫారంలకు బదు లుగా నాలుగు జతల యూనిఫారం లను ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో గొప్పది. ప్రధాన ప్రతి పక్షం వారికి వారు అధికారంలో వున్నపుడు హాస్టళ్ల పరిస్థితి కనబడలేదు. ఆరోజు కనబడలేదా అని అడుగుతు న్నాను. ఆరోజు మీరు హాస్టల్ విద్యార్థులకు ఎందుకు సదుపాయాలు కల్పించలేకపోయారు? ఈరోజు ఏమైనా హాస్టల్స్ కొత్తగా వచ్చాయా? గతంలో వున్న హాస్టల్సే కదా ఇవి. ఈరోజు ప్రభుత్వం చిత్తశుద్ధితో హాస్టల్ విద్యా ర్థులకు సరైన వసతులు కల్పిస్తూ, జూన్ నాటికి టాయిలెట్స్ నిర్మాణాలు పూర్తి చేయాలనే పెద్ద కార్యక్రమం తీసుకోవడం జరిగింది. గతంలో మన స్పీకర్‌గారు హాస్టల్స్‌లో వున్న పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రతి ఎమ్మెల్యే కూడా తమతమ నియోజకవర్గాలలోని హాస్టల్స్‌లో ఒకరోజు నిద్ర చేయాలని సూచించడం జరిగింది. దాని ప్రకారం మేము కూడా మా నియోజకవర్గంలోని గర్ల్స్ హాస్టల్‌లో నిద్ర చేయడం జరిగింది. రాత్రంతా వాళ్లతో మాట్లాడి అక్కడ వాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాం, ఆ సమస్యలను పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. తొందరలో సఫలం అవుతామనే విష యాన్ని మనవి చేస్తున్నాను.

ప్రతి నియోజకవర్గంలో కూడా వెనుకబడిన తరగతులకు చెందిన కాలేజీ విద్యార్థినుల కోసం ఒక హాస్టలును నిర్మించాలని బడ్జెటులో రూ. 20 కోట్లు కేటాయించడం గొప్ప విషయం . పదో తరగతి తర్వాత చదువుకోవడానికి వసతులు లేక చదువు మానేసిన అమ్మాయిలకు ఇది శుభవార్తే. పదో తరగతి తర్వాత కాలేజీ లకు పంపడానికి తల్లిదండ్రులు ఇష్టపడక అమ్మాయిలను చదువు మాన్పించడం జరగుతోంది. దీనివల్ల అమ్మా యిలు చదువుకోవాలని ఉన్నా పై చదువులకు పోలేక ఇంటి దగ్గరే వున్న పరిస్థితులు వున్నాయి. వెనుకబడిన ప్రాంతాలలో ఒక ప్రభుత్వ మహిళా జూనియర్ మరియు డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. కనీసం మహిళా ఎమ్మెల్యేలు ఉన్న చోటైనా సరే, అవసరాన్ని బట్టి ప్రభుత్వ మహిళా జూనియర్ మరియు డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారిని కోరుతు

న్నాను. ఈ సంవత్సరం బడ్జెటులో రూ. 15 కోట్లు కేటాయించి కర్నూలు, మహబూబ్‌నగర్ మరియు శ్రీకాకుళం జిల్లాలలో మూడు యూనివర్శిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఈ విషయం చాలా హర్షించదగ్గది. మాలాంటి వెనుకబడిన మహబూబు నగర్ జిల్లాలో యూనివర్శిటీ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం . ఇరిగేషన్ పరంగా, విద్యుత్ పరంగా మరియు ఇతర రంగాలలో అభివృద్ధి చెందుతున్న మా జిల్లా, ఈ యూనివర్శిటీ ఏర్పాటు చేయడం వల్ల విద్యాభివృద్ధి కూడా జిల్లాలో జరుగుతుందని తెలియజేస్తున్నాను. అయితే ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారికి ఒక విన్నపం చేస్తున్నాను. మహబూబునగర్ జిల్లాలో ఒక యూనివర్శిటీ ఏర్పాటు చేయడానికి ఈ బడ్జెటులో కేటాయింపులు కూడా చేయడం జరిగింది . మహబూబునగర్ జిల్లాలో మొట్టమొదట ప్రభుత్వ డిగ్రీ కాలేజీని స్థాపించింది మా గద్వాల్ నియోజకవర్గంలోనే.

మ. 1.20

ఇప్పటివరకూ అక్కడ విద్యాపరంగా ఎలాంటి అభివృద్ధి జరగలేదు. ఇప్పుడు అక్కడ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వచ్చింది. గద్వాల నియోజకవర్గంలో జూరాల హెడ్ వర్క్స్ జరుగుతున్నాయి. దాని ద్వారా ఇతర డ్రింకింగ్ వాటర్ ఇతర గ్రామాలకు రావడానికి అవకాశం ఉంటుంది. అలాగే నెట్టెంపాడు, రెండు హైడెల్ ప్రాజెక్ట్స్ నిర్మించడం జరుగుతోంది. ఒక ప్రాజెక్ట్‌కు వచ్చే నెల ఇనాగరేషన్ ఉంది. దాదాపు రెండు హైడల్ ప్రాజెక్ట్స్ 500 మెగావాట్ల విద్యత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. అదే విధంగా 12 మెగావాట్లతో ఒక థర్మల్ ప్రాజెక్ట్ కూడా రాబోతుంది. అతి పెద్ద రైల్వే జంక్షన్ ఉన్నటువంటి నియోజకవర్గం గాద్వాల్ నియోజకవర్గం. మహబూబ్‌నగర్ జిల్లా విద్యాపరంగా అభివృద్ధి చెందాలంటే ఈ యూనివర్సిటీని గద్వాల్‌లో ఎర్పాటు చెయ్యాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. జిల్లాలో విద్యలో పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం గద్వాల్ నియోజకవర్గం. వనపర్తి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ విద్యాపరంగా అభివృద్ధి చెందాయి. జడ్చర్ల హైదరాబాద్ నగరానికి దగ్గరలో ఉన్న ప్రాంతం. అక్కడి కంటే ఈ యూనివర్సిటీ గాద్వాల్‌లో ఏర్పాటు చేయడం వల్ల బ్యాక్‌వర్డ్ నియోజకవర్గాలు విద్యా పరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలుపుతున్నాను.

ఇక అనాథశరణాలయాల గురించి చెబుతాను. ఇది ఎవరూ ఊహించని విషయం. దిక్కులేని అనాధలను ఆదుకోడానికి దశల వారిగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అనాథ శరణాలయాలు ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించడం చాలా హర్షించదగ్గ విషయం. ఈ అనాథశరణాలయాల ఏర్పాటు కోసం 22 కోట్ల 50 లక్షల రూపాయలు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం. " మాకు ఎవరున్నారు'' అనుకునే వారికి ఈ అనాథశరణాలయాలు ఉపయోగపడతాయని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, ఇంకొక విషయం. గ్రామాలలో జరుగుతున్నటువంటి థర్డ్ ఫేజ్ ఇందిరమ్మ గృహాల నిమిత్తం ట్రైనింగ్ క్యాంప్స్ పెట్టి గ్రామాలలో అర్హులైన వారిని గుర్తించడానికి పెద్ద ఎత్తున ప్రభుత్వం ఒక కార్యక్రమం చేపట్టింది. ఆ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామ కమిటీల గురించి అందరూ విమర్శలు చేశారు. ఆ రోజు ప్రతి ఫస్ట్ ఫేజ్‌లో కంప్లీట్‌గా అధికారుల మీద వదిలివేయడం జరిగింది. ప్రజాప్రతినిధులను భాగస్వాములను చెయ్యలేదు. ఫస్ట్ ఫేజ్‌లో ఈ ప్రోగ్రామ్ చాలా డల్‌గా సాగింది. సెకెండ్ ఫేజ్ స్టార్ట్ అయ్యింది. అంతకు ముందు కొంత మంది రకరకాల కారణాల చేత ఇళ్లు కట్టుకోలేని వారందరూ, మేము కట్టుకుంటామని ముందుకు వచ్చారు. గ్రామాలలో పెద్దఎత్తున పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇందిరమ్మ గ్రామ కమిటీలలో ఆ గ్రామాల సర్పంచ్‌లు, ఎం.పి.టి.సిలు అందరూ మెంబర్స్‌గా ఉంటారు. ఆ కమిటీలో

ఉన్నటువంటి వారికి సరైన అవగాహన ఉంటుంది. ప్రభుత్వం చేసే ఈ కార్యక్రమాన్ని రసాభాస చేసే విధంగా ప్రతిపక్షాలు కుట్ర పన్నుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని ఈ సందర్భంగా అందరినీ కోరుతున్నాను. విరగకాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు. ఆ విధంగా ముఖ్యమంత్రి గారు చేపట్టే అభివృద్ధి విషయాలలో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయని, తెలుగుదేశం పార్టీతోబాటు ఇతర పార్టీలు విమర్శలు చేస్తున్నాయి. ఇది అభివృద్ధిని అడ్డుకోవడమే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అది సరైనది కాదని నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్ర జనాభాలో, ఆరు నుండి ఏడు కోట్లకు పైగా ప్రజలను ఆదుకునే కార్యక్రమం ఈ రోజు ప్రభుత్వం చేపడుతుంటే, దాని వల్ల వచ్చే ఎన్నికలలో తమ ఉనికి ప్రశ్నార్థకం అవుతుందని టి.డి.పి ఉలిక్కి పడుతుంది. ఎవరు ఎన్ని అడ్డంకులు కల్పించినా అభివృద్ధి ఆగదు. గ్రామాలలో అర్హులైన పింఛన్లు, రెండు రూపాయలకు కిలో బియ్యం అని వినగానే వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఉచిత విద్యుత్ ఇచ్చామని వారిలో భయం పట్టుకుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిర్ణేతలు. ఎవరు ఏమి చేస్తున్నారో వాళ్లు గమనిస్తున్నారు. సరైన సమయంలో వారు బుద్ధి చెబుతారు.

అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం వేల కోట్ల రూపాయలతో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే, ఏ ఒక్క పథకం గురించి ప్రతిపక్ష నేత ఇంతవరకూ అభినందించలేదు. ఒక వేళ అభినందిస్తే, ఆయన ఉనికికే ప్రమాదమనే భయం ఆయనకు కలుగుతుంది. కొన్ని విషయాలలో ఆయనను అభినందించక తప్పదు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ విషయంలో, శాసనసభకు కావాలనే తప్పుడు పత్రాలు చూపించామని చెప్పానని వాస్తవం ఒప్పుకున్నారు. ఈ విషయంలో ఆయన వాస్తవం ఒప్పుకున్నారు. అలాగే, ప్రపంచ బ్యాంకు నుండి వేల కోట్ల రూపాయలు తీసుకోవడం తప్పా, ఒప్పా అనే విషయం పక్కన పెడితే, బ్యాంకు రుణాలు తీసుకోవడంలో ఆయనకు ఆయనే దిట్ట. ఈ విషయంలో కమ్యూనిస్ట్ సోదరులు కూడా ఆయనతో కలిసి పోరాటానికి సిద్ధపడుతున్నారు. ఇది స్వర్గయుగం అని చెప్పక తప్పదు. గత నాలుగు సంవత్సరాలుగా, ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. ఈ ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ వర్గాలను ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను కూడా ఆర్థికంగా, సామాజికంగా ఆదుకుంటుంది. భగవంతుని దయ వల్ల గత నాలుగు సంవత్సరాలుగా వర్షాలు బాగా కురుస్తున్నాయి. పంటలు బాగా పండుతున్నాయి. అందువల్ల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అలాంటప్పుడు రాజశేఖరరెడ్డి గారి పాలన స్వర్ణయుగం కాదు అని ఎలా చెప్పగలం?
మ.1.30

ఈ సంవత్సరం ఒక్క మండలం కూడా కరవు మండలంగా ప్రకటించాలని డిమాండ్ రాలేదు. దాని అర్థం ఏమిటి? చంద్రబాబు నాయుడిగారి తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలు వర్షాలు లేక ఆకలితో అలమటించి, ఆత్మహత్యలు చేసుకోవడమే గాక బతుకుతెరువుకోసం ఇతర ప్రాంతాలకు వలసవెళ్లేవారు. అలాంటి పరిస్థితిని విశ్లేషిస్తే ప్రస్తుత రోజులను స్వర్ణయుగం అనాలో, లేక చీకటి యుగం అనాలో మీరే చెప్పాలి. ప్రజలు ఆనందంగా, సుఖ సంతోషాలతో బతకడం తెలుగుదేశం పార్టీ నాయకులకు ఇష్టం లేదు. అందుకే వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనను చీకటి పాలన, చీకటి పాలన అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు.

అధ్యక్షా, మీకు చివరగా మనవి చేసేదేమంటే, డా.వైఎస్ రాజశేఖరరెడ్డిగారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్రధాన ప్రతిపక్షమైన

తెలుగుదేశం పార్టీ మరియు ఇతర పార్టీల సభ్యులు కూడా అనవసరమైన ఆరోపణలు చేయవద్దని, అసత్య ప్రచారం చేయవద్దని మీద్వారా కోరుతున్నాను. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి అన్ని పక్షాలవారు సహకరించాలని కోరుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 8-30 AM tomorrow.

(Then the House adjourned at 1-32pm to meet again at 8-30 AM tomorrow i.e., 26-02-2008)

* * * * *